అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 3-7-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 183 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్





మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా కేసీఆర్ మద్దతు

- వ్యవసాయ చట్టాలనూ బీఆర్ఎస్ సమర్థించింది..
- కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి
- పొంగులేటికి పార్టీలోకి స్వాగతం.. భట్టి యాత్ర భేష్
- కాంగ్రెస్‌కు అధికారమిస్తే రూ.4000 పింఛన్
- బీఆర్ఎస్ లాక్కున్న పేదల భూముల్ని తిరిగిస్తాం..
- ఏజెన్సీ వాసులకు పోడుభూములన్నీ ఇచ్చేస్తాం.. : ఖమ్మం కాంగ్రెస్ 'తెలంగాణ జన గర్జన' సభలో రాహుల్‌గాంధీ
- 'అధికారం' అడ్డుగోడలు తోసేస్తాం : రేవంత్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారమిస్తే రూ.4,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. అలాగే వరంగల్, హైదరాబాద్ సభల్లో చేసిన డిక్లరేషన్‌లను అమలు చేస్తామన్నారు. ధరణిని అడ్డుపెట్టుకొని నిరుపేదల నుంచి కేసీఆర్ ప్రభుత్వం లాక్కున్న భూములను తిరిగి వారికి అప్పగిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, మిషన్ భగీరథలో రూ.వేల కోట్ల అవినీతికి బీఆర్ఎస్ పాల్పడిందని ఆరోపించారు. పార్లమెంట్‌లో బీజేపీకి బీఆర్ఎస్ బీ టీంగా వ్యవహరిస్తుందని, బీఆర్ఎస్ అంటే బీజేపీ రిశ్తేదార్ సమితి (బీజేపీ బంధువుల సమితి) అని వ్యాఖ్యానించారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పార్టీలోకి స్వాగతం పలికారు. 1360 కి.మీ పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ వెనుక ఆదివారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ 'తెలంగాణ జనగర్జన' సభలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ దేశాన్ని కలిపేందుకు యత్నిస్తుంటే.. మరో పార్టీ విడగొట్టేందుకు ...2లో

ఒంటి చేత్తో ఢీ కొడతాం..

- బీజేపీ, కాంగ్రెస్ రెండింటిని ఎదుర్కొంటాం: మంత్రి కేటీఆర్ ట్వీట్

వివరాలు 5లో



సమరమే...

ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం నేడు కలెక్టరేట్ల ముందు ఆందోళనలు

పేదలపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- గుడిసెవాసులపై సర్కారు దాష్టీకం
- చెత్తడంపింగ్ యార్డులు సరే..కష్టజీవులేం పాపం చేసింద్రు?
- ప్రజల దృష్టి మళ్లించేందుకే గృహలక్ష్మి
- అర్హతకలిగిన అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి : ప్రజాసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ ఎస్. వీరయ్య
- మహాధర్నా పోస్టర్‌ను విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధిలేదని ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య విమర్శించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సోమవారం అన్ని కలెక్టరేట్ల ముందు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నాలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేదిక నాయకులు టి సాగర్, పాలడుగు భాస్కర్, ఆర్ వెంకట్రాములు, టి స్కైలాబ్‌బాబు, ఆర్ శ్రీరాంనాయక్, పి ఆశయ్య, బి పద్మ, కోట రమేష్, మూడ్ శోభన్‌నాయక్ తో కలిసి మహాధర్నా పోస్టర్‌ను వీరయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 19 జిల్లాల్లో 64 కేంద్రాల్లో లక్ష మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసేలేసుకున్నారని చెప్పారు. వారి జీవనం అత్యంత దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాములు, తేళ్ల మధ్య జీవనం సాగిస్తున్నారని చెప్పారు. తొమ్మిది రోజుల బస్సు యాత్ర సందర్భంగా పేదలను ప్రత్యక్షంగా కలవడం, తద్వారా వారితో మామేకమవ్వడంతో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. రెక్కాడితేగానీ.. డొక్కాడని ఆ కష్టజీవులు తలదాచుకునేందుకు ప్రభుత్వ స్థలాల్లో గుడిసేలేసుకున్నారని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వానికి పేదలంటే ఏ మాత్రం ప్రేమ ఉన్నా..వారికి పక్కా ఇండ్లు కట్టించాలన్నారు. కానీ వారు ఆ పని చేయకపోగా భూ కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని విర్శిం చారు. రంగారెడ్డి జిల్లాలో 17వేల ఎకరాలను, మహబూబాబాద్ జిల్లాలో 5వేల ఎకరాలు, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాలు ...11లో


మహా దగా..

బీజేపీకి పావుగా అజిత్ పవార్

మహారాష్ట్ర రాజకీయాలు ఆదివారం నాటకీయ మలుపులు తిరిగాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో కీలక నేతగా కొనసాగుతున్న అజిత్ పవార్ తన బాబాయి శరద్ పవార్ పైనే తిరుగుబాటు చేశారు. అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) పంచన చేరారు. అదను కోసం చూస్తున్న బీజేపీ ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవితో సత్కరించింది. అజిత్ మద్దతుదారులైన మరో ఎనిమిది మంది శాసనసభ్యులకు కూడా మంత్రి పదవులు కట్టబెట్టింది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీని చీల్చేందుకు బీజేపీ ఎప్పటినుంచో పావులు కదుపుతోంది. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఓడించే లక్ష్యంతో ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు పవార్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఆగ్రహంతో ఉన్న బీజేపీ కేంద్ర నాయకత్వం అదను చూసి అజిత్‌ను పావుగా ఉపయోగించుకుంది. ఉప ముఖ్యమంత్రి ఫడ్నవీస్ వేసే బౌన్సర్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలంటూ ఇటీవలే పవార్‌ను హెచ్చరించింది కూడా. కానీ ఇది బౌన్సర్ కాదు రాబరీ అంటున్నారు శరద్ పవార్.

బాబాయిపై అబ్బాయి తిరుగుబాటు

- 30-40 మంది ఎమ్మెల్యేలతో కమలం గూటికి
- ఉపముఖ్యమంత్రి పదవితో సత్కరించిన కమలనాథులు
- మరో 8 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలకూ మంత్రి పదవులు



ముంబయి : మహారాష్ట్రలో ఎన్సీపీ సమాప్తం అంటూ కొద్ది రోజుల కిందటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో అక్కడ రాజకీయంగా పెద్ద కుదుపు చోటుచేసుకుంది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో ఇది వరకే పలు పర్యాయాలు తిరుగుబాటు బావుటా ఎగరేసి బీజేపీ పంచన చేరిన సీనియర్ నేత అజిత్ పవార్ మరోమారు కాషాయ గూటికి చేరారు. మహారాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఆయన ఆ పదవికి రాజీనామా చేసి ఏకంగా అధికార కూటమిలో చేరిపోయారు. ఈ క్రమంలో ఆదివారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే నేతృత్వ ప్రభుత్వంలో రెండో ఉప ముఖ్యమంత్రిగా అజిత్ ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పటికే ఉపముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్న సంగతి విదితమే. రాజ్‌భవన్‌లో ఆదివారం జరిగిన ...11లో



ఇది దోపిడీ : శరద్ పవార్

మహారాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. ఈ పరిణామాలు ఇతరులకు కొత్త కానీ, తనకు కాదని చెప్పారు. ఎన్డీయేలో అజిత్ పవార్ చేరడం గూగ్లీ కాదనీ, దోపిడీ అని ఆయన విమర్శించారు. ఎన్సీపీ పేరును తీసుకొని ఎవరైనా ఏదైనా మాట్లాడితే తాము పోరాడుతామని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని ఆయన తెలిపారు. ఎన్సీపీ ప్రధానబలం ..సామాన్య ప్రజలేనని శరద్ పవార్ అన్నారు. శానససభలో ప్రతిపక్ష నేతగా అజిత్ రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో సీనియర్ నేత జితేంద్ర అవద్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తున్నట్టు శరద్ పవార్ ప్రకటించారు.

ఎన్సీపీ ఫినిష్ అన్న మోడీ

'నా ఇల్లు విడిపోయిందని నేనెప్పుడూ చెప్పను. ఈ సమస్య నా ఇంటిది కాదు. ప్రజల సమస్య. తిరుగుబాటు చేసి బీజేపీ కూటమితో జట్టు కట్టిన నాయకుల భవిష్యత్తు గురించే నా ఆందోళన. అందులో కొందరు ఈడీ కేసులను ఎదుర్కొంటున్నారు. రెండు రోజుల కిందటే ప్రధాని మోడీ ఒక ప్రకటన చేశారు. ఎన్సీపీ ఫినిష్ అని అన్నారు. అందుకేనేమో కొందరు నాయకులు భయపడి ఎన్డీయేలో చేరారు. మా పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసినందుకు సంతోషిస్తున్నా. మహారాష్ట్ర ప్రజలపై..ముఖ్యంగా యువతపై నాకు విశ్వాసముంది. ప్రజల వద్దకే వెళ్లి తేల్చుకుంటా.' అని శరద్ పవార్ చెప్పారు.

వెంటాడుతున్న ఈడీ కేసులు

వివరాలు 11లో..

జనగణన మళ్లీ వాయిదా



- పాలనా సరిహద్దులు మూసివేత గడుపు 2024 జనవరి1వరకు పొడిగింపు
- బడ్జెట్ కేటాయింపుల కుదింపు

వివరాలు 5లో

పీఆర్సీ కమిటీని నియమించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



వివరాలు 11లో

ఓటు రాజకీయం

- ఉమ్మడి పౌరస్మృతిపై కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు
- యూసీసీకి బీఎస్పీ, ఆప్ మద్దతు
- ఎన్డీఏ భాగస్వామి ఎన్‌పీపీ వ్యతిరేకం



వివరాలు 5లో

అంతా గప్‌చుప్...

- ప్రయివేటులోనే అవినీతి అధికం
- ఆంక్షలు ఉండవు... చట్టాలు వర్తించవు



వివరాలు 2లో

కరువును సవాలుగా స్వీకరించండి

కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండండి

- రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉంచాలి
- తాగు, సాగునీటికి లోటు రానివ్వద్దు
- పంపుల నిర్వహణ ప్రయివేటుకు వద్దు... టీఎస్‌జెన్‌కోకు ఇవ్వండి
- మళ్లీ విత్తనాలు సిద్ధం చేయండి : వర్షాభావ పరిస్థితులపై సీఎం కేసీఆర్ సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల్ని అధిగమించాలి. దేశవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితే ఉంది. ఇది మునుపటి తెలంగాణ కాదు. గతంలో మాదిరి ఆలోచిస్తే కుదరదు. కాళేశ్వరం సహా నీటి సమస్య లేకుండా అనేక ప్రాజెక్టుల్ని కట్టుకున్నాం. ప్రతికూల పరిస్థితుల్లో పంటలు పండించి, దేశానికి సత్తా చూపించాలి. ఆ మేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, కరువు పరిస్థితుల్ని సవాలుగా స్వీకరించాలి. ఇప్పటికే కురిసిన వర్షాలకు రైతులు పత్తి, ఇతర విత్తనాలు వేసుకున్నారు. అవి మొలకెత్తే పరిస్థితులు లేనప్పుడు మళ్లీ విత్తనాలు విత్తేందుకు సిద్ధమవుతారు. ఆ మేరకు విత్తనాలు సిద్ధం చేయాలి. దానికోసం అవసరమైన కంటిజెన్సీ ప్రణాళికలు రూపొందించి, ప్రతి నిముషం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే సమీక్షించేలా సమాచారం అందించాలి. వర్షాభావ పరిస్థితుల్ని ఎదుర్కోవడాన్ని ఆషామాషీగా తీసుకుంటే కుదరదు. కచ్చితంగా ఈ సవాలును స్వీకరించి, అధికారులు సత్తా నిరూపించుకోవాలి." అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రిజర్వాయర్లలో నీటిని ఎలా నింపాలో వారికి ప్రణాళికాబద్ధంగా ...2లో



సమ్మెలోకి...

తాడోపేడో తేల్చుకుంటాం

- జీపీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాల్సిందే
- కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి : తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఈ నెల ఆరో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లబోతున్నట్టు తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రకటించారు. జీపీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరించేదాకా సమ్మెలోనే ఉంటామని నొక్కి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ...11లో

నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



చికెన్ ధరలు
హైదరాబాద్
వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 133
రిటైల్ (లైవ్)	రూ. 155
స్కిన్‌తో	రూ. 225
స్కిన్‌లెస్	రూ. 256

ప్రపంచ గమనం

చైనాను రెచ్చగొడుతున్న అమెరికా

- 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు బైడెన్ కవ్వింపు



న్యూయార్క్ : గతవారంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి, ఆంటోనీ బ్లింకెన్ చైనాను సందర్శించిన సందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అందరూ భావించారు. కానీ చైనాతో తమ సంబంధాలను మెరుగుపర్చుకోకపోగా అమెరికా రకరకాల ప్రకటనలతో చైనాను రెచ్చగొడుతోంది. 2024లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్న బైడెన్ ఒక సంపన్న దాతల సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా వాయితలంలోకి ఫిబ్రవరిలో పొరపాటున చొచ్చుకువచ్చిన బెలూన్ ను గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడేందుకు కావాల్సిన సాధనాలను కలిగివున్నదనే నెపంతో కూల్చటాన్ని సమర్థించుకోవటమే కాకుండా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఒక నియంత అని అభివర్ణించారు. చైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున తాము ఆందోళన చెందనవసరంలేదని కూడా అమెరికా అధ్యక్షుడు అన్నారు.రెండు దేశాల మధ్య బెలూన్ విషయంలో ఏర్పడిన స్పర్ధను పక్కనబెట్టాలని బ్లింకెన్ కోరిన గంటల వ్యవధిలోనే బైడెన్ చైనాపై పరుషంగా మాట్లాడారు. అలా మాట్లాడటం దౌత్య సంప్రదాయాలకు విరుద్ధమని, అది చైనా రాజకీయ ఆత్మగౌరవాన్ని కించపరచటమేనని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ ప్రకటించారు. అయితే అమెరికా అధ్యక్ష భవనం బైడెన్ వ్యాఖ్యలను ఉపసంహరించుకునే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా చైనా లాటిన్ అమెరికాలో గూఢచర్యానికి పాల్పడుతుందని, అందుకోసం క్యూబాలో ఒక స్థావరాన్ని నిర్మించటానికి క్యూబాతో చైనాకు ఒప్పందం కుదిరిందని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆరోపించారు. ఇది అమెరికా అల్లిన కట్టుకథ అని క్యూబా, చైనా దేశాలు ఖండించాయి. నిజానికి అమెరికా జాతీయ గూఢచార సంస్థ(ఎన్ ఎస్ ఏ) అమెరికా శత్రు దేశాలపైనే కాకుండా మిత్ర దేశాలపైన కూడా గూఢచర్యం చేస్తుందని 2013లో అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజన్సీ విశ్లేషకుడు ఎడ్వర్డ్ స్నోడెన్ వేలాది రహస్య డాక్యుమెంట్లను విడుదల చేసిన విషయాన్ని ప్రపంచం ఇంకా మర్చిపోలేదు. చైనా భూభాగానికి సమీపంలోని దక్షిణ, తూర్పు చైనా సముద్రాలలో నౌకా, వాయుసేనల విన్యాసాలు జరిపి చైనాను అమెరికా రెచ్చగొడుతోంది. ఈ విన్యాసాలలో చాలావరకు చైనా రక్షణ స్థావరాల రహస్యాలను సేకరించటానికి ఉపయోగించేవే ఉన్నాయి. బ్లింకెన్ చైనా సందర్శన రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణాన్ని తగ్గించటం కోసమని బయటకు చెబుతున్నప్పటికీ చైనా అధ్యక్షుడిని అమెరికా అధ్యక్షుడు అవమానించటం, ఎటువంటి ఆధారంలేకుండా క్యూబాలో గూఢచర్య స్థావరం ఏర్పాటవుతుందని ఆరోపించటంవంటి విషయాలను చూచినప్పుడు చైనాతో స్నేహ సంబంధాలను పునరుద్ధరించాలనే ఆలోచన అమెరికాకు లేదని స్పష్టమౌతోంది. రానున్న రోజుల్లో అమెరికా, చైనాల మధ్య మరో ప్రచ్ఛన్న యుద్ధం అనివార్యం అనిపిస్తోంది.

జర్మనీలో అనూహ్యంగా పెరిగిన నిరుద్యోగం



బెర్లిన్ : జర్మనీలో జూన్ నెలలో నిరుద్యోగం అనూహ్యంగా పెరిగింది. దీనికి కారణం ఆర్థిక పరిస్థితులు క్షీణించటం. మే నెలతో పోల్చినప్పుడు జూన్ లో 28000మంది ఉద్యోగాలు కోల్పోయారు. మే నెలలో ఈ సంఖ్య 13000గా ఉందని ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజన్సీ(బీఏ) పేర్కొంది. జర్మనీలోని 16రాష్ట్రాలన్నింటిలోనూ 2022లోని ఇదే నెలతో పోల్చినప్పుడు నిరుద్యోగం రేటు పెరిగిందని ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజన్సీ ప్రకటించింది. లేబర్ మార్కెట్ లో కూడా ఆర్థిక పరిస్థితులు క్షీణించాయని, ఒకవైపు ఉద్యోగ కల్పన తరిగిపోతుండగా మరోవైపు నిరుద్యోగిత పెరిగిపోతోందని లేబర్ ఆఫీస్ అధికారిణి ఆండ్రియా నాల్స్ అన్నట్టు రాయిటర్స్ తెలిపింది.

యూరోపియన్ యూనియన్ లో జర్మనీ అన్నింటికంటే పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఈ మధ్యకాలం వరకూ ఐరోపాలోని అన్ని దేశాలకంటే జర్మనీలో నిరుద్యోగిత అత్యంత కనిష్ట స్థాయిలో ఉండేది. నిరుద్యోగిత ప్రతి సంవత్సరం జూన్ నుంచి జూన్ వరకు 8శాతం దాకా పెరుగుతోందని లేబర్ ఆఫీస్ చెబుతోంది. జర్మనీలో మొత్తం నిరుద్యోగుల సంఖ్య 25లక్షల 55 వేలదాకా ఉంది. ఇలా నిరుద్యోగం విపరీతంగా పెరగటానికి ఉక్రెయిన్ నుంచి శరణార్థులు పెద్ద సంఖ్యలో రావటం మరో కారణం.2022 ఫిబ్రవరి నుంచి పది లక్షలమంది ఉక్రెయిన్ శరణార్థులు జర్మనీకి వచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకూ జర్మనీలోవున్న ఉక్రెయిన్ నిరుద్యోగుల సంఖ్య దాదాపు రెండు లక్షలు. ఐదు లక్షలమంది ఉక్రెయిన్ శరణార్థులు ఉద్యోగాలు కావాలని జాబ్ సెంటర్లలోను, ఎంప్లాయిమెంట్ ఏజన్సీలలోను రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సంఖ్య 2022 ఫిబ్రవరిలో కేవలం 20వేలుగా ఉందని ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజన్సీ(బీఏ) ప్రకటించింది.అయితే ఉక్రెయిన్ నుంచి శరణార్థులు రాకపోయినప్పటికీ జర్మనీలో ప్రతి సంవత్సరం నిరుద్యోగిత పెరిగేదే. జూన్ లో ద్రవ్యోల్బణం అనూహ్యంగా 6.4శాతం పెరిగింది. ఈ పెరుగుదల మే నెలలో 6.1శాతంగా ఉందని జర్మన్ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన సమాచారం తెలుపుతోంది. 2022 చివరలోని, 2023 ఆరంభంలోని రెండు త్రైమాసికాలలో జర్మన్ ఆర్థిక వ్యవస్థ వరుసగా మాంద్యానికి గురైంది. అంతిమంగా ఈ మాంద్యం తీవ్ర రూపం దాలుస్తుందా లేక సమసిపోతుందా అనే విషయంలో ఆర్థికవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు.

అంతా గప్‌చుప్....

ప్రయివేటులోనే అవినీతి అధికం | ఆంక్షలు ఉండవు...చట్టాలు వర్తించవు



న్యూఢిల్లీ : ప్రయివేటు సంస్థలు కట్టిన బ్రిడ్జిలు మన కండ్ల ముందే కుప్పకూలిన సంఘటనలు ఎన్నో. ప్రయివేటు పెట్టుబడిదారుల దోపిడీని గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. కార్పొరేట్ శక్తులు స్టాక్‌మార్కెట్‌ను ప్రభావితం చేసి పెద్దఎత్తున కుంభకోణాలకు పాల్పడిన ఉదంతాలూ ఉన్నాయి. సామాన్యులకు ఆశ చూపి, వారిని నిలువునా ముంచుతున్న చిట్‌ఫండ్ కంపెనీలు వాడవాడలా కన్పిస్తూనే ఉంటాయి. కృత్రిమ కొరత సృష్టించి, ధరలను పెంచి, వినియోగదారులను దోచుకుంటున్న వ్యాపారులు మన కండ్ల ఎదుటే తిరుగుతుంటారు. ఇలా ప్రయివేటు రంగంలో ఎక్కడ చూసినా మనకు అవినీతి కన్పిస్తూనే ఉంటుంది.

రాజీ చేసుకొని...



కొన్ని నెలల క్రితం డిజిటల్ ఫిన్‌టెక్ కంపెనీ భారత్‌పే తన సహ వ్యవస్థాపకుడు, ఎండీ అయిన అష్నీర్ గ్రోవర్ పైన, ఆయన బంధువులు ఐదుగురి పైన తీవ్రమైన ఆరోపణలు చేసింది. ఆయన 71 కోట్ల రూపాయలు కాజేశారని అంటూ మోసం, ఫోర్జరీ వంటి పనులకు పాల్పడ్డారని అభియోగం మోపింది. అయితే గ్రోవర్ కూడా తన భాగస్వాములపై ఆరోపణలు గుప్పించారు. ఆ తర్వాత ఇరువురూ రాజీకి వచ్చి సామాజిక మాధ్యమాలలో ఒకరిపై ఒకరు చేసుకున్న ఆరోపణలను తొలగించారు.

ఐసీఐసీఐకి 'కొచ్చర్' ముప్పు



వీడియోకాన్ సంస్థకు 300 కోట్ల రూపాయల రుణం ఇచ్చినందుకు దీపక్ కొచ్చర్ నడుపుతున్న న్యూపవర్ రెన్యువబుల్స్ అనే కంపెనీకి వివిధ మార్గాల ద్వారా 64 కోట్ల రూపాయలు బదిలీ చేశారు. రుణం ఇచ్చింది ఐసీఐసీఐ బ్యాంక్. దీపక్ కొచ్చర్ ఎవరో కాదు. ఆ బ్యాంక్ చైర్మెన్ చందా కొచ్చర్ భర్త. కొచ్చర్‌కు ముంబయిలో కేవలం 11 లక్షల రూపాయలకు ఓ ఫ్లాట్ కూడా ఇచ్చారు. ఆమె కుమారుడు అదే భవనంలో, అదే ఫ్లోర్‌లో 19 కోట్ల రూపాయలకు ఫ్లాట్ కొనుగోలు చేశారు. ఇదంతా లంచం వ్యవహారం కాదా?

ప్రయివేటు రంగంతో పోలిస్తే ప్రభుత్వ రంగంలోనే అవినీతి అధికంగా ఉంటుందని అందరూ అనుకుంటారు. కానీ వాస్తవానికి ప్రయివేటు రంగాన్నే అవినీతి, లంచగొండితనం పట్టిపీడిస్తున్నాయి. అయితే ఈ ఉదంతాలేవీ బయటికి రావు. అంతా గోప్యంగా ఉంచుతారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, ఆంక్షలు, చట్టాలు ఆ కంపెనీలకు వర్తించవు. దీంతో ఏం జరిగినా ఎవరికీ తెలియదు. ఇక ప్రయివేటు రంగంలో లేనిది ఉన్నట్లు చూపి పబ్బం గడుపుకోవడం పరిపాటి. తప్పుడు ప్రకటనలు, హామీలతో ప్రజలను మభ్యపెడుతుంటారు. పని పూర్తయితే పట్టించుకునే నాథుడే ఉండదు. ఉదాహరణకు ప్రయివేటు ఆస్పత్రులనే తీసుకుందాం. ముక్కు పిండి మరీ ఫీజులు వసూలు చేస్తారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జేబులు ఖాళీ చేస్తారు. ఆ తర్వాత ఏం జరిగినా మాకేమీ తెలియదంటూ ముఖం చాటేస్తారు.



టీసీఎస్‌లో ఉద్వాసనలు

ప్రయివేటు రంగంలో పనిచేసే మేనేజర్ స్థాయి ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందుతుంటాయని, వారికి అవినీతికి పాల్పడాల్సిన అవసరమేముంటుందని కొందరు ప్రశ్నిస్తుంటారు. సాధారణ ఉద్యోగులు, కార్మికులతో పోలిస్తే వారికి చాలా రెట్లు ఎక్కువగా జీతం వస్తుందన్నది నిజమే. అయితే గత వారం టాటా గ్రూపునకు చెందిన టీసీఎస్ కంపెనీలో రిసోర్స్ మేనేజ్‌మెంట్ గ్రూప్ అధిపతి సహా పదిహేను మంది సీనియర్ మేనేజర్లను విధుల నుంచి తొలగించారు. వీరికి లక్షల్లో జీతాలు అందుతున్నప్పటికీ నియామకాలు, బదిలీలు, పోస్టింగులలో అవినీతికి పాల్పడ్డారని రుజువైంది. ఆరు లక్షల మంది ఉద్యోగులు ఉన్న ఈ కంపెనీలో ప్రతిరోజూ 1400 మందిని నియమించుకుంటారు. ఇందుకోసం కాంట్రాక్ట్ కార్మికులను సరఫరా చేసే కంపెనీల సాయం తీసుకుంటారు. ఈ ప్రక్రియలోనే పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారింది. నియామకాల విభాగం అధిపతి 100 కోట్ల రూపాయల మేర లంచం తీసుకున్నాడని రుజువైంది. తొలగింపునకు గురైన మేనేజర్లు మన దేశంలోనే కాకుండా అమెరికా, కెనడా దేశాలలో కూడా పని చేస్తున్నారట.



చట్టాలు వర్తించవు

ప్రయివేటు రంగంలోని కంపెనీలు తమ సంస్థలలో జరిగే అవినీతిని బయటికి పొక్కనీయవు. నియమాలు, నిబంధనలు, చట్టాలు వాటికి వర్తించవు. ఈ కంపెనీలు ప్రభుత్వ సంస్థలకు ముడుపులు చెల్లించిన సందర్భంలోనే అధికారులు చర్యలు తీసుకుంటారు. అందువల్ల ప్రయివేటు రంగంలో అవినీతిపై పూర్తి సమాచారం ఎక్కడా మనకు లభించదు. బ్యాంకింగ్ రంగంలో జరిగే మోసాలలో 62% ప్రయివేటు బ్యాంకుల్లో చోటుచేసుకునేవేనని రిజర్వ్‌బ్యాంక్ అంటోంది. ప్రయివేటు రంగంలో జరిగే అవినీతి, మోసాలను కార్పొరేట్ శక్తుల గుప్పెట్లో ఉన్న మీడియా కూడా పట్టించుకోదు. కొనుగోలు, ఉత్పత్తి, సరఫరాలకు సంబంధించి ప్రయివేటు రంగంలో పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారుతుంటుంది. ప్రభుత్వ రంగంలో ఉండే సవాలక్ష ఆంక్షలు ఇక్కడ కానరావు. ఒకవేళ ఉద్యోగం పోయినా మరోచోట దొరుకుతుంది. అవినీతికి పాల్పడితే పట్టుబడతామనో, ఉద్యోగం ఊడుతుందనో భయం ప్రయివేటు రంగంలో పనిచేసే ఉద్యోగులకు ఉండదు.

ట్రోల్స్ ముఠాపై డిజిటల్ వార్



స్పందించే తత్వాన్ని కోల్పోవద్దు

- సాటి మనిషికి బాసటగా నిలవాలి
- పౌరసంఘాలతో ఐక్యకార్యాచరణ : టీపీఎస్కే రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న పౌరసంఘాల నేతలు, ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులపై ట్రోలింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కామెంట్స్ చేస్తే ట్రోల్ చేస్తున్నారు. ట్రోలర్స్‌పై ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాల నేతలు, పౌరసంఘాల నేతలు, జర్నలిస్టులు, విశాల వేదికగా ఏర్పడి మనం కూడా డిటిజల్ వార్ చేయాలి' అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జర్నలిస్టు తులసీచంద్‌పై జరుగుతున్న దాడి నేపథ్యంలో టీపీఎస్కే ఆధ్వర్యంలో భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'ప్రశ్నించే స్వరాలపై..మతోన్మాద దాడులు' అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజ్యాన్ని, పాలకులు, ఏలికలను పాటల ద్వారా ప్రశ్నిస్తున్నానని అన్నారు. సినిమాల్లోనూ పాటల ద్వారా ప్రశ్నిస్తూనే ఉన్నానని తెలిపారు. ప్రశ్నిస్తే ట్రోలింగ్, దాడులు చేయడం సమాజానికి ప్రమాదకరమన్నారు. అక్షర..భాస్వరాల ద్వారా నిరసనను వెల్లువెత్తించే బాధ్యత తమపై ఉందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సాటి మనిషిపై దాడి చేస్తున్న స్పదించడంలేదనీ, 'అయ్యోపాపం' అనే మానవత్వాన్ని మంటగలిసిందని, ఇది ప్రమాదకరమని అన్నారు. మానవ సంబంధాలు ధ్వంసమవుతున్నాయని చెప్పారు. ఉత్తర భారతదేశంలో కొట్టి చంపుతుంటే చూస్తున్నారే తప్ప స్పదించడంలేదనీ, తామున్నామనే ధైర్యాన్ని ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో ప్రతిఘటన శక్తిలేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

పోరాటాలు, ఉద్యమాల ద్వారా తామున్నామనే విశ్వాసాన్ని కల్పించాలనీ, అందుకు అన్ని సంఘాలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. స్పందించే తత్వాన్ని పెంపొందించేందుకు ప్రజల సమ్మతి అవసరమని, దీనికోసం ప్రజల వద్దకు వెళ్లాలని సూచించారు. ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ బీజేపీ విధానాలను విశ్లేషించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తులసీచంద్‌ను మంతం పేరుతో ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. సమాజంలో మహిళలను గౌరవించే పద్ధతి లేదని విమర్శించారు. మహిళలు నోరుమూసుకుని కూర్చోవాలనీ, ప్రశ్నించొదనీ, ప్రశ్నిస్తే ఇలానే దాడులు చేస్తున్నామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో స్పందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ సున్నితత్వాన్ని కోల్పోవడం ప్రమాదకరమన్నారు. సీనియర్ జర్నలిస్టు సజయ మాట్లాడుతూ ట్రోలింగ్ కొత్తేమికాదని, పీఓడబ్ల్యు సంధ్య, సామాజిక కార్యకర్త దేవిలపై నిరంతరం ట్రోలింగ్ జరుగుతూనే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా మహిళలపై అభ్యంతరకర భాషలో ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. నిర్భయంగా ప్రభుత్వాలను నిలదీస్తుంటే స్త్రీలపై వికృతంగా ప్రవర్తిస్తున్నారని, బూతులు తిడుతూ ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి పౌరస్మృతి అనేది ముస్లింల సమస్య కాదని, 80శాతం ఉన్న ప్రజల సమస్యగా చూడాలని సూచించారు. మతోన్మాద, ఫాసిస్టు శక్తులను ఎదుర్కోవాలంటే కలిసికట్టుగా యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ కన్వీనర్ విమలక్క మాట్లాడుతూ ప్రశ్నిస్తున్న వారిని ట్రోల్ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.మహిళలను కించపరిచేవిధంగా ఫాసిస్టు శక్తులకు బుద్ధి చెప్పాలంటే కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అంతకుముందు టీపీఎస్కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు 'ప్రశ్నించే గొంతులను కాపాడుకుందాం-ట్రోలింగ్ ముఠాలను కఠినంగా శిక్షించాలి' అంటూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని నాయకులు టి.రమేష్, సీనియర్ జర్నలిస్టు కల్లూరి భాస్కర్, విరసం నాయకులు వివేరా, రచయిత మెట్టురవి, తెలంగాణ సాహితి నాయకులు నరసింహ్మా, కవి ఎల్లయ్య, ఎరుక సాహితి వేదిక నాయకురాలు దాసోజు లలిత, దళిత లిబరేషన్ సమితి నాయకులు మార్వాడీ సుదర్శన్, మానవ వికాస వేదిక నాయకులు హన్మంతరావు, జర్నలిస్టు మురహరి పాల్గొని మాట్లాడారు.

కరువును సవాలుగా స్వీకరించండి

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. తాగు, సాగునీటి కొరతను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాళేశ్వరం సహా గోదావరి, కష్ణా నదుల మీదున్న ప్రాజెక్టుల నుంచి నీటిని ఎప్పటికప్పుడు ఎత్తిపోస్తూ, రిజర్వాయర్లలో నీటి నిల్వలుండేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల్లోని నీటి నిల్వల నివేదికలను పరిశీలించారు.

సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్, జాజుల సురేందర్, సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శులు స్మితా సబర్వాల్, రాజశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్, వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్‌రావు, ట్రాన్స్‌కో అండ్ జెన్‌కో సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, డిస్కంల సీఎమ్‌డీలు జీ రఘుమారెడ్డి, ఏ గోపాల్‌రావు, ఎత్తిపోతల పథకాల సలహాదారు కే పెంటారెడ్డి, ఇరిగేషన్‌శాఖ ఈఎన్సీలు మురళీధర్, హరిరామ్, వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఎన్సీ కపాకర్ రెడ్డి, గోదావరి, కష్ణా నదుల ప్రాజెక్టుల ఈఎన్సీలు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయశాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి రోజు ఉదయాన్నే ముఖ్యమంత్రి కార్యాలయానికి మినిట్ టు మినిట్ రిపోర్టులు పంపాలనీ, దీనిపై ఎప్పటికప్పుడు అక్కడి నుంచే అధికారులకు ఆదేశాలు జారీచేస్తామన్నారు.

కష్టంలోనే కాళేశ్వరం విలువ

'కాళేశ్వరం విలువ కష్టకాలంలోనే తెలుస్తుంది. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతగా కష్టపడ్డారో అదే స్థాయిలో ప్రాణహిత, గోదావరి ద్వారా వచ్చిన నీటిని వచ్చినవి వచ్చినట్టు ఎత్తిపోస్తూ రాష్ట్రంలో తాగు, సాగునీటికి ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలి. ఇది గతానికి కంటే భిన్నం. ఇరిగేషన్ శాఖకు పరీక్షా సమయం' అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్ని సవాలుగా తీసుకోవాలి. ఈ ఒక్క ఏడాది అనుభవం భవిష్యత్ తెలంగాణ చరిత్రకు ఉపయోగపడుతుందన్నారు. ఉదయ సముద్రం, కోయిల్ సాగర్ రిజర్వాయర్లలో నీటి ఎద్దడి ఉంది. వాటిలో నీటి నిల్వల్ని సిద్ధం చేసుకోవాలన్నారు.

జెన్‌కోకు ఇవ్వండి

రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల పంపింగ్ నిర్వహణను ప్రయివేటు కాంట్రాక్టర్లకు కాకుండా, ప్రభుత్వరంగ సంస్థ అయిన టీఎస్‌జెన్‌కోకు ఇచ్చేలా ఇరిగేషన్ శాఖ విధివిధానాలు ఖరారు చేయాలి అని ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్‌కు నాగార్జున సాగర్ నుంచి నీరు వచ్చే అవకాశాలు ప్రస్తుతం లేనందున, బయ్యన్నవాగు నుంచి నీటిని సందర్భానుసారం పాలేరుకు వదిలేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఇలా చేయండి...

'ఎగువ గోదావరి నుంచి నీరు రాకున్నా, ప్రాణహిత ద్వారా నీరు మేడిగడ్డ రిజర్వాయర్‌కు నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుంది. అందువల్ల రోజూ ఒక టీఎమ్‌సీ నీటిని మేడిగడ్డ నుంచి అన్నారం, అక్కడి నుంచి సుందిళ్లకు ఎత్తిపోసేలా మోటార్లను నిరంతరాయంగా, 24 గంటలు నడిపిస్తూనే ఉండాలి. సుందిళ్ల నుంచి అంతే నీటిని మిడ్ మానేరు తరలించాలి. అక్కడి నుంచి సగం నీటిని లోయర్ మానేరుకు, సగం నీటిని వరద కాల్వ ద్వారా ఎస్సారెస్పీకి తరలించాలి. తద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి తుంగతుర్తి మీదుగా సూర్యపేటలోని చివరి ఆయకట్టు చినసీతారాం తండా దాకా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలి' అని సీఎం కేసీఆర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజలు సహకరించాలి

కష్టకాలంలో నీటిని వినియోగించుకోవడంలో రాష్ట్ర ప్రజలు, రైతాంగం జాగ్రత్తలు వహించాలని, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. దీనికోసం వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల ఇంజనీర్ల సూచనలు, సలహాలు పాటిస్తూ పంటలు పండించుకోవాలని సూచించారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాష్ట్ర రైతాంగాన్ని, వ్యవసాయాన్ని కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నిస్తూ.. విద్వేషాలను రెచ్చగొడుతోందని తెలిపారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువులు, ప్రస్తుత పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ.4,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఓ స్వప్నమని, ఈ తొమ్మిదేండ్లలో ఆ కలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఛిన్నాభిన్నం చేసిందన్నారు. తెలంగాణ కేసీఆర్ జాగీరు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. మీరు తలచుకుంటే బీఆర్ఎస్‌ను ఓడిస్తారు.. కాంగ్రెస్‌ను కచ్చితంగా అధికారంలోకి తెచ్చుకుంటారన్నారు. కాంగ్రెస్ విధానాలు నచ్చి పార్టీలో చేరిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. తమ విధానాలు నచ్చి చేరాలనుకునే వారికి కాంగ్రెస్ ద్వారాలు తెరిచే ఉంటాయన్నారు.

మోడీ చేతిలో కేసీఆర్ రిమోట్..


ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతిలో సీఎం కేసీఆర్ రిమోట్ ఉందన్నారు. మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా కేసీఆర్ సమర్థిస్తున్నారని తెలిపారు. పార్లమెంట్‌లో బీజేపీకి బీఆర్ఎస్ బీటీంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తే బీఆర్ఎస్ సమర్థించినట్టు చెప్పారు. కారు నాలుగు టైర్లూ పంక్చర్ అయ్యాయని, బీజేపీ రాష్ట్రంలో ఖతం అయిందన్నారు. ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన ప్రతిపక్షాల మీటింగ్‌కు బీఆర్ఎస్‌ను ఆహ్వానిస్తే తాము వచ్చేది లేదని చెప్పారని తెలిపారు. కర్నాటకలో అవినీతి బీజేపీని గద్దె దించినట్టుగానే తెలంగాణలోనూ బీఆర్ఎస్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో హామీ ఇచ్చిన రైతు, హైదరాబాద్‌లో ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌ను యథాతథంగా అమలు చేస్తామని స్పష్టంచేశారు. గిరిజనులు, ఆదివాసీలకు పోడుభూములన్నీ ఇచ్చేస్తామన్నారు.

సైకోలు, సన్నాసులు అడ్డుకున్నా సభ సక్సెస్: రేవంత్‌రెడ్డి

సైకోలు, సన్నాసులు అడ్డుకున్నా సరే 'తెలంగాణ జనగర్జన' సభ సక్సెస్ అయిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారం అడ్డుగోడలు తోసుకుంటూ లక్షలాది మంది ఈ సభకు రావడంపై సంతోషం వెలిబుచ్చారు. పొంగులేటి చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన జిల్లాల్లో 80 స్థానాలు సాధించి తీరుతామని ప్రతినబూనారు. భట్టి పాదయాత్ర సమస్యలను మేనిఫెస్టోలో చేర్చుతామని తెలిపారు. రాబోయే డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని, తిరిగి ఇదే గడ్డపై విజయోత్సవ సభ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్, మాజీ ఎంపీలు రేణుకాచౌదరి, బలరాంనాయక్, వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, జగ్గారెడ్డి, పోడెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఏఐసీసీ, టీపీసీసీ నేతలు మల్లు రవి, షబ్బీర్‌అలీ, దామోదర రాజనర్సింహ, పొన్నాల లక్ష్మయ్య, మహేష్‌గౌడ్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను అడ్డుకుని...ఆర్సీలు లాక్కున్నారు

- జన గర్జన సభకు ఆటంకాలు కల్పించారు
- 1400 వాహనాలను నిలిపివేశారు : విలేకరుల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ జన గర్జన సభకు స్వచ్ఛందంగా తరలివస్తున్న జనానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వాపోయారు. శనివారం రాత్రి గ్రామాలకు వెళ్లే వాహనాలను ఎంవీఐలు చెకింగ్ పేరుతో ఆర్సీ బుక్‌లు తీసుకుని నిలిపివేశారని, ఇలా 1400 వాహనాలను ఆధీనంలో ఉంచుకున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలోనే అత్యవసరంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛందంగా వచ్చే జనాన్ని ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. వేంసూరు మండలంలో ఓ సర్పంచ్ ఈ రకమైన హెచ్చరికలు చేస్తుండటమే దీనికి నిదర్శనం అన్నారు. కొద్దిమంది అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచ నుంచి ప్రారంభమైందని.. అదేవిధంగా కేసీఆర్ పతనం కూడా ఈ జిల్లా నుంచే మొదలవుతుందన్నారు.

NOTICE
OLECTRA GREENTECH LTD
Regd. Off : S-22, 3rd Floor, Technocrat Industrial Estate, Balanagar, Hyderbad
NOTICE is hereby given that the certificates for the undermetioned securities of the Company have been lost/misplaced and the holder of the said securities has applied to the Company to issue duplicate certificates.
Any person who has a claim in respect of the said Securities should lodge such claim with the Company at it's Registered Office within 15 days from this date, else the Company will proceed to issue duplicate certificates without further intimation.

Name of holder	: M. Revindra Panicker
Kind of Securities & face value	: Equities Shares @ Rs.4/-
No. of shapes	: 1500 Distinctive Nos : 495851-497350
Name of applicant	: M. Revindra Panicker

బీడీ కార్మికుల మెడకు..

దేశాయి బీడీ స్నాక్స్ ప్యాకెట్లు

వాటిని కొంటేనే ఆకు, తంబాకు వేస్తామని వేధింపులు

- యాజమాన్యంపై కార్మికుల గుర్రు
- వెయ్యి బీడీలకు రూ.9 కోత
- కేంద్ర ఆంక్షలతో ఇప్పటికే ఉపాధిపై ప్రభావం



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం బీడీ రంగంపై విధిస్తున్న ఆంక్షలతో ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బీడీ కార్మికులను.. కొన్ని యజమాన్యాలు మరింత ఇబ్బందుల పాల్జేస్తున్నాయి. ముఖ్యంగా దేశాయి బీడీ కంపెనీ.. కార్మికులతో బలవంతంగా 'స్నాక్స్' ప్యాకెట్లు కొనాలని ఒత్తిడి చేస్తోంది. నిజామాబాద్, కామారెడ్డితో పాటు సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల, చేర్యాల్, బచ్చన్నపేట తదితర కేంద్రాల్లో కార్మికులపై ఒత్తిడి చేస్తోంది. నేరుగా యజమాన్యం తలదూర్చకుండా కమిషన్ ఏజెంట్ల ద్వారా కార్మికులతో బలవంతంగా కొనుగోలు, అమ్మకం చేయిస్తున్నారు. ప్రతినెలా రూ.250-రూ.350 విలువ గల స్నాక్స్ ప్యాకెట్లు కొనాలని షరతు విధించారు. ఇక వెయ్యి బీడీలకు రూ.9 కోత విధిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీరంగంపై విధిస్తున్న ఇబ్బడిముబ్బడి ఆంక్షలతో కార్మికులకు ఉపాధి పూర్తిగా దూరమయ్యింది. గతంలో నెలలో 24 రోజుల పాటు ఉపాధి లభించగా.. ఇప్పుడు కేవలం 10 రోజులు కూడా సరిగ్గా పని దొరకడం లేదు. నాన్ పీఎఫ్(వర్ది) బీడీలు చేయిస్తూ కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారు.

ఉత్తర తెలంగాణలో సుమారు ఏడున్నర లక్షల మంది బీడీలు చుట్టి ఉపాధి పొందుతున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనే సుమారు మూడు లక్షల మంది బీడీ కార్మికులున్నారు. అంతేకాదు, బీడీ కార్మికులు, బీడీ ప్యాకర్లు, టేకేదార్లు, ఆకు, తంబాకు సేకరించేవారు, హోల్‌సేలర్లు, రిటైలర్లు ఇలా కోట్లాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలు, జీఎస్టీతో బీడీ రంగం పూర్తిగా కుప్పకూలే స్థితికి వచ్చింది. గతంలో బీడీ రంగంపై రూ.14.52 మాత్రమే కేంద్ర సుంకం ఉండగా.. జీఎస్టీ వచ్చిన తర్వాత ఇప్పుడు ఏకంగా 28 శాతం జీఎస్టీ విధించారు. ఫలితంగా ఆ భారం నుంచి తప్పించుకునేందుకు యజమాన్యాలు కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నాయి. ఇప్పటికే బీడీ కట్టలపై పుర్రెగుర్తు బొమ్మ పెద్దగా ముద్ర వేయడం వల్ల ఆ ప్రభావం ఉంది. కార్మికులకు నెల రోజులు కూడా సరిగ్గా పని దొరకడం లేదు. ప్రస్తుతం షేర్ (వెయ్యి బీడీల)కు రూ.232.04 కార్మికులకు చెల్లిస్తున్నారు. కానీ ఆకు మాత్రం కేవలం 700 బీడీలకు సరిపడా వేస్తున్నారు. మిగిలిన మూడు వందల బీడీలకు సరిపడా ఆకును కార్మికులే భర్తీ చేసుకుంటున్నారు. తంబాకు విషయంలోనూ ఇదే జరుగుతోంది. తూకం తక్కువగా వేయడం ద్వారా కూడా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతోంది. జీఎస్టీకి జంకి యజమాన్యాలు నాన్ పీఎఫ్(వర్ది) బీడీ కార్మికులతో పని చేయిస్తున్నారు. పైగా వర్ది బీడీకి వెయ్యికి కేవలం రూ.170 నుంచి రూ.180 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇప్పటికే ఈ రంగం కుప్పకూలే స్థితిలో ఉండగా.. తాజాగా కోప్టా చట్టం సవరణ పేరిట మరిన్ని ఆంక్షలు విధించేందుకు కేంద్రం సిద్ధమయ్యింది. బీడీలను బహిరంగంగా విక్రయించకూడదని, బీడీలను చిల్లరగా(ఒకటి, రెండు)కాకుండా కట్టలుగానే అమ్మాలని నిబంధన తీసుకొచ్చింది. ప్రజారోగ్యం కోసమే బీడీలపై ఆంక్షలు విధిస్తున్నామని కేంద్రం చెబుతుండగా.. బీడీల వల్ల రోగాలు వచ్చాయన్నదానికి శాస్త్రీయమైన అధ్యయనం కేంద్రం వద్ద లేదని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఈ రంగంపై ఆంక్షలు విధించడంపై శ్రద్ధ వహించిన కేంద్ర ప్రభుత్వం.. ఉపాధి పొందుతున్న లక్షలాది మంది కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపడంలో మాత్రం శ్రద్ధ వహించడం లేదు.

నెలలో 10 రోజులైనా పని దొరకని స్థితి

బీడీ కార్మికుల మెడకు స్నాక్స్ ప్యాకెట్లు

ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బీడీకార్మికులను దేశాయి బీడీ యజమాన్యం మరింత ఇబ్బందుల పాల్జేస్తోంది. ఆ కంపెనీ 'పితార' పేరిట స్నాక్స్ తయారీ చేస్తోంది. ముంబాయి భేల్, కుర్‌కురే, ఛనాదాల్, ఆలూబూజియా, మూంగ్‌దాల్ తదితర స్నాక్స్ తయారు చేస్తోంది. ఈ స్నాక్స్ అమ్మకాల టార్గెట్‌ను బలవంతంగా కార్మికులపై రుద్దుతోంది. లేకపోతే ఆకు, తంబాకు వేయబోమని హెచ్చరిస్తోంది. ప్రతి కార్మికురాలు నెలకు రూ.200 నుంచి రూ.300 విలువగల స్నాక్స్ అమ్మాలని షరతు పెట్టారు. కార్మికులకు చేసిన బీడీలకు బట్వాడా చెల్లించే సమయంలో ఈ డబ్బులకు కోత విధిస్తున్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల, వరంగల్, చేర్యాల, బచ్చన్నపేట ఇలా అన్ని సెంటర్లలో కార్మికులతో బలవంతంగా అమ్మకాలు జరిపిస్తున్నారు. యజమాన్యం తెలివిగా.. ఏజెంట్లతో కార్మికులపై ఒత్తిడి చేయిస్తోంది. అసలే ఉపాధి లేదని, రూపాయి వచ్చినా కుటుంబ పోషణకు ఆసరా అవుతాయని భావిస్తున్న కార్మికులు యజమాన్యం చర్యలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీనికితోడు వెయ్యి బీడీలకు రూ.9 కోత విధించుకుంటున్నారని కార్మిక సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

పని దొరకడం గగనమయ్యింది

బీడీలు చుట్టడం గతంలో నెలకు 20 రోజుల వరకు పని దొరికేది. మేము ఆరోగ్య సమస్యల వల్ల ఆపాల్సిందే కానీ పని మాత్రం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. పని చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నా నెలలో పది రోజులు కూడా పని దొరకడం లేదు. ఏ కారణాలు లేకుండా ఆకు, తంబాకు వేయడం లేదు. వేసిన రోజు బీడీలు చేస్తున్నాం. లేనిరోజు ఖాళీగా ఉంటున్నాం.

పద్మ, బీడీ కార్మికురాలు

కార్మికులపై ఒత్తిడి చేయొద్దు



దేశాయి బీడీ కంపెనీ కార్మికులను స్నాక్స్ అమ్మాలని ఒత్తిడి చేయడం సరికాదు. దీనిపై కార్మిక శాఖ అధికారులు దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలి. కార్మికులకు బలవంతంగా అంటగట్టి.. అమ్మండి లేదా మీరే తినండి అనడం ఎంతవరకు సమంజసం. అమ్మకపోతే కార్మికులకు ఆకు, తంబాకు వేయబోమని బెదిరిస్తున్నారు. పైగా దేశాయి యజమాన్యం వెయ్యి బీడీలకు కార్మికులకు చెల్లించాల్సిన బట్వాడా నుంచి రూ.9 కోత విధిస్తోంది. కార్మికులకు హక్కుగా రావాల్సిన బట్వాడా పూర్తిస్థాయిలో చెల్లించాలి. లేకపోతే దేశాయి బీడీ యజమాన్యానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

నుర్జహాన్, తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు

కిర్బీలో సీఐటీయూ గెలుపు ఖాయం

- రెండు అగ్రిమెంట్లు, 113 మందిని పర్మినెంట్ చేసిన ఘనత సీఐటీయూదే: సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఈనెల 5న కిర్బీలో జరిగే కార్మిక సంఘ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి సీఐటీయూనే విజయ కేతనం ఎగురవేస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కిర్బీ పరిశ్రమ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలో ఈసారి కూడా సీఐటీయూనే భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశ్రమలో సీఐటీయూ నాయకత్వాన రెండుసార్లు మంచి వేతన ఒప్పందాలు చేశామన్నారు. అలాగే 113 మంది కాంట్రాక్ట్ కార్మికులనూ పర్మినెంట్ చేయించినట్టు తెలిపారు. సర్వీస్ వెయిటేజ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనాలు తదితర మంచి సౌకర్యాలని సాధించడం జరిగిందన్నారు. సీనియర్ కార్మికులకు సర్వీస్ వేయిటేజ్ ఇప్పించడం, వీడీఏ పెంచడంతో పాటు అనేక సౌకర్యాలు సాధించిన సీఐటీయూను మరోమారు గెలిపించాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, వివిధ పరిశ్రమల నాయకులు శ్రీనివాస్, శేషగిరి, మురళి, కిర్బీ నాయకులు లక్ష్మణ్, మల్లేశం, తలారి శ్రీనివాస్, నాగప్రసాద్ , లక్కన్, మహేశ్వర్ రెడ్డి, శంకర్, శ్యాంసుందర్, విఠల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు.. ఐక్య ఉద్యమాలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, నాగరాజు



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు విద్యార్థులందరూ ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, నాగరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరిట విద్యార్థుల్లో విద్వేషాలు నాటుతోందని విమర్శించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించను న్నారు.

ఈ సందర్భంగా ఆర్ఎల్ మూర్తి, నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5,117 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర సర్కారు తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు దాటుతున్నా కనీస మౌలిక వసతులు కరువయ్యాయని తెలిపారు. 'మన ఊరు-మన బడి' పేరిట ప్రచారార్భాటం చేస్తోందని విమర్శించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న 24 వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 'కామారెడ్డి జిల్లా ఏర్పడి ఆరేండ్లు గడుస్తున్నా తెలంగాణ యూనివర్శిటీ సౌత్‌క్యాంపస్‌ను అభివృద్ధి చేయలేదన్నారు. యూనివర్శిటీలో హాస్టల్ సౌకర్యం, భోజనం సరిగ్గా లేదని, యూనివర్శిటీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా.. అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ యూనివర్శిటీలో రోజుకో వివాదం చెలరేగుతున్నా సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూళ్ల చేస్తున్న ప్రయివేటు విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా అనుమతించిన ప్రయివేటు యూనివర్శిటీల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

సమావేశాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, రాష్ట్ర కార్యదర్శి వర్గం, కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, అజయ్ జిల్లా నాయకులు అవినాష్, అల్తాఫ్, సురేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలు అర్థరహితం

:వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ స్కాముల పార్టీ అని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ వాసుదేవరెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణలో మోకాళ్ల యాత్ర చేసిన కాంగ్రెస్ అధికారంలోకి రాబోదని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. బీజేపీకి, ఏ టీమ్, బీ టీమ్ కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. ఖమ్మం సభలో రాహుల్‌గాంధీ అర్థరహిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఇక్కడ నాలుగువేల పెన్షన్ ఇస్తామంటున్నారు కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎంత పెన్షన్ ఇస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

16 నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

- సీపీయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాత పెన్షన్ సాధన కోసం ఈ నెల 16 నుంచి 31 వరకు సంకల్ప రథయాత్రను చేపట్టనున్నట్టు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు అత్యవసర సమావేశమయ్యారు. యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాత పెన్షన్ సాధన కోసం సంకల్ప రథయాత్రను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ తెలిపారు. ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలోనూ దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ ఉన్నారు.

ఉన్నవాటితో సంతోషపడండి

- సీఎం మాట నిలబెట్టుకోవాలి..
- 8న వ్యాగన్ తయారీ కేంద్రానికి ప్రధాని శంకుస్థాపన : జి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉన్నవాటితో సంతోషపడాలని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈనెల 8వ తేదీన రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రం శంకుస్థాపనకు వస్తున్న ప్రధాని పర్యటన, బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మంత్రి ఆదివారం ఉదయం హన్మకొండను సందర్శించి పరిశీలించారు. అనంతరం హరిత కాకతీయలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.521 కోట్లతో పీఓహెచ్ యూనిట్‌తో పాటు రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈనెల 8న ప్రధాని మోడీ మొదటిసారి వరంగల్‌కు రానున్నారని, వ్యాగన్ యూనిట్‌తోపాటు జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. కాగా, కాజీపేటలో పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ యూనిట్‌తోపాటు నెలకు 200 వ్యాగన్ తయారీ సామర్థ్యంతో ఉన్న కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. వేయిస్తంభాల దేవాలయంలోని మండపాన్ని ఏడాదిలోపు పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తామన్నారు. రాష్ట్రంలో రూ.1,200 కోట్లతో ఎంఎంటీఎస్ రెండో దశ పనులను చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా రూ.330 కోట్లతో ఘట్‌కేసర్ నుంచి రామగిరి వరకు 33 కిలోమీటర్ల మేరకు విస్తరించనున్నట్టు తెలిపారు. అలాగే, రాష్ట్ర రాజధానిలో రూ.26 వేల కోట్ల కేంద్ర నిధులతో తొమ్మిది జిల్లాలకు అనుసంధానంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలతో చేపడుతున్నామని, ఇప్పటికే కేంద్రం భూ సేకరణ కోసం రూ.500 కోట్లు విడుదల చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను ఇవ్వడం లేదన్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా ఔటర్ రైల్వే లైన్‌ను నిర్మించడానికి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే సర్వేకు ఆదేశాలిచ్చామని, త్వరలో నిధులు కేటాయిస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 176 కిలోమీటర్ల మేరకు రూ.5,587 కోట్లతో జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. వరంగల్-కరీంనగర్ (ఎన్‌హెచ్ 563) రహదారిని రూ.2,146 కోట్లతో 68 కిలోమీటర్ల మేరకు 4 లేన్ల రహదారిగా, గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా మంచిర్యాల నుంచి వరంగల్ వరకు రూ.1,129 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు.హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎల్కుర్తిలో సైనిక్ స్కూల్ నిర్మాణానికి ఒప్పందం కుదిరిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటికే డీపీఆర్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్టు చెప్పారు. విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ జి. విజయరామారావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, చాడా సురేశ్‌రెడ్డి, టి. కృష్ణప్రసాద్, మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎం. ధర్మారావు, కొండేటి శ్రీధర్, రావు పద్మ పాల్గొన్నారు.



కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలి

- ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ



నవతెలంగాణ-గోదావరిఖని

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, కార్మికవర్గ హక్కులను కాలరాస్తుందని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల పర్మినెంట్, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మిక వర్గం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సదస్సు నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు, బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. అలాగే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.27 వేల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ, కార్యదర్శి ఎ.వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చమ్మ, టి.రాంకీ, కె.లింగమూర్తి, బి.బుచ్చయ్య, ఎస్.మనోజ్, బి.రమేష్ తదితరులున్నారు.

ఏపీ విభజన హామీల సాధన కోసం..

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీ విభజన హామీల సాధన కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు భారత రాష్ట్ర సమితి నేతలు పేర్కొన్నారు. ఆదివారం గుంటూరులోని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక హెూదా-విభజన హామీల సాధన అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేత జె.టి. రామారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ నేతృత్వంలో ఏపీ విభజన హామీల సాధనకై త్వరలో ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని స్పష్టం చేశారు.షేక్ భాషా మాట్లాడుతూ తమకు అధికారమిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తామని చెప్పిన వైసీపీ రాష్ట్ర ప్రజల్ని మోసగించిందని తెలిపారు. టీడీపీ, వైసీపీ పార్టీలు కేంద్రంలోని బీజేపీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ రాష్ట్ర ప్రయోజనాల్ని తాకట్టు పెడుతున్నాయని మండిపడ్డారు. అబ్బు పుల్లారావు నాయుడు మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో సీఎం జగన్ ప్రజల్ని మోసగిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని అయోమయ స్థితిలో ప్రజలున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుష్టశక్తుల చేతుల్లో పాశవికంగా హత్యకు గురైన పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా హత్య పై సీబీఐ విచారణ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతిభ ఎవరి సొంతం కాదు.. కష్టపడండి

- సమాజ హితం కోసం పనిచేయాలి

:బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిభ ఎవరి సొంతం, సొమ్ము కాదనీ, ప్రతి ఒక్కరూ పిల్లల్ని కష్టపడి చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులంతా అవినీతికి తావు లేకుండా సమాజ హితం కోసం పనిచేసి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఆదివారం రవీంద్రభారతిలో రాష్ట్ర బీసీ ఉద్యోగుల డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలాచారి, ప్రధాన కార్యదర్శి యం.చంద్రశేఖర్ గౌడ్, కుందాల గణేష్‌చారి, కులకచర్ల శ్రీనివాస్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఐక్యమత్యంతో ముందుకుసాగాలన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. క్రిమీలేయర్ నిబంధనలలో ఉన్న తప్పులను సరిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ ఉద్యోగులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.

ప్రగతిని సమీక్షించుకుందాం...



- భావితరాలకు స్ఫూర్తినిద్దాం:బండా ప్రకాష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముదిరాజ్‌లు తమ జాతి కోసం ఎంత ప్రగతిని సాధించారో సమీక్షించుకోవాలని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ సూచించారు. ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ, ముదిరాజ్ డాక్టర్స్ ఫోరం సంయుక్తాధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని ఇంజనీర్స్ భవన్‌లో ముదిరాజ్ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే తరాలకు ఆదర్శంగా, వైద్యవిద్య అభ్యసిస్తున్న వారికి మార్గదర్శకాలుగా నేటి డాక్టర్లు నిలవాలని కోరారు. ముదిరాజ్ మేధావుల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, తెలంగాణ ముదిరాజ్ డాక్టర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమణ, ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్, డా.రవిప్రసాద్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా. ప్రతిభ, డా.జగన్మోహన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లెబోయిన అశోక్, గుండ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎఫ్‌టీసీసీఐ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఎక్సలెన్సీ అవార్డులను జులై 3న ప్రదానం చేయనున్నారు. నగరంలోని హెచ్ఐసీసీలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, గ్రీన్‌కో గ్రూప్ సీఈఓ, ఎండీ అనిల్ కుమార్ చలమలశెట్టి హాజరు కానున్నారని ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షులు అనిల్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎక్సలెన్సీ అవార్డ్స్ కమిటీ చైర్మెన్ అరుణ్ లుహరుక సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాలతో కలిసి అనిల్ అగర్వాల్ మాట్లాడారు. 106 ఏండ్ల చరిత్ర కలిగిన ఎఫ్‌టీసీసీఐ ఈ ఏడాదికిగాను ఎంపికైన 22 మంది విజేతల పేర్లను వారు వెల్లడించారు. 23 విభాగాల్లో నామినేషన్లు స్వీకరించగా.. 22 కేటగిరీల్లో నామినేషన్లు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా స్టార్టప్ కేటగిరీని ప్రవేశపెట్టామని చెప్పారు.

కలవరపాటు

సింగిడి చూసే నాగలి సాగుతున్నదో
నాగలి చూసే సింగిడి పూస్తున్నదో
రెండు కార్యక్షేత్ర స్నేహికలు
ఎటైనా కలిసి నడుస్తయి

ఎప్పటిలానే ఈసారి
కారుమబ్బుల నల్ల మేఘం కమ్ముకొచ్చింది

కాలుతున్న తలం తడిసేదాకా
కోటి ఆశల పంట చెలికాడు పులకించేదాకా
పచ్చని వింజామరలు జడలు రాల్చేదాకా
ఈకలు రెక్కలిప్పి గిరికీలు కొట్టేదాకా
జోరుగా విసిరే గాలి లేచి
గౌరవంగా నిలబడ్డది

కడుపునిండా పొద్దులు పడ్డ కదలిక
అవని కుహరాన్ని దాటుకుంటూ



జన్మ బంధం పురిటిలోకి ప్రసవించనున్నది

కాలిన కుండలై చెమ్మగిల్లితేనే కదా
సోమ్మసిల్లే కళ్ళు తేటపడేది!

ఆశై పుట్టి నిరాశై చచ్చిపోతున్న నెర్రెలకు
ఈ జనన మరణాలు తెలవనివి కావు
త్యాపత్యాపకో పురుగు పట్టిపీడిస్తున్న
ఈ జరా వ్యాధులూ తెలవనివి కావు

ఆ ఆర్తిని చూసే కదా నీటి కిరణం
ఏడు రంగులైంది !
ఆ వేదన చూసే కదా ఎకాఎకిన
క్రు దుంపలు చాళ్లయినై
వానతో సహా వలలో చిక్కిన పక్షులే అన్ని
ఏ ఆందోళన లేని వాక్యమొకటి కావాలని
కలవర పడుతున్నై

- బెల్లంకొండ సంపత్ కుమార్
9908519151



కదూ !

కన్నీటి సంకెళ్ళతో
చిదిలమయ్యే హృదయాలు
గాయాలను పెంచుతూనే ఉంటాయి.

ఇంతకు ముందు వీధులన్నీ
తిరిగి తిరిగి అరిగిపోయి
ఎన్నో ముళ్ళగాయాలకు పంచర్ కట్టు వేసుకొని
చివరిదాకా పోరాడిన సైకిల్ పయ్య
చిన్న పిల్లవాని చేతిలో కర్ర పయ్యగా
అనంత ఆనందాలను నింపింది.

కొన్ని ఊరికే పొందలేము కదూ !
భీకర వర్షానికి తెగిపడ్డ కొమ్మ
ఓ ఇంటికి తెరిచే తలుపైనట్టు
పగిలిన నీ గాజుహృదయంలో
ఎన్ని ప్రతిబింబాలు కానవస్తాయో

బహుశా కన్నీరంటే
దుఃఖపు ప్రతీక అనుకున్నావు కానీ
సరికొత్తగా నిన్ను సిద్ధం చేసేందుకు
దగ్గరగా హత్తుకునే ఆత్మీయ అమ్మతనం.

నీ పక్కనే చూడు
చిట్టిగుండెతో ఆకాశాన్ని చుట్టేసిన
ఆ పిట్టపిల్ల దాహమేస్తే
కుళాయి మూతను తిప్పుకొని
నీటిలో అటు ఇటు తానమడుతూ
గూటిని,కానరాని రేపటిని మరిచి
హుషారుగా ఎగిరిపోతున్నది.

సముద్ర ఒడ్డున పాదాల గుర్తులను
అలలు చెరిపినంత మాత్రాన
నడక తీరు మారిపోవునా..
ఆకాశం దూరం తెలియనంత మాత్రాన
కన్నుల కలలు చెదిరిపోవునా
నువ్వు ఒంటరిగా మిగిలిన చోట
నిన్ను నువ్వు పొందినట్టు కదూ !!

- రామ్ పెరుమాండ్ల, 9542265831

సులభమార్గం

పైరవిని లిఫ్టు చేసుకుని
పదో అంతస్తుకు చేరడం ఈజీ
మెట్లదారిలో నడవాలని ఉందా?
అది కొంచెం క్రేజీ
ఒకదానిలో కాయకష్టం శూన్యం
ఇంకొకదానిలో శ్రమించడం అనివార్యం
ఎలాగో అలాగ ఎత్తులకు చేరే యత్నం
ఎక్కువ మంది తరచుగా చేసే కార్యం

- ఎలనాగ

స్త్రీలకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

- గీతాంజలి

ఒంటరితనం...
చాలా ఒంటరిగా అనిపిస్తోంది.
నా స్వంత ఒంటరి నీడలా
నాలోని అంతులేని ఖాళీతనంగా
ఒంటరిగా నిలబడ్డ చెట్టులా...
అనంతమైన సముద్రం మధ్యలోని ఒంటి దీవిలా,
నిశ్శబ్దంగా నిలబడ్డ పర్వతంలా,
జైలులో బంధించబడ్డ ఒంటరి ఖైదీలా...
అచ్చం జీవిత ఖైదు విధించబడ్డ దానిలా...
చాలా ఒంటరిగా అనిపిస్తోంది.

- నజ్రుల్ హఖ్


బెంగాల్ కవి నజ్రుల్ హఖ్ ఒంటరితనంలోని ఖాళీతనం గురించి, అసహాయత గురించి ఈ చిన్న మినీ కవితలో చాలా బాగా చెప్పారు. ఈ కొన్ని వాక్యాల్లో నజ్రుల్ ఒంటరి జీవితాల్లో మనుషులు పడే వేదనని, దుఃఖాన్ని... ఒంటరితనం జీవిత ఖైదుతో సమానమన్న భావనని మనసు కదిలేలా రాసారు. అచ్చం 'స్వయం సిద్ధ' కథా సంకలనంలోని ఒంటరి స్త్రీల బాధ, దుఃఖం అంతా ఈ కవితలో కనిపిస్తుంది. కానీ ఈ కథల్లో ఒంటరి స్త్రీల ఒంటరితనపు వేదనతో పాటు వారు ఒంటరి అయ్యాక తమతో తాము, కమ్ముకున్న పరిస్థితులలో తాము... దాడి చేసే క్రూర మృగాల్లాంటి మనుషులతో తమని ఒంటరిని చేసిన పితృస్వామిక సమాజంతో అద్భుతంగా ఘర్షణ పడుతూనే పోరాడుతూ గెలిచి నిలిచిన ధీరత్వం కనిపిస్తుంది.

ఈ స్వయం సిద్ధ కథా సంకలనంలో ఏం ఉంది. జీవితంలోంచి నేరుగా సాహిత్యంలోకి వచ్చిన ఈ కథలు లేదా పాత్రలు ఏం చెప్పదలుచుకున్నాయి. అసలు కథకురాళ్లైన సంపాదకుల కథా ఉద్దేశ్యం ఏమిటి? భారతదేశంలోనే మొదటిసారిగా వెలువడిన ఈ ఒంటరి స్త్రీల కథా సంకలనం ఒంటరి స్త్రీలను ఒంకరగా అర్థం చేసుకునే స్త్రీ పురుషులకు ఏం చెప్పదల్చుకున్నది? ఒంటరి స్త్రీల మనో దుఃఖాలను, స్థితిగతులను ఏకపక్షంగా నిర్వచించి పుస్తక విలువను సంపాదకురాళ్ళ తపనను తక్కువ చేసే సాహిత్యకారులకు, జెండర్ స్పృహతో స్త్రీల సమస్యల మీద నిర్విరామంగా పనిచేస్తున్న కొన్ని సంఘాల కార్యకర్తలకు ఏం అర్థం చేయదల్చుకున్నది? అసలు వీళ్ళు స్త్రీల ఒంటరితనాన్ని నిర్వచించడానికి తీసుకున్న ప్రమాణాలేంటి? అందరు ఒంటరి స్త్రీలు ఒకేలా ఉన్నారా? ఒకేలా ఆనందంగా, స్వేచ్ఛగా ఏ మానసిక ఒత్తిళ్ళూ, దుఃఖాలూ లేకుండా ఉన్నారా? అది సాధ్యమా?

ఈ ఒంటరి స్వయం సిద్ధ తమను ఒంటరిని చేసిన కరుడుగట్టిన పితృస్వామ్య వ్యవస్థను, స్త్రీల మీద సమస్త ఆధిపత్య హింసారూపాలకు స్థానమైన కుటుంబ వ్యవస్థను తిరస్కరించి బయట పడ్డాక తమను అర్థం చేస్కోని, స్వంతం చేస్కోని మనుషుల, సాటి స్త్రీల, పుట్టింటి వాళ్ళ అమానవీయతా, ప్రేమరాహిత్యాల మధ్య అనుభవించే మరో ఒంటరితనపు విషాద దుఃఖాలు. బై ఛాయిస్ ఒంటరితనాన్ని ఎంచుకున్న స్త్రీల దుఃఖం ఒకటేనా? అమానవీయమైన క్రూరమైన సమాజం... కుటుంబ వ్యవస్థ... వాటి సాంస్కృతిక విలువలు సృష్టించిన ఒంటరితనం, బై ఛాయిస్ ఎన్నుకున్న ఏకాంతం రూపాలు ఒకటి కాదు... కాలేదు...

ఈ ఏకాకితనం కలగక ముందరి పరిస్థితులు ఎలాంటివంటే ఒక భయంకరమైన తూఫాను వచ్చాక, ఒక భూకంపం వచ్చాక లేక మూక హత్యలకు గురి అయ్యాక... అలా అన్నింటినీ, అందర్నీ భౌతికంగా, మానసికంగా కోల్పోయి... మనసుకీ... దేహాలకీ గాయాలయ్యాక కలిగే... అనుభవించే మానసిక స్థితిని Post Traumatic Stress Disorder (PTSD) అంటారు. ఈ ప్రకృతి వైపరీత్యాల్లో.. ఆస్తుల్ని, అయినవాళ్ళు అందర్నీ కోల్పోయిన తర్వాత పిటిఎస్‌డికి గురవుతారు. అలాగే వివాహానంతరం అత్తింటి, పుట్టింటి కుటుంబ సంబంధాల్లో బంధాల్ని, ప్రేమల్ని, నమ్మకాల్ని కోల్పోయిన ఒంటరి స్త్రీలు సంతోషంగా ఉంటారా... ఉంటారు... ఎంత వరకూ? వివాహ సంబంధంలో వారనుభవించి భౌతిక, మానసిక, లైంగిక హింసలు తప్పినందుకు సంతోషంగా, భయం లేకుండా ఉంటారు. కానీ ఈ పిటిఎస్‌డి కలిగించే వేదన, ఒత్తిడి, డిప్రెషన్ పరిస్థితులతో ఎంత ధైర్య సాహసాలతో పోరాడి గెలిచి నిలిచినా జీవితాల్ని పునర్నించుకున్నా, పాతగాయాల అవమానాల చేదు జ్ఞాపకాలు వారిని వెంటాడుతాయి. నిరాశా నిస్పృహ, స్తబ్ధతలతో ఆనందం, సంతోషం లేని అభావ మానసిక స్థితిలో చాలామంది ఒంటరి స్త్రీలు ఉంటారు.

ఫామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌కి గృహ హింస, లైంగిక హింసలు భరించలేక విడాకులు పొందిన స్త్రీలు, భర్త మరణించిన స్త్రీలు, తండ్రి లేని పిల్లల పెంపకం సమస్యలతో సతమతమయ్యే సింగిల్ పేరెంట్‌గా స్త్రీలు, పని స్థలాల్లో లైంగిక వేధింపులు ఎదుర్కొనే స్త్రీలు తీవ్రమైన డిప్రెషన్, ఆంగ్జైటీ న్యూరోసిస్‌లతో వచ్చిన బీపీ, షుగర్లు గుండె జబ్బులు, ఆస్థమా మైగ్రెయిన్, ఇర్రెగ్యులర్ పీరియడ్స్, అల్సర్ లాంటి మనో దైహిక సమస్యలతో వస్తుంటారు. కౌన్సిలింగ్ కోసం వీరంతా ఒంటరి స్త్రీలుగా సమాజం, కుటుంబం నుంచి అన్ని వైపుల నుంచి దూసుకువచ్చిన బాణాలను రక్తాలు కారుస్తూ గాయాలతో ఎదిరించి విజయాలు సాధించిన స్వయంసిద్ధలే కానీ ఇన్ని మనో దైహిక సమస్యలతో, కొన్నిసార్లు యాంటీ డిప్రెషన్, ఆంగ్జియోలైటిక్స్ లాంటి సైకియాట్రీ మందులు వేస్కుంటూ జీవిస్తున్న వాళ్ళే. ఏకాకితనం వారినేమీ సంతోషంలో స్వేచ్ఛానందాల్లో ముంచదు. శాడిస్టు భర్తల హింస నుంచి విముక్తి లభిస్తుంది. అలాగని అందరూ డిప్రెషన్లలో మునిగిపోరు. కొద్దిమంది విముక్తిని, అవకాశంగా మల్చుకుని జీవితాన్ని తిరిగి తమ సృజనాత్మకతతో కొత్త ఆశలతో పునర్ నిర్మించుకున్న స్త్రీలూ ఉన్నారు. వీరే కాదు వివాహ బంధంలో ఉంటూనే కుటుంబంతో ఒంటరితనాన్ని భరించలేక డిప్రెషన్‌లోకి వెళ్ళిన వివాహిత స్త్రీలూ ఉన్నారు.



భార్యనించి విడివడిన పురుషుడికి సమాజంలో నిబంధనలు స్త్రీల కంటే చాలా తక్కువ. స్వేచ్ఛ ఎక్కువ. ఎక్కడంటే అక్కడ తాగే, తినే, శారీరక వాంఛలూ తీర్చుకునే పురుషుణ్ణి సమాజం ఏమీ అనదు. పురుషుడిగా ఆ స్వేచ్ఛను అంగీకరిస్తుంది. అదే ఒంటరి స్త్రీ మీద నిరంతరం నిఘా పెట్టి మోరల్ పోలీసింగ్ చేస్తుంటుంది. ఈ స్వయంసిద్ధ కథల పుస్తకంలో కథా నాయుకలు అనేక సంక్లిష్టమైన విషయాలను చర్చకు పెట్టారు.

బై ఛాయిస్ ఒంటరితనాన్ని ఎంచుకునే స్త్రీలు కుటుంబంలో అసమ సంబంధాల్లోని ఆధిపత్యా రాజకీయాలను, హింసను చూసిన స్త్రీలు, పెండ్లి చేసుకోకూడదని నిర్ణయించుకుని ఒంటరిగా ఉండే స్త్రీల జీవితాల్లో కూడా గొప్ప సంతోషం ఉండదు. చాలా మంది ఎంప్టీనెస్ట్ సింద్రోమ్‌తో బాధపడేవాళ్ళు జీవితాన్ని సరిగా గైడ్ చేసుకోలేక సతమతమయ్యేవారు ఉంటారు. ఒంటరితనమే బాగుంది అనే స్త్రీలు కూడా వివాహంలోని హింస అనుభవించిన తర్వాత బయటకు వచ్చి ఉంటారు. ఒంటరితనం ఎలా బాగుందో, ఎందుకు బాగుంటుందో వారి వారి వ్యక్తిత్వాలను బట్టే ఆధారపడి ఉంటుంది. అలాగని మళ్ళీ అవే అమానవీయ అసమ హింసాత్మక సంబంధాల్లోకి తిరిగి వెళ్ళాలని కాదు. సమాజంలో సంఘ జీవులు అయిన స్త్రీలతో పాటు పురుషులూ ఒంటరిగా ఉండలేరు. ప్రతి ఒక్కరికీ గౌరవనీయమైన తోడు, సహజీవనం కావాలి. స్త్రీల ఒంటరితనానికి పురుషుల ఒంటరితనానికి భూమీ ఆకాశమంత వ్యత్యాసం ఉంది.

భార్యనించి విడివడిన పురుషుడికి సమాజంలో నిబంధనలు స్త్రీల కంటే చాలా తక్కువ. స్వేచ్ఛ ఎక్కువ. ఎక్కడంటే అక్కడ తాగే, తినే, శారీరక వాంఛలూ తీర్చుకునే పురుషుణ్ణి సమాజం ఏమీ అనదు. పురుషుడిగా ఆ స్వేచ్ఛను అంగీకరిస్తుంది. అదే ఒంటరి స్త్రీ మీద నిరంతరం నిఘా పెట్టి మోరల్ పోలీసింగ్ చేస్తుంటుంది. ఈ స్వయంసిద్ధ కథల పుస్తకంలో కథా నాయికలు అనేక సంక్లిష్టమైన విషయాలను చర్చకు పెట్టారు. స్త్రీలను ఒంటరులను, ఏకాకులను చేసిన ఫ్యూడల్ వ్యవస్థలోని బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని, దాని వికృతత్వాన్ని, లైంగిక రాజకీయాల కుట్రలను రట్టు చేయడమే కాదు స్త్రీల చుట్టూ పితృస్వామ్యం అల్లిన పాత నమూనాలను ఛేదించి, తిరస్కరించి స్త్రీలకు కొత్త ఆధునిక నమూనాలను తయారు చేసారు.


పి.జ్యోతి

ఒంటరి స్త్రీలు ఏకాకితనంతో సమాజం కుటుంబాలలో ఘర్షణ పడుతూ సవాళ్ళను ఎదుర్కొని నిలబడే కథలు, నవలలు భారతీయ సాహిత్యంలో చాలా వచ్చాయి. కొ.కు, చలం, రంగనాయకమ్మ ఇలా చాలా మంది తెలుగు రచయితలు ఒంటరి స్త్రీల జీవితాలను సాహితీకరించారు. అమితా నాయర్ రాసిన లేడీస్ కూప్‌ని తమిళ దర్శకుడు బాలచందర్ తెలుగులో అంతులేని కథగా సినిమా తీసారు. ఇలా సాహిత్య, సినీ కళారంగాల్లో ఒంటరి స్త్రీల అస్థిత్వ పోరాట కథలు విడిగా వచ్చినప్పటికీ ఒకే సంకలనంలో నలభై కథలు, అదీ తెలుగులో రావటం నిజంగా గర్వించదగ్గ విషయం. బహుశా ఇది భారతీయ కథా సాహిత్య చరిత్రలోనే మొదటిసారి.

స్వయంసిద్ధ కథలన్నీ భారతీయ భాషల్లోకి అనువాదం కావాలి. ఈ కథల్లో స్త్రీలను ఒంటరిగా, ఏకాకులుగా చేసే పితృస్వామ్యం, దీని చుట్టూ అల్లుకున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థ, సంస్కృతీ, ఆచారాలు పురుషుల లైంగిక రాజకీయాలు కనిపిస్తాయి. ఇవన్నీ ఛాయిస్ వల్ల, వివాహ వ్యవస్థలో ఉండలేని తనం వల్ల, గృహ హింస, విడాకులు, భర్త మరణం లాంటి స్థితుల్లో మిగిలిన స్త్రీలను ఒంటరిగా నిస్సహాయంగా బలహీనంగా మార్చడం కనిపిస్తాయి. ఈ కథలన్నీ భిన్న సామాజిక నేపథ్యాలు, వర్గాలు, కులాలు, మతాలు, ప్రాంతాలకు చెందిన స్త్రీలకు సంబంధించినవే కాక భిన్న లైంగిక వైరుధ్యాలకు చెందిన ట్రాన్స్‌వుమెన్ వారి ప్రాథమిక హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ప్రధాన వస్తువులుగా తీసుకుని రాసినవి. అన్నీ కల్పనలే కాదు.. తమ నిజ జీవిత రచనలు కూడా రచయిత్రులు మొహమాటం లేకుండా రాసారు. ఈ ఒంటరి స్త్రీలంతా బాధితులుగా మాత్రమే మిగల్లేదు, సమస్యల మూలాల్ని అర్థం చేసుకుని ఆ సమస్యల వర్గ స్వభావాన్ని తెలుసుకుని కొత్త పోరాట రూపాలను ఎంచుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడ్డం చూస్తాం.

ఈ కథలన్నీ చదివాక ఏం అనిపిస్తుందంటే... ఈ స్త్రీలు బాధితులుగా కాదు, సమస్య పరిష్కార కర్తలుగా కనిపిస్తారు. తమ లోపల జరుగుతున్న పాజిటివ్ మార్పు తామొక్కరిదే కాదు, చుట్టూ ఉన్న ఫ్యూడల్ విలువలున్న నిలువ నీరులాంటి సమాజాన్ని కూడా పాజిటివ్‌గా మారుస్తుంది అన్నది వీరికి అర్థం అయ్యింది. ఒక రకంగా ఒంటరి స్త్రీలు సామాజిక మార్పు దిశగా స్త్రీల స్థితిగతులకు సంబంధించి కొత్త విలువలను నియమాలను లిఖిస్తున్నారు. ఆచరణలో నిరూపిస్తున్నారు. స్వయంసిద్ధ కథలన్నీ చదివాక స్త్రీలు తమను తాము హింసాధిపత్యాలు సంబంధాల నుంచి విముక్తి చేసుకుని నిలబడ్డాక కూడా వారెంతగా మానసిక అశాంతిలో పీ.టీ.ఎస్.డీ.లో ఉన్నా కూడా వారి మీద 'అయ్యో' భర్త అండలేని ఒంటరి స్త్రీ అన్న సానుభూతి కలగదు సరికదా, వారు తమను తాము ధీరలుగా ఆవిష్కరించుకున్న తీరు నిర్ఘాంత పరుస్తుంది. ఈ కథలు ఆ స్త్రీల సంఘర్షణను సరిగ్గా అర్థం చేయించడమే కాదు, పురుషస్వామ్యపు కుట్రలను ఎలా ఛేదించాలో తెలుపుతాయి.


భండారు విజయ



మరణం శరణం గచ్ఛామి...

మాట్లాడాల్సిన చోట
గొంతు చించుకునే మాట్లాడండి
నిలబడాల్సిన చోట
మనిషిగా కాకపోయినా
కనీసం ఒక స్థూపంగానైనా నిలబడండి
మరణించాల్సిన చోట
అనాధ శవంలా కాకుండా
భావితరాలు పాడుకునే
ఒక విముక్తి గీతంగానైనా ప్రభవించండి

మౌనం
బతకనేర్చిన తనంగా
చెలామణీ అవుతున్న నేల మీద
మాట్లాడే గొంతుకని కాపాడుకోవడం
ఒక చారిత్రక అవసరం..

నిజాన్ని చెప్పటం వల్ల
మరణాన్ని కానుకగా
అందుకుంటున్న కాలంలో
మరణం...
ఒక సామూహిక ఉద్యమ చరణం కావాలి

ఒక చెంప మీద కొడితే
మరో చెంప చూపిస్తానన్న
దగుల్బాజీ మనువాదపు
మారినేటెడ్ సిద్ధాంతాలు కాదు
ఇప్పుడు కావాల్సింది
చెంపమీద చెయ్యి వెయ్యాలనుకున్న వాడి
చేతి వేళ్లు కత్తిరించే
కాలమిదని హెచ్చరించాలి

అబద్ధాల ఆరాచకత్వం మధ్య
ఒక సత్యం అదే పనిగా గొంతెత్తుంది
అలసి, సొలసి
ఆ ధీరత్వం భీరత్వాన్ని ఆలింగనం
చేసుకోక ముందే
మీ గొంతును ఆ ధీరత్వానికి
ఆదరువుగా.. అందివ్వండి
నంగి మాటలు... వంగి వందనాలు వద్దు
కాలం కసాయిది
అది ఏ సన్యాసినీ
కారణజన్ముడని సాక్ష్యము చెప్పదు

మనం అనేక మందిని కోల్పోయాం
మనం మాట్లాడాల్సిన చోట
మాట్లాడినందుకు మాత్రమే
వారు ప్రాణాలు కోల్పోయారు
అయినా మనం బతికే ఉన్నాం
ఎందుకంటే, మనం మాట్లాడటం
చేతకాని బాపతు కాబట్టి
మాట్లాడుతున్న
గొంతుకలకు సంఘీభావంగా
ఉమ్మడిగా మరణిద్దాం
మరణం శరణం గచ్ఛామి..

రండి... భయకంపితమవుతున్న
మానవ జాతి విముక్తికి
మనం ...
కొన్ని మరణాలను వాగ్దానం చేద్దాం

- నేనే శశిధరుణ్ణి
991991918

విభిన్న భావాల సమాహారమే 'హిప్నలిపి'


- ఎన్.లహరి, 9885535506



వర్తమాన కవిత్వానికి కావల్సింది సామాజిక స్పృహ. అది ఏ రూపంలో ఉంటేనేం కాలం వెంట వయసు పరుగులు తీస్తుంటే, అనుభవాలు కొత్త ఊటలతో మనసు లోతుల్లోకి ప్రవహిస్తాయి. వాటిని సాంద్రతతో ఒడిసి పట్టుకుని గాఢంగా పెనవేసుకుంటే ఆ మౌన చైతన్యమే వేరు. అలల తాకిడికి మెరిసే నీటి బిందువుల్లా స్వచ్ఛత ఉట్టిపడుతుంది. నిర్మలత్వం, నిశ్చలత్వం కలగలిపిన వాక్య నిర్మాణమై మానవ జీవితంగా పరిమళిస్తుంది. ఇందులో దారులు వేరైనా భావాల ప్రకంపనలు ఒక్కటే. అలాంటి భావాల సమాహార కలబోతే ఈ "హిప్నలిపి" దీర్ఘకవిత.

దీనికి ఎల్లల్లేవు. అనుభూతుల ప్రవాహ తీవ్రతలో నిరంతరం ఊగిసలాడుతూ ఊహల్లోంచి జీవన వాస్తవికతలోకి తొంగి చూడటమే సహజ మానవ నైజం. దీనికి వయసు రీత్యా కొంత మినహాయింపుతో కొనసాగడం ఒక సత్యం. అందులోనూ వయసు మళ్ళిన వ్యక్తి సాంప్రదాయకత్వంలోంచి ఆధునికత్వంలోకి తొంగి చూడటం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇలాంటి అనుభవాలను తర్కబద్ధంగా తడిమిన కవి యు.వి.రత్నం. నిజంగా ఇవి మేలు రత్నాలే. ఈ సృజనరేఖల వాక్య విన్యాసాల్ని వారి కవిత్వ రూపంలో ఇప్పుడు ఒడిసి పట్టుకునే ప్రయత్నం చేద్దాం.

"గగన వీధిలో మబ్బుల మాటున
నక్షత్రాల కిందుగా శూన్యం
ఆకాశంలో పున్నమి చంద్రుని వెలుగులో
నల్లమబ్బుల చాటున పరుగిడే చీకటి
మల్లె పందిరి కింద
ఒంటరిగా నభోవీధి లోనికి దృష్టి" అంటూ ధ్వని తీవ్రతలోంచి ఆవేదనల్ని మూటగట్టి భావుకతలో నిర్లిప్తంగా పడివున్న దృశ్యాల్ని కండ్ల ముందు దృశ్యమానం చేస్తారు కవి రత్నం. వీటిలో పైకి నిర్మలత్వం కనిపించినా లోలోపట ప్రస్ఫుటించే విరుద్ధ సంఘర్షణల అంతర్గత రూపం చాపకింద నీరులా ప్రవహించే తాత్విక కోణాల్నే మాటల చూపుల్తో ప్రశ్నిస్తాయి. **'పున్నమి చంద్రుని వెలుగులో/ నల్లమబ్బుల చాటున పరుగిడే చీకటి'** అని నొక్కి చెప్పడంలో వెలుతుర్లో కనిపించని చీకటిని వెదికి పట్టి మరీ **'మల్లె పందిరి కింద/ ఒంటరిగా నభోవీధి లోనికి'** తన దృష్టిని సారిస్తారు. ఈ వెదుకులాటలో అన్వేషించే అంతర్ముఖీనమైన సూక్ష్మ దృష్టి ఇక్కడ అడుగడుగునా వయసు పరిణతిని తెలియజేస్తుంది.



ధ్వని తీవ్రతలోంచి ఆవేదనల్ని మూటగట్టి భావుకతలో నిర్లిప్తంగా పడివున్న దృశ్యాల్ని కళ్ల ముందు దృశ్యమానం చేస్తారు కవి రత్నం. వీటిలో పైకి నిర్మలత్వం కనిపించినా లోలోపట ప్రస్ఫుటించే విరుద్ధ సంఘర్షణల అంతర్గత రూపం చాపకింద నీరులా ప్రవహించే తాత్విక కోణాల్నే మాటల చూపుల్తో ప్రశ్నిస్తాయి.

"రాజకీయపు చదరంగంలో
అమాయకపు శకటాల పోరాటం
నలిగిన లేగదూడలు
పొట్టేళ్ళ మధ్యన మేక పిల్లలు
పావులు కదుపుతున్న ప్రత్యర్థులు" అని ఛాయామాత్రంగా వర్తమాన సంక్షుభిత వ్యవస్థ తీరుతెన్నుల్ని దోచుకోబడుతున్న అమాయకపు జీవుల ముఖచిత్రాన్ని రాజకీయ నేపథ్యంలో ఎండగట్టి అక్షరీకరిస్తారు. ఇందులో 'పొట్టేళ్ళ మధ్య మేక పిల్లల్ని', 'నలిగిన లేగదూడలు'గా చిత్రీకరించి బలి పశువులుగా మారే అమాయక నైజాన్ని కండ్లకి కట్టిస్తారు. ఇలా చెప్పుకొస్తూనే చివరి కొచ్చేసరికి తన కవితల్లోని అంతః సూత్రాన్ని సహజ దృష్టితో సరళమైన భాషలో చెబుతారు.

"మనసంతా కకావికలం
అయినప్పుడు అక్షరాలు
సేద తీరుస్తాయి" అంటూ నలిగిన మనసును అక్షరాల్లో ఆవిష్కరించి తేలికపాటు తనంలోని శాశ్వత ఆనందాన్ని అనుభవాలుగా పలవరించి జీవితాన్ని ఆస్వాదించే ప్రయత్నం చేస్తారు.

'హిప్నలిపి' అని దీనికి పేరు పెట్టడంలోనే ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. విలక్షణమైన వైవిధ్య పూరితమైన భావావేశాలకు ప్రతీకగా ఈ దీర్ఘకవితలోని ప్రతి అక్షరం సొంత ముద్ర వేసుకొని ఆర్తితో ప్రాణ ప్రతిష్ట చేస్తాయి. లోచూపుతో నిండిన ఈ పుస్తకం అమిత వేగంతో కాకుండా స్థూల దృష్టితో ఆలోచనాత్మకంగా అడుగులు వేయించి సృజనాత్మకతకి పెద్దపీట వేసి ఆసాంతం చదివింపజేస్తుంది. పాతకొత్తల మేలు కలయిక భావాలతో ఇంత మంచి కవిత్వాన్ని సముచిత రీతిలో పాఠకులకి అందించిన యం.వి.రత్నం నిజంగా ధన్యులు. భవిష్యత్తులో మరిన్ని చైతన్యవంతమైన రచనలతో దీటైన కవిత్వాన్ని సమాజానికి అందిస్తారని ఆశిస్తూ కవికి అభినందనల్ని తెలియజేస్తున్నాను.

సాహితీ వార్తలు

కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవాపురస్కారం

కుసుమ ధర్మన్న పేరిట సాహితీ కళాపీఠం ఆధ్వర్యంలో అందిస్తున్న సాహితీ సేవా పురస్కారానికి నవమల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ ఎంపికైనట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న విజయవాడలో నిర్వహించే ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేయనున్నారు. వివరాలకు డా.రాధా కుసుమ 9989241319 నంబరు నందు సంప్రదించవచ్చు.

8న ఫాసిస్టు వ్యతిరేక వేదిక సర్వసభ్య సమావేశం

స్నేహం, ప్రేమ, సహృదయత, సానుభూతి, సహానుభూతి, మానవత్వం వంటి సున్నిత మానవీయ విలువలు కలిగిన రచయితలు, కళాకారులు, బుద్ధిజీవులు బాధిత సమూహాలకు స్వరాన్ని ఇవ్వవలసిన వాళ్లు అన్న ఎరుకతో కొంతమంది రచయితలు అనేకమందిని కలుపుకొంటూ ఫాసిస్టు వ్యతిరేక రచయితల వేదిక ఏర్పాటు చేయటానికి సంసిద్ధమైనారు. వేదిక నిర్మాణానికి, నిర్వహణకు సంబంధించిన విధివిధానాలకు తుది రూపం ఇవ్వడానికి హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టి పి కె ఎస్ హాలులో జులై 8 మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఉభయరాష్ట్రాల తెలుగు రచయితలను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నారు. వివరాలకు కాత్యాయని విద్మహే 9440550379, 9490098343 నంబరు నందు సంప్రదించవచ్చు.

8న 'ఆకుపచ్చని దేశం, నల్లమిరియం చెట్టు' ఆవిష్కరణ

డాక్టర్ వి.చంద్రశేఖరరావు ఆకుపచ్చని దేశం, నల్లమిరియం చెట్టు నవలలను ఈ నెల 8న శనివారం సాయంత్రం 6 గంటలకు శిఖర స్కూల్, ప్రజాశక్తి నగర్, విజయవాడ నందు పాపినేని శివశంకర్ ఆవిష్కరించనున్నారు. పెనుగొండ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించే ఈ సభలో వాడ్రేవు వీరలక్ష్మీదేవి, ముంజులూరి కృష్ణకుమారి, బండ్ల మాధవరావు, వి.ప్రసూన, కాట్రగడ్డ దయానంద్ పాల్గొననున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

జాతీయ స్థాయి కథలు, కవితల పోటీల ఫలితాలు

పురిమళ్ళ ఫౌండేషన్ - అక్షరాల తోవ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కథలు, కవితల పోటీల ఫలితాలు వెలువరించారు. పురిమళ్ళ శ్రీరాములు స్మారక కథల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు సింగరాజు శ్రీనివాసరావు - మంచం ఖాళీ అయింది, మరీదు వేణు - ఆకలి రాకాసికి అమృతాహారం, ఎ. వేణుగోపాల్ - కిన్నెరలతో పాటు శైలజామిత్ర, సింహ ప్రసాద్, ఎల్.విజయదుర్గ, ఆర్.సి. కృష్ణస్వామిరాజు కథలు ప్రత్యేక బహుమతులకు, పురిమళ్ళ పద్మజ స్మారక కవితల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు డా॥ కటుకోఝ్వల రమేష్ - రంగులు వెలసిన క్షణం, సి.హెచ్. వరాహకృష్ణ - కన్నీటి వస్త్రం, డా॥ టి.యాకమ్మ - వెన్నెల గొడుగుతో పాటు ఎ. వెంకటేశ్వర్లు, చొక్కర తాతారావు, పి. గాయత్రి కవితలు ప్రత్యేక బహుమతులకు ఎంపికయ్యాయి.

సామాజిక సమస్యలపై..
ప్రజల్లో చైతన్యం కలిగించే వారే సాహితీవేత్తలు

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-కల్చరర్

సమాజంలో ఉన్న వివక్షత, సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించే వారే నిజమైన సాహితీవేత్తలు అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇనాక్ రచనలు పేద, దీనుల బాధలు అనీ, అవి జనంలోకి వెళ్తాయని చెప్పారు. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహంలో ఇనాక్ రచించిన వలస నవలను దత్తాత్రేయ ఆవిష్కరించి మాట్లాడారు. ఇనాక్ సాహిత్యం మానవీయ విలువల ప్రతీకలన్నారు. ఈ వలస నవలలో కరోనా సమయంలో వలస కార్మికులు పాదచారులుగా వారి ప్రాంతాలకు వెళ్లిన ఉదంతాన్ని కండ్లకు కట్టినట్టు వివరించారని తెలిపారు. మనిషిలో న్యూనతా భావం, అహం రెండూ మంచివి కావన్న ఇనాక్ మాటలను గుర్తు చేశారు. ఇనాక్‌కు పద్మశ్రీ వచ్చిందనీ, ఇంకా ఎన్నో అవార్డులు రావాలని ఆకాంక్షించారు. అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ.. ఇనాక్ వాదాలకు కట్టు బడరనీ, ఆయన మానవతా వాది అని అన్నారు. ఆయన సాహిత్యం పిల్లలకు చేరువ చేస్తే మంచి మనుషులుగా సమాజానికి అందించిన వారు అవుతారన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పి.రవీందర్ మాట్లాడుతూ.. భారతీయ సాహిత్యంలోకి ఇనాక్ రచనలు నిలుస్తాయన్నారు. కరోనా కాలపు అమానవీయ పరిస్థితులకు అద్దం వలస నవల అన్నారు. గాన సభ అధ్యక్షులు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సాహితీవేత్త ఆచార్య చెన్నకేశవ రెడ్డి, శ్రీమణి పాల్గొన్నారు. రత్నమాల శిష్యులు సంగీత గోష్ఠి శ్రావ్యంగా జరిగింది.

మానవ తప్పిదం

- బాలాసోర్ ప్రమాదంపై రైల్వే సేఫ్టీ కమిషనర్ నివేదిక



న్యూఢిల్లీ : ఒడిశాలోని బాలాసోర్ రైల్వే ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని కమిషనర్ ఆఫ్ రైల్వేస్ సేఫ్టీ (సీఆర్ఎస్) తన నివేదికలో ఎత్తిచూపింది. రైల్వే అధికారులు ఇద్దరు ఈ విషయాన్ని తెలిపారు. దేశాన్ని తీవ్ర షాక్‌కు గురి చేసిన బాలాసోర్ రైలు ప్రమాద ఘటన గతనెల 2న చోటు చేసుకున్న విషయం విదితమే. అయితే, నివేదికలో చూపిన తప్పులనుపై ఎలాంటి వివరాలనూ వెల్లడించేందుకు మాత్రం అధికారులు నిరాకరించారు. మూడు రైళ్ల ప్రమాద ఘటనపై ఇటు సీబీఐ కూడా సమాంతరంగా దర్యాప్తును నిర్వహిస్తున్నది. ఇలాంటి తరుణంలో కేంద్ర సంస్థ దర్యాప్తును ప్రభావితం చేయకుండా ఉండటానికి సీఆర్ఎస్ దర్యాప్తు సమాచారాన్ని వెల్లడించటం లేదని తెలిసింది. కాగా, సీఆర్ఎస్ నివేదికను సౌత్ ఈస్టర్న్ రైల్వేస్ (ఎస్ఈఆర్) జనరల్ మేనేజర్, చైర్మెన్ రైల్వే బోర్డు(సీఆర్‌బీ) అనిల్ కుమార్ లహోటికి ఈమెయిల్ ద్వారా పంపించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సీఆర్ఎస్ దర్యాప్తు నివేదిక సమాచారం ప్రస్తుతం వారిద్దరికే తెలుసని చెప్పారు.

అన్నదాతలను ఆదుకోండి

- ప్రయివేటు రంగానికి నిపుణుల సూచన

న్యూఢిల్లీ : తాజా గణాంకాల ప్రకారం దేశంలోని 34.5 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కరువవుతోంది. 2020వ సంవత్సరంతో పోలిస్తే ఇది రెండింతలైంది. వీరిలో చాలా మంది చిన్నకారు రైతులే. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన నివశిస్తున్నారు. పెరుగుతున్న ఎరువుల ధరలు వారికి గుదిబండగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయివేటు రంగం ముందుకు వచ్చి చిన్నకారు రైతులను ఆదుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వ్యవసాయ సంబంధమైన వ్యాపారాలలో (అగ్రి బిజినెస్) ప్రయివేటు కంపెనీలు పెట్టుబడి పెడితే అది చిన్నకారు రైతులకు మేలు చేస్తుంది. తీవ్రమైన పేదరికంలో మగ్గుతున్న రైతులు తగినంత పెట్టుబడి చేతిలో లేక వ్యవసాయ పనుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. వీరికి ప్రయివేటు కంపెనీలు చేయూత అందిస్తే ఆ పరిస్థితి తప్పుతుంది. ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. దీనివల్ల ఆ సంస్థలు కూడా లాభపడతాయి. ఉత్పాదకతను పెంచేందుకు, వ్యవసాయానికి కావాల్సిన ముడి పదార్థాలను ప్రాసెస్ చేసేందుకు ప్రయివేటు రంగం పెట్టుబడులు పెట్టవచ్చు. చిన్న, మధ్యతరహా అగ్రి బిజినెస్‌లో పెట్టుబడి పెడితే ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి.


వలసలను తగ్గించవచ్చు. చిన్న కమతాలు కలిగిన రైతులను అధిక విలువలు కలిగిన అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేయడంలో అగ్రి బిజినెస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆధునిక సాంకేతిక సాయాన్ని అందించడం ద్వారా రైతులకు మేలు చేకూర్చవచ్చు. వ్యవసాయంపై నూతన అధ్యయనాలు జరపడం ద్వారా, రైతులకు శిక్షణ అందించడం ద్వారా వారి అభివృద్ధికి సాయపడవచ్చు.

జనగణన మళ్లీ వాయిదా

- పాలనా సరిహద్దులు మూసివేత గడువు 2024 జనవరి1వరకు పొడిగింపు
- బడ్జెట్ కేటాయింపుల కుదింపు

న్యూఢిల్లీ : ఎప్పుడో పూర్తి కావాల్సిన జాతీయ జనాభా లెక్కల సేకరణ-2021ను మోడీ ప్రభుత్వం మళ్లీ వాయిదా వేసింది. జనాభా వివరాలు సేకరించేటప్పుడు పాలనా పరమైన సరిహద్దుల మూసివేత గడువును వచ్చే ఏడాది జనవరి 1 వరకు పొడిగించింది. 2021 జనాభా లెక్కల సేకరణ కార్యక్రమానికి గత బడ్జెట్‌లో రూ. 3,675 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, 2023-24 బడ్జెట్‌లో రూ.1564 కోట్లకు కుదించేసింది. చావు కబురు చల్లగా చెప్పినట్టు జనాభా లెక్కల నమోదు వచ్చే ఏడాది చేపట్టవచ్చని చెప్పింది ఈ విషయంలో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు జనగణనను చేపట్టవద్దని అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలకు రిజిస్టార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) ద్వారా లేఖలు పంపింది. జనగణన కోసం తాలుకాలు, జిల్లాల పరిపాలన సరిహద్దులను స్థంభింపజేయడా నికి గడువును జనవరి 1, 2024 వరకూ ఆర్‌జీఐ పొడిగించింది. సాధారణంగా ఈ సరిహద్దులను స్థంభింపచేసిన తరువాత కొన్ని నెలలు తరువాత జనగణన ప్రారంభమవుతుంది. జనగణనలో పాల్గొనే ఎమ్యూనేటర్ల శిక్షణకే కనీసం మూడు నెలలు కేటాయిస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్, మేలో సాధారణ ఎన్నికలు జరుగుతాయి. ఈ ప్రకారం చూస్తే పరిపాలన సరిహద్దులు నిర్ణయించిన తరువాత ఈ ఎన్నికల నిర్వహణకే సిబ్బందిని కేటాయించాల్సి వస్తుంది. కాబట్టి కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన తరువాతే జనగణన 2021 ప్రారంభమవుతుంది. మనదేశంలో ప్రతీ పదేళ్లకొకసారి జనగణనను నిర్వహిస్తుంటారు. 2021లో జరగాల్సిన జనగణనను కరోనా వైరస్ విజృంభణను చూపుతూ మోడీ ప్రభుత్వం వాయిదా వేసింది. తాజా వాయిదాకు ఎలాంటి కారణాన్ని మోడీ ప్రభుత్వం వెల్లడించలేదు.

ఓటు రాజకీయం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా మోడీ సర్కార్ తీసుకొచ్చే ఉమ్మడి పౌర స్మృతిపై దేశంలోని రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే పార్టీకి చెందిన నేతలు వేర్వేరు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మిత్రపక్షాలు కూడా విభిన్న వాదనలను వినిపిస్తున్నాయి. యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)కు కొన్ని పార్టీలు మద్దతిస్తే, మరికొన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మేఘాలయా లో ఎన్‌డీఏ ప్రధాని భాగస్వామ్య పక్షం నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) వ్యతిరేకిస్తుంది. మేఘాలయ ముఖ్యమంత్రి, ఎన్‌పీపీ అధ్యక్షుడు కాన్రాడ్ కె.సంగ్మా దేశ వాస్తవ ఆలోచనకు యూసీసీ విరుద్ధమని అన్నారు. యూసీసీని సమాజ్‌వాదీ పార్టీ మద్దతు వ్యతిరేకించింది. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివపాల్ యాదవ్ మాట్లాడుతూ యూసీసీపై బీజేపీ ప్రచారం జరుపుతోందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లను కొల్లగొట్టడం కోసం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. యూసీసీని కాంగ్రెస్, డీఎంకే, జేడీయూ, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్జేడీ, సీపీఐ(ఎం), సీపీఐ, టీఎంసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఆమ్ ఆద్మీ పార్టీలు దీనికి మద్దతిస్తు న్నాయి.మరోవైపు యూపీ లోని ఎస్పీ మిత్ర పక్షం సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్బీఎస్‌పీ) ఉమ్మడి పౌర స్మృతికి మద్దతు ప్రకటించింది. దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలని స్పష్టం చేసింది. ఎస్బీఎస్‌పీ చీఫ్, ఎమ్మెల్యే ఓం ప్రకాశ్ రాజ్‌భర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావడానికి ప్రయత్ని స్తోందని, అందుకు తాను మద్దతిస్తానని చెప్పారు. అందరికీ ఒకే చట్టం ఉండాలని చెప్పారు. దేశ ప్రయో జనాలకు అనుగుణంగా ఉన్నదానికి తాను మద్దతిస్తానని చెప్పారు. ఉమ్మడి పౌర స్మృతికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ) సుప్రీం మాయావతి మద్దతు తెలిపారు. భారతీయులందరినీ యూసీసీ కలిపి ఉంచుతుందని అన్నారు. యూసీసీ అమలు వల్ల భారత్‌కు బలం చేకూరుతుందని, ప్రజ ల్లో సోదర భావాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. అయితే, బీజేపీ బలవంతంగా ఈ సంస్కరణను చేపట్టేందుకు జరుపుతున్న ప్రయత్నాన్ని ఆమె తప్పుపట్టారు. " యూసీసీ అమలుకు మా పార్టీ వ్యతిరేకం కాదు. అయితే యూసీసీ అమలు చేయడం కోసం బీజేపీ అనుసరిస్తున్న వైఖరికి మేము మద్దతివ్వం. ఈ అంశాన్ని రాజకీయం చేసి, బలవంతంగా దేశంలో యూసీసీ అమలు చేయాలని బీజేపీ అనుకుంటోంది" అని మాయావతి తప్పుపట్టారు. యూసీసీ అంశాన్ని రాజకీయం చేయడం వల్ల సమస్యలు వస్తాయని, నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చుక్కలనంటుతున్న ధరలు, నిరుద్యోగిత, విద్య, ఆరోగ్య వసతులపై దృష్టి సారించాలని సూచించారు.

కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయం

ఉమ్మడి పౌర స్మృతిపై కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. హిమాచల్ ప్రదేశ్ పీడబ్ల్యూడీ శాఖ మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ ప్రతిభ సింగ్, మాజీ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ తనయుడు, కాంగ్రెస్ నేత విక్రమాదిత్య సింగ్ యూసీసీని సమర్థిస్తూ మాట్లాడారు. యూసీసీని కాంగ్రెస్ సమర్థిస్తుందన్నారు. ఐకమత్యం, సమగ్రతలను మరింత ప్రోత్సహించేందుకు తమ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. ప్రజలను తప్పుదోవపట్టించడానికే దీనిపై బీజేపీ చర్చను ప్రారంభించిందని ఆరోపించారు. దాదాపు ఓ నెల నుంచి మణిపూర్ తగులబడుతోందని, అంతర్యుద్ధం వచ్చే పరిస్థితి కనిపిస్తోందని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇప్పటికీ బీజేపీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. దేశంలో వాస్తవ సమస్యల గురించి బీజేపీ నోరు మెదపదన్నారు. విక్రమాదిత్య వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత ప్రమోద్ తివారీ స్పందిస్తూ, తమ పార్టీ వ్యూహ నిర్ణయ సమావేశంలో తీసుకునే నిర్ణయమే అంతిమ మని, దీనికి భిన్నంగా ఎటువంటి అభిప్రాయానికి ప్రాధాన్యం లేదని చెప్పారు. యూసీసీ పై వ్యూహాన్ని నిర్ణయించేందుకు ఓ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. యూసీసీ ముసాయిదా వచ్చిన తర్వాత తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తామన్నారు.

వామపక్షాల స్పష్టమైన వైఖరి

దేశంలోకి ఏకరూప సివిల్ కోడ్ తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని తమ పార్టీ అన్ని విధాలా వ్యతిరేకిస్తుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. "యుసిసి సమాజంలో సమానత్వాన్ని సాధించే లక్ష్యాలను చేరుకోదు. భిన్న మతాలు, కులాలకు చెందిన మహిళలు పక్షపాతానికి గురవుతారు. ఇది రాజకీయంగా ప్రేరేపితం" అని అన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ యూసీసీ ఒక నిర్దిష్ట వర్గాన్ని లక్ష్యంగా చేసుకుంటుందని, ఈ కసరత్తుకు పార్లమెంటు నాయకత్వం వహించాలని, లా ప్యానెల్ కాదని అన్నారు. "ఈ అంశంపై ఏకాభిప్రాయం లేదు. ఇది ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు భావించబడింది. మేము లింగ సమానత్వం, లింగ సాధికారత, మహిళల హక్కులను అంగీకరిస్తాము. ఎందుకు లా కమిషన్ ఈ కసరత్తు చేస్తోంది. పార్లమెంటు ఉంది. మన ప్రజాస్వామ్యంలో పార్లమెంటు అత్యున్నతమైనది. ఏది చర్చించాలన్నా అక్కడ చర్చించాలి" అని అన్నారు.మరోవైపు పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూసీసీపై అభిప్రాయాలు చెప్పేందుకు నేడు తమ ముందు హాజరుకావాలని లా కమిషన్ ప్రతినిధులు, న్యాయ మంత్రిత్వ శాఖ ప్రతినిధులను పార్లమెంటరీ స్టాటింగ్ కమిటీ ఆదేశించింది.

'మాడిశెట్టి' సేవలు అభినందనీయం

డాక్టర్ ఉరిమిండి నరసింహారెడ్డి

- అమెరికాలో మాడిశెట్టికి నాటా ఘన సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, సాహిత్య కార్యక్రమాల నిర్వాహకుడిగా మాడిశెట్టి గోపాల్ సేవలు అభినందనీయమని నాటా సాహిత్య విభాగం సమన్వయకర్త డాక్టర్ ఊరిమిండి నరసింహారెడ్డి తెలిపారు. అమెరికాలోని డల్లాస్ మహానగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన నాటా (ఉత్తర అమెరికా తెలుగు సమితి) మహాసభల్లో కరీంనగర్ సమైక్య సాహితి అధ్యక్షుడు మాడిశెట్టిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ జానపదం అనేది ఆదిమ కాలం నుంచి జానపదం మనిషి జీవితంతోనే ముడిపడి ఉన్నదని అన్నారు. పని నుంచి పాట పుట్టిందని పేర్కొన్నారు. ఆటవిక దశ, గ్రామీణ దశ, ఆధునిక దశల్లో జానపద సాహిత్య ప్రస్థానాన్ని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత రచయిత్రి బలభద్రపాత్రుని రమణి, తొలి మహిళ శతావధాని ఆకెళ్ళ బాలభాను, తానా పూర్వ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, వంగూరి చిట్టెన్ రాజు, సింగిరెడ్డి శారద, జువ్వాడి రమణ, కందిమల్ల సాంబశివరావు నాటా సాహితీ విభాగం సభ్యులు, తదితరులు పాల్గొని మాడిశెట్టిని శాలువా, జ్ఞాపిక, బోకేలతో ఘనంగా సన్మానించారు. అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి కవులు రచయితలు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. మాడిశెట్టి గతంలో సింగపూర్, మలేషియా తెలుగు ఉత్సవాల్లో పాల్గొనగా , విదేశాల్లో జరిగే సాహిత్య సభల్లో పాల్గొనడం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మాడిశెట్టిని అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్, సమాచార, పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, బహు భాషావేత్త డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, దాస్యం సేనాధిపతి, సాహితీ గౌతమి అధ్యక్ష కార్యదర్శులు నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్ సమైక్య సాహితి సహ అధ్యక్షుడు డాక్టర్ బి.వి.ఎన్.స్వామి, ప్రధాన కార్యదర్శి కె.ఎస్. అనంతాచార్య స్థంభంకాడి గంగాధర్, డాక్టర్ ఎస్ వేణుశ్రీ, అన్నవరం దేవేందర్, వారాల ఆనంద్, డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కందుకూరి అంజయ్య తదితరులు అభినందించారు.

నేడు కేంద్ర క్యాబినెట్ భేటీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రి మండలి సమావేశం కానున్నది. ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో క్యాబినెట్ భేటీ జరగనున్నట్టు సమాచారం. కేంద్ర మంత్రి వర్గంలో కీలక మార్పులు చోటు చేసుకుంటాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకపక్క వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు.. మరోపక్క ఈ ఏడాది చివరలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి.

ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర క్యాబినెట్‌లో పలువురికి అవకాశం కల్పించనున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) పైన ప్రధాని మాటలు ఇటీవల తీవ్ర చర్చకు దారి తీశాయి. అలాగే, పార్లమెంటు వర్షకాల సమావేశాలు, మహారాష్ట్రలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు.. కేంద్ర క్యాబినెట్ భేటీపై ప్రాధాన్యతను పెంచాయి. వీటి పైనా క్యాబినెట్ చర్చించనున్నట్టు సమాచారం. దీంతో నేడు మోడీ అధ్యక్షతన జరగబోయే ఈ సమావేశం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని రేపుతున్నదని విశ్లేషకులు తెలిపారు.

రోడ్లేస్తాం..సదుపాయాలు కల్పిస్తాం

- కాన్వాయి గూడెం గ్రామస్తులకు మంత్రి ఎర్రబెల్లి హామీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాన్వాయ గూడెం గ్రామానికి అవసరమైన అంతర్గత సీసీ రోడ్లు వేయిస్తామనీ, డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం చూపి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామపెద్దలకు హామీనిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఎర్రబెల్లిని పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కాన్వాయ గూడెం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిశారు. తమ గ్రామ సమస్యల్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ఆయా పనులను వెంటనే మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపనలు చేస్తామని హామీనిచ్చారు. దీంతో మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ జేఏసీ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి ముందస్తు పుట్టినరోజు వేడుకలు

ఉపాధి హామీ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టిన రోజు వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. మంత్రికి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించారు. ఉపాధి హామీ ఉద్యోగుల పేస్కేలు సవరింపుపై విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

కారణ జన్ముడు దయన్న పాట ఆవిష్కరణ

'కారణ జన్ముడు దయన్న' పాటను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తనపై అభిమానంతో రూపొందించిన పాట అద్భుతంగా ఉందన్నారు. పాట రాసిన తొర్రూర్ సంపత్, పాడిన అరుణ్ కౌండిన్య, పాట నిర్మాణ బాధ్యులు, బురహాన్‌పల్లికి చెందిన కడుదూరి రత్నాకర్‌రెడ్డిలను మంత్రి అభినందించారు.

మణిపూర్‌లో ఆగని మారణకాండ

- మరో నలుగురి మృతి
- హింసాకాండ వెనుక విదేశీ హస్తం : బీరెన్ సింగ్ కొత్త ఆరోపణలు



ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా.. ఇంకా పరిస్థితిలో మార్పు లేదు. బిష్ణుపూర్ జిల్లాలో ఆదివారం జరిగిన దాడిలో నలుగురు మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున సాయుధ దుండగులు జిల్లాలోని ఖుజుమా తాబీ గ్రామంపై కాల్పులతో విరుచుపడ్డారని పోలీసులు చెప్పారు. మే 3 నుంచి మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమయింది. వీటిల్లో ఇప్పటి వరకూ 138 మంది మరణించారు. 60 వేలకు మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయారు. రాష్ట్రంలో హింసాకాండ చెలరేగి రెండు నెలలు గడిచినా, ఇప్పటికీ పరిస్థితిని అదుపులోకి తీసుకుని రాలేని ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ కొత్త విమర్శలకు దిగారు. హింసాకాండలో విదేశీ హస్తం ఉందంటూ ఆరోపణలు ఎత్తుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అయితే ఆ క్రమానికి విఘాతం కలిగించేందుకు అక్రమార్కులు నిరంతరం ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ హింస పథకం ప్రకారమే జరుగుతుందని, ఇందులో విదేశీ శక్తుల హస్తం కూడా ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ పేర్కొన్నారు.

మణిపూర్ మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటుందని ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్ తెలిపారు. 'చైనా కూడా సమీపంలోనే ఉంది. మన సరిహద్దుల్లో దాదాపు 398 కి.మీ.లు సురక్షితంగా లేవు. మన సరిహద్దుల్లో భద్రతా బలగాలు మోహరించబడ్డాయి, అయితే ఈ మోహరింపు అంత పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయదు. ఈ మొత్తం విషయం ముందుగానే పరిష్కరించబడినట్లు అనిపిస్తుంది, కానీ దాని వెనుక కారణం ఇంకా స్పష్టంగా లేదు. దీనితో పాటు అతను దానిని పూర్తిగా ధృవీకరించలేను' అని అన్నారు.

హౌస్ సర్జన్ ఆత్మహత్య

- 'నారాయణ' మెడికల్ కళాశాలలో ఘటన


(ఫైల్)

నెల్లూరు: నారాయణ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన చైతన్య (24) నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ చేస్తోంది. మూడు నెలల కిందటే ఆమెకు వివాహమైంది. కళాశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త వేధింపులే ఆత్మహత్యకు కారణమని చైతన్య కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టాయి. నెల్లూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లోకి మాజీ సైనికులు

- కండువాకప్పి ఆహ్వానించిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహారాష్ట్రకు చెందిన పలువురు మాజీ సైనిక సంఘాల నేతలు, మాజీ సైనికులు బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. వారికి కేసీఆర్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో నాసిక్ జిల్లాకు చెందిన 'ఫౌజీ జనతా పార్టీ' కార్యదర్శి, ప్రజాదరణ కలిగిన మాజీ సైనికుడు సునిల్ బాపురావు పగారె ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, పరివర్తన చెందిన భారతదేశంతోనే గుణాత్మక మార్పు సాధ్యమని పునరుద్ఘాటించారు. సాంప్రదాయ పద్ధతుల్లో ఏడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పాలనను సమూలంగా మార్పు చేసుకుని రైతుల సంక్షేమం, అభివద్ధి, సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 'అబ్ కి బార్ కిసాన్ సర్కార్' పిలుపునందుకుని రైతు రాజ్య స్థాపన కోసం దేశ జవాన్లు ముందుకు రావడం గొప్ప పరిణామమనీ, ఇది దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాల్కసుమన్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, నాయకులు శంకరన్న దోంగ్డే, కల్వకుంట్ల వంశీధర్‌రావు తదితరులున్నారు.

ఒంటి చేత్తో ఢీ కొడతాం..

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మా పార్టీ బీజేపీకి బీ టీమ్ కాదనీ, కాంగ్రెస్‌కు సీ టీమ్ కాదనీ, ఆ రెండింటిని ఒంటిచేత్తో ఢీ కొట్టే డీ టీమ్ అని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. అవినీతి, అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని విమర్శించారు. స్కాములే తాచుపాములై దేశ వ్యాప్తంగా ఆ పార్టీని మింగేసిన చరిత్రను ప్రజలు మరచిపోలేదని గుర్తు చేశారు. భూములు, భూరికార్డుల చుట్టు సవాలక్ష చిక్కుముడులను విప్పిన ధరణిని రద్దు చేస్తామంటే తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించబోదని ఆయన హెచ్చరించారు.

రాహుల్... ఔట్ డేటెడ్ పొలిటీషియన్ :మంత్రి హరీశ్‌రావు ట్వీట్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అప్‌డేట్ తెలుసుకోని ఔట్ డేటెడ్ పొలిటీషియన్ అంటూ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అన్న రాహుల్ వ్యాఖ్యలను ట్విట్టర్ వేదికగా ఆయన తప్పుపట్టారు. కాంగ్రెస్‌ది దేశాన్ని దోచుకున్న చరిత్రనీ, అది అవినీతికి మారుపేరుగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎవరికీ బీ టీం కాదనీ, పేద ప్రజలకు ఏ టీం అని స్పష్టం చేశారు. 'పసలేని ఆరోపణలు, ఊకదంపుడు ప్రసంగాలు.. రాసిచ్చిన స్క్రిప్టుతో రాహుల్ స్కిట్' అని ఎద్దేవా చేశారు.

తోడుగా ఉంటాం : ఆస్కి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) తన ఉద్యోగులకు ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఆ సంస్థ చైర్మెన్, మాజీ కేంద్ర హోం శాఖ కార్యదర్శి పద్మనాభయ్య అన్నారు. ఆదివారంనాడిక్కడి బెల్లా విస్టా క్యాంపస్‌లో ఆస్కి ఉద్యోగుల పిల్లలకు విద్యా నగదు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికాయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాభివద్ధికి నాణ్యమైన విద్య అవసరమన్నారు. విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. క్రీడలు, ఆటపాటలు, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ, సృజనాత్మకతను వివరించారు. మొబైల్‌లు, సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగించొద్దని సూచించారు. కార్యక్రమంలో పద్మనాభయ్య సతీమణి శ్రీమతి కే సత్యవతి, వైస్ చైర్మన్ రిచర్డ్ సల్దాన్హా, శ్రీమతి సల్దాన్హా, డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిర్మల్య బాగ్చి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల అణచివేతకే ఉమ్మడి పౌరస్మృతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భిన్న జాతులు, మతాలు, సంస్కృతుల సమాహారంగా ఉన్న భారతదేశంలో ఉమ్మడి పౌరస్మృతి అవసరం లేదని ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడింది. మహిళలు, మైనార్టీల హక్కుల్ని హరించేందుకే మోడీ ప్రభుత్వం మరోసారి ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చిందని విమర్శించింది. ఈ ప్రతిపాదనను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇది భారతదేశ రాజ్యాంగానికి విరుద్ధమైనదని స్పష్టం చేసింది. దీనిపై లా కమిషన్ 2018లోనే నిర్ణయాన్ని ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ ఝాన్సీ ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

సింగరేణియులకు కొత్త వేజ్ బోర్డ్ జీతాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


సింగరేణి కాలరీస్‌లోని దాదాపు 41 వేల మంది కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు సవరించిన నూతన వేతనాలతో జీతాలు ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్) ఎన్ బలరామ్ తెలిపారు. సోమవారం వారి ఖాతాల్లో ఈ వేతనాలను జమచేస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోల్ ఇండియా కంటే ముందే సింగరేణిలో కొత్త వేజ్‌బోర్డు వేతనాలు చెల్లిస్తున్నామని విరించారు. కొత్త జీతాల అమలుతో సంస్థపై ఏడాదికి రూ.వెయ్యి కోట్లు అదనపు వ్యయం అవుతుందని తెలిపారు.

దార్శనికుడు పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అభివద్ధి, సామాజిక అంశాలపై కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ రచించిన 'దార్శనికుడు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శనివారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన రచయితను అభినందించారు.

ఆరోగ్య రంగంలో 34 వేల మందికి ఉద్యోగాలిచ్చాం... : మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్య రంగంలో 34 వేల మందికి ఉద్యోగాలిచ్చామని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆరోగ్య రంగానికి సంబంధించిన నిటి అయోగ్ ర్యాంకుల్లో రాష్ట్రాన్ని11వ స్థానం నుంచి మూడో స్థానానికి తీసుకొచ్చినట్టు తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 134 రకాల పరీక్షలు, 500 బస్తీ దవాఖానాలతో సేవలు, కళ్యాణలక్ష్మితో బాల్య వివాహాల సంఖ్య తగ్గింపు, కేసీఆర్ కిట్‌తో ఆస్పత్రుల్లో 30 శాతం నుంచి 70 శాతానికి ప్రసవాల పెంపు, వందశాతం ఆస్పత్రుల డెలివరీ చేసే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు.

వెంకటేశ్వర కాలనీ లే ఔటు బోర్డు ప్రారంభం



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లే అవుట్ బోర్డును ఆదివారం ఆ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణ, వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ చారి, జక్కిడి రెడ్డి నగర్ అధ్యక్షులు యాది రెడ్డి, గాయత్రి నగర్ ఫేస్ 3 అధ్యక్షులు రాజు గౌడ్, గాయత్రి నగర్ ఫేస్ 4 అధ్యక్షులు మనోజ్, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కొంగర మహేష్, రామ్ చందర్, శ్రీను, చందు, రామాచారి, యాదయ్య, రవి బొమ్మరాజు సలహాదారులు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'అనాథలకు ఆదుకునేందుకు ట్రస్టు కృషి'



నవతెలంగాణ-ఘట్ కేసర్

అనాథలను ఆదుకునేందుకు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఎంతో కృషి చేస్తుందని ఆ ట్రస్ట్ అధ్యక్షుడు వై.సుందర్ రావు తెలిపారు. మండల పరిధి ఎదులాబాద్ గ్రామానికి చెందిన కాసోజ్ సాయి కుమార్ 2017లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు నలుగురు కూతుర్లు, ఒక కుమారుడు, భార్య నీరజ ఉన్నారు. కుటుంబ పోషణ భారమైన నీరజకు సన్ రైజ్ చారిటబుల్ అండగా నిలిచింది. ఈ మేరకు ఆదివారం నీరజకు ట్రస్ట్ నుండి రూ.10 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అవ్వావరి సత్యం, ఆల్వా వీరారెడ్డి, దేవేందర్, శరబండ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ



- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి

నవతెలంగాణ- సంతోష్ నగర్

బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, శ్రీనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, మద్ది చైతన్య రెడ్డి, అనిల్ రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకటేష్, రామ్ గోపాల్ రెడ్డిలు ఆదివారం ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి.. ప్రత్యేక అభినందనలు తెలిపారు. తర్వాత ఘనంగా శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలోని
అవకతవకలపై విచారణ జరిపించాలి

- మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ- సంతోష్ నగర్

సైదాబాద్ మెయిన్ రోడ్డులో ఉన్న హనుమాన్ మందిరంలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే తగిన విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ హనుమాన్ మందిరానికి సంబంధించి న్యాయస్థానంలో కేసులు ఉన్న ప్పటికీ అధికారులు రోడ్డు విస్తరణకు సంబంధించిన నష్ట పరిహారం రూ.70 లక్షల చెక్కును మందిరం పూజారి రఘునాథ్ ప్రసాద్‌కు ఇవ్వడం జరిగింద న్నారు. ఈ విష యంపై స్థానికులు, దేవాదాయ శాఖ అధికారులు పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో.. ఆ చెక్కును పూజారి తిరిగి అధికారులకు ఇచ్చారని స్వర్ణలత పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి.. బాధ్యులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. అతి పురాతనమైన హనుమాన్ మందిరం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ పర్యవేక్షణలో అనుమతిని మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

'జాగృతి' ఆధ్వర్యంలో నాటిన పండ్ల మొక్కలు



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎస్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ సాయిమందిరం పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ, డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, ఎస్ఐ స్వామిలు హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన జీవనం మనుగడ ముందుకు సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి మొక్కలపై మక్కువ ఏర్పడాలని, అప్పుడే భావితరాలకు మార్గదర్శకులు అవుతామన్నారు. అనంతరం వారు జాగృతి అభ్యుదయ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, హరిత ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెరబండ రాజు వర్ధంతి



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని అంకుషాపూర్‌లో చెరబండ రాజు 41వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహా రెడ్డి హాజరై చెరబండరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చెరబండరాజు అసలు పేరు బద్దం భాస్కర్ రెడ్డి అని, దిగంబర కవులలో ఒకరిగా, విప్లవ కవిగా ఎన్నో రచనలు చేశారని, అలాంటి గొప్ప వ్యక్తి యొక్క విగ్రహం స్వగ్రామం ఏర్పాటు చేస్తుంటే.. కొంత మంది అధికార పార్టీ నాయకులు అడ్డు కోవడం విచారకరమ న్నారు. ఇలాంటి వ్యక్తుల చరిత్రలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉంద న్నారు. గతంలో పలు మార్లు స్థానికులతో కలసి చెరబండరాజు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయిం చాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలి పారు. గత నాలుగు ఏళ్ళ గా విగ్రహం ఏర్పాటు కు ప్రయ త్నం చేస్తున్నామని, అందులో భాగంగా అంకు షాపూర్ రైల్వే బ్రిడ్జి రోడ్డు చౌరస్తాలో గద్దె నిర్మిస్తుండగా.. కొంత మంది నాయకులు అడ్డుకొని గద్దెను తొలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్న లిస్టు పిట్టల శ్రీశైలం, సామాజిక కార్యకర్త చందుపట్ల జీవన్ రెడ్డి, దళిత సంఘం నాయకుడు బంటు వెంకటేష్, చెర బండరాజు కుటుంబ సభ్యులు బద్దం మల్లారెడ్డి, బద్దం వెంకటరెడ్డి, మాధవరెడ్డి, భార్గవ రెడ్డి, నాయకులు చిలక గణేష్, మేడబోయిన గణేష్ పాల్గొన్నారు.



పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

- డివిజన్ కార్యదర్శి షేక్ మహమ్మద్

నవతెలంగాణ- సంతోష్ నగర్

నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ పార్టీ ఐఎస్ సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమ్మద్ డిమాండ్ చేశారు. యాకత్పురా నియోజకవర్గం డివిజన్ పరిధిలో ఆదివారం ఈ నెల 6న ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించే ధర్నా వాల్ పోస్టర్‌ను సీపీఐ సీనియర్ నాయకులు శంకర్ నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూదాన్ భూములలో గుడిసెలు వేసుకొని ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయా లని కోరారు. ఈ నెల 6న నిర్వహించే ధర్నాలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అంజయ్య, దశరథ్ నాయక్, రాజు నాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని కుషాల్ ఫంక్షన్ హాల్లో కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ అధ్యక్షతన కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కాలనీల్లో వాటర్ లో ప్రెజర్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే ఉదయం పూట మంచినీరు రావడం వలన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటర్ వర్క్స్ అధికారులచే మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పలు సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, మహేష్ రెడ్డి, జోగు రాములు, మహిళా అధ్యక్షురాలు శ్వేతా రెడ్డి, నాయకులు విశ్వేశ్వరరావు, ఉదయ్ గౌడ్, దీప్ లాల్, మల్లెపాక యాదగిరి, యాసిన్, పాండు గౌడ్, జోగు నగేష్, ఇటికల యాదగిరి, వరుణ్ చంద్ర పాల్గొన్నారు.



వనస్థలిపురం :

ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా అధ్యక్షతన ఆదివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల నందు వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కాలనీ వాసులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని త్వరలోనే దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు దాదాపు అన్ని కాలనీల్లో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి.. నూతన ట్రాన్స్ఫార్మర్స్, కరెంట్ పోల్స్‌ను, సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రణాళికబద్ధంగా అన్ని కాలనీల్లో డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, మధు గౌడ్, వేములయ్య గౌడ్, చాపల శ్రీనివాస్, ఖైసర్, పి.వీ.రావు, ఆనంద్ రాజ్, పద్మఅ జయ్, గడాల రాజు, పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

హయత్ నగర్ :

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్‌కు సంబంధించిన పలువురు యువకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పలువురు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, రాంకోటి, శశిధర్, కన్నా జానీ, సురేష్, వినోద్, మణి, అంజి, వెంకటసాయి, శ్రీకాంత్, కిషోర్, సోమన్న, కరుణాకర్ రెడ్డి, శివ, మల్లికార్జున్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ- ఉప్పల్

చిల్కానగర్ డివిజ న్లోని శ్రీనివాస హైట్స్ సాయిరాం నగర్ కాలనీ మజ్జి గౌరమ్మ టెంపుల్ వీధిలో 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ జీహెచ్ఎంసీ ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్ నుండి ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, రామానుజం, బాణాల నారాయణరెడ్డి, బింగి శ్రీనివాస్, శ్యామ్, రాజమౌళి, కాలనీ అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వర్లు, కమలాకర్ రావు, సీత రామ చారి, మల్లారెడ్డి, వెంకటేష్, మల్లేష్, రాజు, ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.



ఆశాఢం సందర్భంగా గోరింటాకు పండగ

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట జన ప్రియ హెరామ్స్ కాలనీలో ఆషా ఢ మాసం సందర్భంగా ఆది వారం మహిళలు గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సంద ర్భంగా సంక్షేమ సంఘం నాయ కులు పవన్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జనప్రియ హెరామ్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రాంగణంలో మహిళలు..గోరింటాకును తయారు చేసుకుని ఒకరికొకరు చేతులకు పెట్టుకున్నట్లు తెలిపారు.

13వ డివిజన్ కార్పొరేటర్ భర్త దాదాగిరి



- అనుచరులతో కలిసి ఇండ్లలోకి చొరబడి దాడులు
- మేడిపల్లి పోలీసు స్టేషనులో బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ల అనిత భర్త.. బీఆర్ఎస్ పార్టీ నేత దానగళ్ల యాదగిరి తమపై దాడికి పాల్పడ్డాడని కాలనీ వాసులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...శనివారంరాత్రి సుమారు 11:30 ప్రాంతంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ఫేజ్ -2 లో నివాసం ఉంటున్న బైరుగోండ మల్లేష్ తన పని ముగించుకుని ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో కార్పొరేటర్ భర్త యాదగిరితో పాటు అనుచరులు బాలకృష్ణ, నగేష్, శశి, శివ, శంకర్, శ్రీకాంత్, దానగళ్ల వెంకటేష్‌లతో పాటు మరికొంత మంది కలిసి తాగిన మైకంలో మల్లేష్‌పై విచక్షణ రహితంగా రాళ్లతో, చేతికి ఉన్న కడియాలతో పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేశారు. అడ్డుకోవడానికి వచ్చిన అతని కొడుకు రాకేశ్, పక్కనే నివాసం ఉండే సత్తయ్య మరికొందరు కాలనీ వాసులపై కూడా దాడులకు పాల్పడ్డారు. దీంతో భయభ్రాంతులకు గురైన మల్లేష్ అన్న.. నీ కాళ్ళు మొక్కుతా కొట్టవద్దూ అంటూ వేడుకున్నా కనికరం లేకుండా నోటికి వచ్చిన బూతులు తిడుతూ దౌర్జన్యం చేశారు. దాడి చేస్తున్న సమయంలో కేకలు విన్న స్థానికులు బయటకు వచ్చి దాడికి గురైన వారిని చికిత్స కోసం స్థానిక ప్రయివేటు హాస్పిటల్ కు తరలించారు.

మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు...

తన భర్త, కుమారుడు పై దాడి చేసిన కార్పొరేటర్ భర్త దానగళ్ల యాదగిరి అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలంటూ బైరుగొండ మల్లేష్ భార్య మాధవి..కాలనీ వాసులతో కలిసి మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ కార్పొరేటర్ భర్త యాదగిరితో మాకు ప్రాణహాని ఉందని, ఇప్పటికే అనేక సార్లు మాపై బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. ఎక్కడి నుండో బతకడానికి వచ్చిన మీరు మా దగ్గర అణిగి మణిగి ఉండాలని లేదంటే మీ అంతూ చూస్తామని అనేక మార్లు హెచ్చరించాడని ఆరోపించారు. పోలీసు అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా మాకు న్యాయం చేయాలని బాధితులు మీడియాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసురి ఉప్పలయ్య, తోంట నరసమ్మ, బండా నరసింహ, మల్లా కృష్ణ, భగవంత్, ధర్మయ్య, జోగు సుధాకర్, దయ్యాల మహేష్, బడికే సోములు, కాటం స్వామి, భూపాల్, సత్తయ్య, రాఘవ చారీ, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-ఘట్కేసర్

నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని నీలిమ హాస్పిటల్ సీఈవో నీలిమ కోరారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధి రెండో వార్డులోని బస్తీ దవాఖానాలో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కొమ్ముగోని రమాదేవి మైపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డిల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఈవో నీలిమ మాట్లాడుతూ ఈ శిబిరంలో 512 మందికి వైద్యం చేసినట్లు తెలిపారు. ఇంకా ఇక్కడ వైద్యం చేయించుకున్న ప్రజలకు 50 శాతం రాయితీ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని 11 గ్రామాలు రెండు మున్సిపాలిటీలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం'



నవతెలంగాణ-బడంగ్ పేట్

గత ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 11వ రోజు గడప గడపకూ పాద యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రంగూడ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అనేక మంది కాలనీవాసులు సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. అనంతరం గుర్రంగూడలో గల్లీ గల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కాలనీ వాసులకు వివారించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవ రెడ్డి, అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, నాయకులు తర్రే మల్లేష్, పి.జగన్ మోహన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనస్థలిపురం :



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్, గౌతమి నగర్, సాహెబ్ నగర్ లో మహాజన్ సంపర్క అభియాన్ లో భాగంగా ఆదివారం నిర్వహించిన శక్తి కేంద్ర ఇంచార్జి, బూత్ అధ్యక్షుల సమావేశానికి బీజేపీ అల్పకాలిక విస్తారక్ అశోక్ కుమార్, కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రధాని మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఇంటింటికీ కరపత్రాలను పంపణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి శివ శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు జై పాల్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, చందు, కామేష్, సుధీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తా'



నవతెలంగాణ - కాప్రా

కాప్రాలోని శ్రీ సాయినగర్, వినాయక కాలనీలలోని సమస్యలను పరిష్కరిస్తానని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు హామీ ఇచ్చారు. ఆదివారం శ్రీ సాయినగర్, వినాయక కాలనీల అసోసియేషన్ సభ్యులు తమ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్‌ను కలిసి విన్నవించుకున్నారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిరాం పిల్లి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎం.నరసింహారెడ్డి, పీ.విక్రంరాజ్, వెంకటరావు, ఫ్రాన్సిస్, శేఖర్ సందీప్, నరేంద్ర, ఆసిన్, ఆసిమ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో నిర్మించే కమ్యూనిటీ హాల్ పనులకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నగర్ ప్రెసిడెంట్ శివనాయక్, సెక్రటరీ అజీమ్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ అశోక్, ట్రెజరర్ కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శరత్, చంద్రశేఖర్,వెంకటేష్, శ్రీను వైట్ల, ఈశ్వర రెడ్డి, కాలనీ సభ్యులు, డాక్టర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఉదయ రమణ, మహేష్ పంతులు ఇతర కాలనీ సభ్యులు, డీసీ కాలనీ జితేందర్, గుర్గు నేపాల్, బీఆర్ఎస్ నాయకులు బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, దానిజయ్ గౌడ్, గణేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలోనే..



- ప్రాణం ఉన్నంత వరకూ ప్రజాసేవ చేస్తూనే ఉంటా..
- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ- జవహర్‌నగర్

దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణలోనే జరుగుతుందని..నా ప్రాణం ఉన్నంత వరకూ ప్రజా సేవ చేస్తూనే ఉంటానని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని 1, 18, 2, 3, 4, 21, 8, 7, 6, 26 డివిజన్లలో రూ. 8 కోట్ల 10లక్షలతో ప్రగతి పనులకు ఆదివారం మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 27ఏండ్లలో సాధించిన ప్రగతి.. తెలంగాణ రాష్ట్రం ఒక్క సంవత్సరంలోనే సాధించిందని, తొమ్మిదేండ్లతో అభివృద్ధి, సంక్షేమం, ఐటీ, వ్యవసాయం, పరిశ్రమ రంగాల్లో తిరులేని శక్తిగా ఎదిగిందని కొనియాడారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణనే అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లో అత్యధికంగా నిరుపేదలు నివసిస్తున్నారని, వారికోసం ఎంత చేసినా తక్కువేనని, పదవీలో ఉన్నా లేకున్నా సేవ చేస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు. కార్పొటర్లందరూ సైనికుల్లా పనిచేస్తూ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు ఏకే మురుగేష్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, మెట్టు ఆశాకుమారి, మేక లలితాయాదవ్, సతీష్ కుమార్, పానుగంటి బాబు, ప్రేమలచ శ్రీనివాస్, గొడుగు వేణు, శాంతికోటేష్ గౌడ్, యువరాజ్, సుబ్రమణ్యం, శివాజీ, బల్లి రోజా శ్రీనివాస్, నిహారికగౌడ్, నాగరాణి వెంకటేష్ గౌడ్, లావణ్య సతీష్ గౌడ్, పల్లపు రవి, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ మహేష్, మెట్టు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న బాల్రాజ్, ఉపాధ్యాక్షుడు చందర్, సుధాకరాచారి, కొమ్మురాజుల వెంకటేష్, కృష్ణయాదవ్, సవితాగౌడ్, వసంత, శ్రీలత, రజిత, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాం



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ కంటోన్మెంట్

నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించినట్లు రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో మోండా డివిజన్‌లో ఆదివారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారేడ్ పల్లిలో 26.90 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, మనోహర్ థియేటర్ వద్ద 11.70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు, మారుతి వీధిలో 39 లక్షల రూపాయలతో స్టామ్ వాటర్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు వెనుకాడబోదని చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం కావని, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకు రావాలని హితవు పలికారు. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వంతో పోటీ పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, డీసీ ముకుంద రెడ్డి, కార్పొరేటర్ దీపిక, మాజీ కార్పొరేటర్లు ఆకుల రూప, లాస్య నందిత, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ ఫిజియం ప్రభు, నాయకులు నాగులు, రాములు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ :

ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రభుత్వం ఆషాడ బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుందని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఓల్డ్ బోయిగూడలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. ముందుగా బోనానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ 22న గోల్కొండ బోనాలు ప్రారంభం అయ్యాయని, ఈ నెల 9 న సికింద్రాబాద్, 16 న ఓల్డ్ సిటీ బోనాల పండుగ జరుగుతాయని చెప్పారు. లక్షలాదిగా వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సికింద్రాబాద్ బోనాల తర్వాత నిర్వహించే రంగం, ఫలహారం



బండ్ల ఊరేగింపునకు కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా నగరంలో 8 ప్రాంతాలలో త్రీడి మ్యాపింగ్, 144 ప్రాంతాలలో కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించేందుకు 15 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, బోనాలకు వారం రోజుల ముందు వాటిని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, నాయకులు తలసాని ధర్మేందర్ యాదవ్, తలసాని స్కైలాబ్ యాదవ్, వెంకటేష్ రాజు, ఆనంద్ పాటిల్, శ్రీహరి, మహంకాళి ఆలయ చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'కాకగూడ సమస్యల పరిష్కారానికి కృషి'



నవతెలంగాణ - కంటోన్మెంట్

కాకగూడ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నారు. కంటోన్మెంట్ 5వ వార్డులోని కాకగూడలో 15వ బస్తీ నిద్ర కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన ముందుకు తీసుకొచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని బాగు చేయాలని, పిల్లల కోసం ఆట స్థలం కేటాయించాలని, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్య గురించి, కళ్యాణ లక్ష్మి చెక్కుల అమలు విషయం ఇలా పలు సమస్యలను ఆయనకు వివరించారు. స్పందించిన ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయం ఎమ్మెల్యేకు ఫోన్ చేసి ఓ మహిళ ఎదుర్కొంటున్న సమస్య గురించి తెలియజేసారు. దానికి ఆ ఎమ్మెల్యే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ బోర్డుకి ఎన్నికలు లేకపోవడం వలన సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. మూడేళ్లుగా ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నందున కంటోన్మెంట్‌లో ప్రజా పాలన జరగడం లేదని.. బోర్డ్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, రవి, సత్యనారాయణ, సురేందర్, టింకు, మోహన్, అరవింద్, శశిధర్, శ్రీకాంత్, బంటి, మోని, రఘు, సాయి ౦ పాల్గొన్నారు.

దేవి మెస్‌లో చెలరేగిన మంటలు





నవతెలంగాణ- కంటోన్మెంట్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రెజిమెంటల్ బజార్‌లోని దేవి మెస్ లో ఆదివారం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవి మెస్ లోని వంట గదిలో ఒక్కసారిగా మంటలు అంటుకొని దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. వంట చేస్తుండగా మూకుడిపై నూనె నిప్పులపై పడి మంటలు చెలరేగాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. వంట గదిలో నుండి ఒక సరిగా మంటలు వచ్చి దట్టంగా పొగలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని తెలిపారు. సరైన అగ్నిమాపక ప్రమాణాలు పాటించకపోవడం మూలంగానే ఘటన జరిగిందని అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెజిమెంటల్ బజార్లో ఉన్న అనేక హెూటల్స్, లాడ్జిల పరిస్థితి ఇలాగే ఉందని స్థానికులు తెలిపారు. అనేక పర్యాయాలు చెప్పినా యాజమానులు పట్టించుకోవడం లేదని అధికారులు చెప్పారు. త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇలాంటి హెూటల్స్, లాడ్జిలు, మెస్ లపై చర్యలు తీసుకుంటామని అగ్నిమాపక అధికారులు తెలిపారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి



- సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్

నవతెలంగాణ - బేగంపేట్

తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక సీఐటీయూ, టీవైఎఫ్ఐ, ఏఐడీడబ్ల్యూ, కేవీపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నేడు జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అడ్డగుట్టలో కార్మికులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూంలు ఇస్తామని హామీ ఇచ్చి పదేండ్లు కావస్తున్నా.. నగరంలోని పేదలకీ ఇప్పటివరకు డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించకపోవడం దర్మార్గమని అన్నారు. నగరంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోవటం లేదని చెప్పారు. పేదలు తల దాచుకోవడానికి గతంలో మహీంద్రాహిల్స్ లోని ప్రభుత్వ స్థలంలో గుడసెలు వేసుకుంటే పోలీసులతో గుడిసెలు తొలగించి కేసులు పెట్టడం సిగ్గు చెట్టాన్నారు. రాష్ట్రంలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఒక న్యాయం, అధికార పార్టీలో ఉన్న నాయకులు, కబ్జాదారులు కబ్జా చేస్తే ఒక న్యాయమా అని ప్రశ్నించారు. గతంలో అందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుండా ఓట్లు అడగమని సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్పుడు ఏవిధంగా అడుగుతారని అన్నారు.

ఇండ్లు కావాలని లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే గత తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చింది ముష్టి ఐదు వేల ఇండ్లు మాత్రమే అని మండిపడ్డారు. నగరంలో ఇప్పటివరకు 65వేల ఇండ్లు నిర్మాణం పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా వాటిని కేటాయించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇప్పటికైనా నగరంలోని అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవో 58 ప్రకారం ధరఖాస్తుదారులందరికీ ఇల్లు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలందరినీ సమీకరించి ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, మల్లేష్, బీసీడబ్ల్యూ నాయకులు రామకృష్ణ, బుచ్చనాయక్, మన్యం నాయక్, లక్ష్మి, విజయ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు వద్దు.. కల్యాణ మండపాన్ని నిర్మించండి

- ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి



నవతెలంగాణ - కాప్రా

కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న ఆలయ స్థలంలో పెట్రోల్ బంక్ నిర్మించాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని అక్కడ కళ్యాణ మండపాన్ని నిర్మించాలని కోరుతూ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయం ఎదురుగా ఉన్న ఈ స్థలంలో దసరా ఉత్సవాలతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ స్థలాన్ని వ్యాపార పరంగా నిధులు సమకూర్చుకునేందుకు ఉపయోగించుకోవాలనుకుంటే.. పార్కింగ్ సౌకర్యం కల్పించి పై భాగంలో కళ్యాణ మండపాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మిగడ్డలో 57వ వారం జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ - కాప్రా

విశ్వవిజ్ఞాని భారతరత్న రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగాన్ని అందరూ చదవాలని, అందులోని మన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నిరంతరం జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం కాప్రా సర్కిల్ జమ్మిగడ్డలో నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేఆర్ కాలనీ ఆలయ చైర్మన్ చంద్రం, శివ సాయి నగర్ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ మనువాద శక్తులు భారత రాజ్యాంగాన్ని అణచివేసే ధోరణితో వ్యవహరిస్తున్న తీరును తిప్పి కొట్టాలని, మొన్న ఉత్తరప్రదేశ్ లో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పై దుండగుల జరిపిన కాల్పులను ఖండిస్తూ ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారిపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కాలనీ అధ్యక్షుడు రహీం, సభ్యులు దయానంద్, రవి నాయక్, నాగేష్, నరేందర్ రావు, సత్యనారాయణ చారి, చందు, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

'శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా'



నవతెలంగాణ - కాప్రా

శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ అన్నారు. ఆదివారం కాలనీ అసోసియేషన్ నాయకులతో కలిసి కాలనీ రోడ్లను, డ్రయినేజీ, విద్యుత్ సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తగు చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి కాలనీ అధ్యక్షుడు చంద్రమౌళీశ్వర రావు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ట్రెజర్ శంకరరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు క్రిష్ణన్, కల్పన క్రిష్టా రెడ్డి, సుభాష్ రెడ్డి, ఇంద్రా రెడ్డి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- నేరేడ్ మెట్

నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముత్తుట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ సౌజన్యంతో ఆదివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ గుడి కానాజీ గూడ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో షుగరు, బీపీ, లివర్, కిడ్నీ, గుండెకు సంబంధించిన వ్యాధులను వైద్యులు పరీక్షించారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్, నిరంజన్, శివశంకర్, సాయి కుమార్, ప్రభాకర్, నందకుమార్, సుధీర్, సత్య ప్రవీణ్, బాల్ పీర్, రేవంత్, వేణు, నరేష్, శ్రీనివాస్, సంతోష్, ఆశ రాణి, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

మధుర చారిటబుల్ ట్రస్ట్ కిమ్స్ హాస్పిటల్, కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో చెర్లపల్లి ఆక్స్ఫర్డ్ హైస్కూల్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏండ్లుగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో అనేక రకాల ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మెగా క్యాంప్ లో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, అప్తమాలజీ విభాగాలకు చెందిన వైద్యులు డివిజన్ లోని ప్రజలకు వైద్యం అందించినట్లు తెలిపారు. మా ఈ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టుమిషన్లు, అల్లికలు, ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమానాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చర్లపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గడ్డం యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ముస్తాక్ అహ్మద్, దర్శనం లక్ష్మయ్య, కొడంగల్ వెంకటేష్, మంచాల లక్ష్మయ్య, కడియాల నరసింహ, గడ్డం రమేష్, బి.ప్రేమ్ కుమార్, బి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'అందరి సహకారంతోనే లక్ష్మీనగర్ కాలనీ అభివృద్ధి'



నవతెలంగాణ - నేరేడ్ మెట్

అందరి సహకారంతోనే లక్ష్మీ నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధి జరుగుతుందని కాలనీ అధ్యక్షుడు బి.నాగేశ్వర్ రావు తెలిపారు. ఆదివారం అల్వాల్ పట్టణ పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఆయన అధ్యక్షతన కాలనీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రావు కార్యదర్శి నివేదిక సమర్పించగా, ట్రెజరర్ నారాయణ ఆర్థిక నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో కాలనీ అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. కాలనీలో వర్షం నీరు పోవడానికి డ్రైనేజీ సిస్టమ్ ను ఏర్పాటు చేసుకుందామని చెప్పారు. వాటర్ లైన్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాసరెడ్డిలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 134 డివిజన్ లో ఈ కాలనీ ఆదర్శంగా తయారు చేసుకోవాలని తీర్మానించారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించారు.

కీసర సీఐ వెంకటయ్యకు సన్మానం



నవతెలంగాణ - మేడ్చల్ కలెక్టరేట్

కీసర పోలీస్ స్టేషన్ లో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్యను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బి.మల్లేష్ యాదవ్‌లు ఆదివారం మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు పోలీస్ లకు సహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



- కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్

నవతెలంగాణ- నేరేడ్ మెట్

ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ అన్నారు. గీతా నగర్ కాలనీ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా శ్రమదానం చేసి పార్కు చుట్టూ ఉన్న చెత్తను తొలగించి...ఇంకుడు గుంతని ఉపయోగకరంగా మార్చడం అభినందనీయమన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కేంద్రమే రాష్ట్రానికి నిధులు ఇచ్చిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిలో కూడా అవినీతి చేసిందని ఆరోపించారు. అనంతరం ఆమె సుధా నగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత కేంద్ర పథకాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, కేరళ విస్తారక్ జిజు విజయన్, కాలనీ ప్రెసిడెంట్ పవన్ కుమార్, చక్రధర్ రావు, పవన్, నవనీత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గృహిణి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుజ్జాల భద్రాచలం భార్య సునీతతో కలిసి జగద్గిరిగుట్ట సమీపంలోని పాపిరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. భద్రాచలం ప్రైవేట్ సంస్థలో మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 1న శనివారం ఉదయం 11 గంటలకు ఇంటి నుండి వెళ్లిన సునీత సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో పాటు ఫోన్ చేసిన కూడా స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులు పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోయింది. ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణ బాబు ,వినయ్, అనే వ్యక్తులపై తనకు అనుమానం ఉందని భర్త భద్రాచలం ఫిర్యాదులో పేర్కొన్నారు.

రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన

- కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి నందగిరి సతీష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జనసేన పార్టీని ప్రజలకి మరింత చేరువ చేసే విధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో "జనసేన బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని అపురూప కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే రాబోయే రోజులలో పార్టీకి మరింత బలం చేకూరి ఎన్నికలలో సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి



- సీఐటీయూ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఇండ్లు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నను జయప్రదం చేయాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండలం కార్యదర్శి కీలకని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక సీఐటీయూ, డివైఎఫ్ఐ, ఐద్వా , కేవీపీఎస్ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి పేదలకు ఇండ్ల స్థలాలు, రెండు పడకల గదులు ఇండ్లు ఇవ్వాలని స్థానిక సమస్యలపై సర్వేలు, మండల కేంద్రాల వద్ద ధర్నాలు పెద్ద ఎత్తున జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందించకుండా మొండిగా వ్యవహరిస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నేడు కలెక్టరేట్ల ముందు ధర్నాలకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు (జులై 3న) ఉదయం 10 గంటలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున తెలంగాణ ప్రజాసంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాలో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పోతాయిపల్లి కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా చింతల బల్వంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పండాల కిరణ్ గౌడ్



నవతెలంగాణ-శామీర్‌పేట

అందరూ సమన్వయంతో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి కార్యకర్తలు, నాయకులకు సూచించారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి 15 వ వార్డులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతల బల్వంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతల వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పండాల కిరణ్ గౌడ్, కార్యదర్శిగా జలగం నాగేష్, కోశాధికారిగా బొల్లబోయిన నర్సింహా యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చింతల మనోహర్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులుగా బొల్లబోయిన రాజు యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జలగం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీరాల యాదగిరి, గూడూరు మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తీగుళ్ల మురళి గౌడ్, కోశాధికారి నర్సింహారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నానిగళ్ళ హరిగోపాల్, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన రామచందర్ యాదవ్, మోత్కుల మల్లేష్ యాదవ్, చింతల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ ప్రతినిధుల సమావేశం మూసాపేట్ దేవి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రేటర్ అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్ కుమార్, హైకోర్టు సీనియర్ న్యాయవాది బాలత్రిపుర సుందరి, బుద్ధిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం ప్రభాకర్, ప్రముఖ అంబేద్కరైట్ బి.యస్ రత్నలు హాజరై అంబేద్కర్ చేసిన సేవల గురించి కొనియాడారు. 2532 వ గురు పూర్ణిమ, ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం సందర్భంగా, గౌతమ బుద్ధినికి, అంబేద్కర్, జ్యోతిరావు పూలేకి, సావిత్రి భాయ్ పూలే, రమబాయ్ అంబేద్కర్, సాహుమహారాజ్‌కి పూలతో బుద్ధావందనంతో నివాళులు అర్పించారు. అంబేద్కర్ మన కోసం, తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. వారు చూపిన బాటలో యువత నడవాలని పే బ్యాక్ టూ సొసైటీలో భాగంగా ఉద్యోగస్తులు పాల్గొనాలని, అంబేద్కర్ యువజన సభ్యులు బడుగు బలహీనవర్గాలకు సేవా చేయాలనీ వక్తలు కొనియాడారు. అనంతరం ఇటీవల మరణించిన దళిత నాయకులు కంటోన్మెంట్ ఏమ్మెల్యే సాయన్న, గిడ్డంగుల శాఖ చైర్మెన్ సాయిచంద్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. విద్యాసాగర్ చిత్ర పటాలకు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు కర్క పెంటయ్య, అంబేద్కర్ యువజన సంగమ్ రాష్ట్ర అధ్యక్షులు కే.వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, అంబేద్కర్ టీవీ ఛానల్ డైరెక్టర్ మృత్యుంజయ, ప్రమోద్, అప్పలరాజు, కర్క తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటిని 34 మందితో నియమించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మేడ్చల్

జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పూడూరు 1995-96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అలంకృత రిసార్ట్స్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మనిషి జీవితంలో బాల్య దశ ఉన్నతమైనదని ఆ దశ దాటిన తర్వాత బాధ్యతలతో పాటు బంధుత్వాలు ఏర్పడతాయని అన్నారు. దాదాపు 27సం॥ తర్వాత తోటి స్నేహితులను కలుసుకోవడం సంతోషంగా ఉందని ఇక్కడ చదివిన మా స్నేహితులు వివిధ దేశాలలో ఉండి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు మల్లారెడ్డి, నర్సింహచారిలను ఘనంగా సన్మానించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, నర్సింహ చారి, పూర్వ విద్యార్థులు మల్లెల కృష్ణ యాదవ్, సుదర్శన్, తోకల శ్రీనివాస్, వెంకటేష్, సక్రు నాయక్, బాలమణి, రజిత, జ్యోతి, హేమలత, వీరమని సుజాత, పాల్గొన్నారు.

వికలాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి



- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు జింగిటి మల్లేష్ డిమాండ్
- ఈనెల 10న ఢిల్లీ జంతర్మంతర్ వద్ద ధర్నా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల పట్ల వివక్ష చూపకుండా అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక)మేడ్చల్ అధ్యక్షులు జంగిటి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట జగదంబ మార్కెట్ సెంటర్లో ఈనెల 10న నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ జంతర్మంతర్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సభ్యులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ప్రతి కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డులు, పదివేలు పెన్షన్ పెంచాలని, వికలాంగులకు అన్నిటిలో రిజర్వేషన్‌లతో పాటు ఉద్యోగాలు కల్పిస్తూ 100% సబ్సిడీతో పాటు పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. దీంతోపాటు వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, వికలాంగుడు ఉన్న ఇంటి కరెంట్ బిల్లు 250 యూనిట్ల వరకు ఉచితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాలతో సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యన్‌పీఆర్‌డి సభ్యులు టి.అంజూరాణి, కె.ఆదర్శ్, కే.అనంతరెడ్డి, రాజ్, సందీప్, శ్రీనివాస్ ,నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి : ఆర్టీసీ ఎండీ సజ్జనార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్షత్రియ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. సోమ వంశీయ సహస్రార్జున క్షత్రియ(ఖత్రి/పట్కరి) ప్రాంతీయ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ ఐపీఎస్ ఐజీపీ రిటైర్డ్ అధ్యక్షతన సికింద్రాబాద్‌లోని జీడిమెట్లలోని ఎస్ఎస్‌కే సమాజ్ కమ్యూనిటీ హాల్‌లో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యం, కృషి ఉంటే ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. క్షత్రియ ప్రాంతీయ సమాజ్ అధ్యక్షులు, ఆర్టీసీ సీవోవో డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమాజ్ సలహాదారులు, అఖిల భారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు విశ్వనాథ్ బాలకిషన్, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, అల్జాపూర్ శ్రీనివాస్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంకు విష్ణు, కార్యక్రమ కన్వీనర్ సిరిగిరి రాంకిషన్ రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ అశోక్, పుజారి రాజేశ్వర్, మామిడి పెంటూసా, గుజరాతి రాజేశ్వర్,దినేష్ వైద్య రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి ఖాండేశ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన లెటర్ హెడ్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ రాజీవ్ గృహకల్పనకు చెందిన గౌడ సంఘం నూతన లెటర్ హెడ్ ను ఆదివారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడు తూ గౌడ సంఘానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరపున వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలను అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, ముందడుగు వేయాలని సూచించారు. త్వరలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామన్నారు. అందరూ ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాల న్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిన్య మహాముని గౌడ్ సంఘం అధ్యక్షుడు ఎంఎస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు వెంకట రమణ గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాఖంబారుడిగా దర్శనం ఇచ్చిన ఎల్లంపేట్ మరకత శివలింగం



నవతెలంగాణ- మేడ్చల్

ఆషాడ మాసం సందర్భంగా మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలోని పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామి శివాలయంలో మరకత శివలింగంకు ప్రతేక పూజలు నిర్వహించి, శాఖంబారుడిగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పలువురు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట్ సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ గోపా గణేష్, మాజీ సర్పంచ్ రేణుకా దేవి జగన్ గౌడ్, వార్డు సభ్యులు మమత మల్లేష్, గ్రామస్తులు రోజ, మంగమ్మ పుష్ప, రజిత, పురోహితులు ప్రవీణ్ ఉన్నారు.

గురు పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొనాలి

వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గురుపౌర్ణమి సందర్భంగా గురువులను గౌరవించి వారి ఆశీర్వాదాలు తీసుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రాంగణంలో కొలువైన శ్రీ షిరిడి సాయినాధుని మందిరంలో, 26వ వార్షికోత్సవం, గురు పౌర్ణమి సందర్భంగ జరుగుతున్న, సాయినాధుని అభిషేక కార్యక్రమంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు సాయినాథ మందిరంలో జరిగే గురు పౌర్ణమి ఉత్సవాల్లో భక్తులు అందరూ పాల్గొని సాయినాధునికి సేవ చేసుకోవాల్సిం దిగా కోరారు. అదేవిధంగా గురు పౌర్ణమి సందర్భంగా మన యొక్క గురువులను గౌరవించుకొని వారి ఆశీర్వాదాలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకనంద్ స్వామి వారికి కేజి బంగారం నిమిత్తం నగదు కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో నేడు గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నటుగా ఆలయ చైర్మెన్ ధాత్రిక సింహం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమిని పురస్కరించుకుని క్షీరాభిషేకము, పుష్పాభిషేకము, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాలు, భజన కార్యక్రమలతో పాటు ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుతుందని తెలిపారు. సాయంత్రం పల్లకి సేవా ఉంటుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్ నియామకం



నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గువ్వ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం రవి ముదిరాజు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని కోరారు.

మహాజన్ సంపర్క్ అభియాన్ సభకు తరలిన బీజేపీ ఓబీసీ మోర్చా నేతలు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభకు హిమాయ త్‌నగర్ డివిజన్ నుంచి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, సీనియర్ నాయకురాలు విజయ తులసి, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతిరెడ్డి, లక్ష్మణ్‌రావు, పలువురు బీజేపీ నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమన్నారు.

యాదాద్రికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కిలో బంగారం విరాళం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం కిలో బంగారం మొక్కుబడిని మంత్రి మల్లారెడ్డి ,మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి చెల్లించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆలయంకు వెళ్లారు. కిలో బంగారం విలువచేసే నగదును ఆలయ అధికారులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అందించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజలకు సేవ చేయడంలో ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని ట్రస్ట్ అధినేత ప్రేమ్ కుమార్ వెల్లడించారు. మూసాపేట్ వార్డు కార్యాలయంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ కుండా దేవయ్య పటేల్, రాష్ట్ర కార్యదర్శి తేల్ల హరికృష్ణ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 9 డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి స్వచ్ఛందంగా తమ సంస్థ ద్వారా ఆపరేషన్ సైతం చేయిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు 300 మందికి పైగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో తమతోపాటు ముందుండి నడుస్తున్న వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుండ దేవయ్య పటేల్, హరికృష్ణ పటేల్, బాశెట్టి నర్సింగ రావు, మూసాపేట డివిజన్ కార్పొరేటర్ మహేందర్, మూసాపేట్ కోఆర్డినేటర్ సప్పిడి వెంకటేష్, మేడ్చల్ జిల్లా సెక్రెటరీ తూము శైలేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదలకు కృషి : ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం నుంచి త్వరగా విడుదల చేయించేందుకు కృషి చేస్తానని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) తెలిపారు. ఈ మేరకు పెన్షన్ పేమెంట్ యూనిట్ అధ్యక్షుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగుల పెండింగ్ బిల్లుల జాబితాను ముజీబ్‌కు అందజేశారు. త్వరలోనే రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి బిల్లులు పాస్ అయ్యే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ముజీబ్ వారికి హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.వరద రాజులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు హామీని అమలు చేయాలి

- సీఐటీయూ 4వ మహాసభలో హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యాటాల సోమన్న



నవతెలంగాణ-ధూల్ పేట్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని సీఐటీయూ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యాటాల సోమన్న డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు కె.చెన్నయ్య అధ్యక్షతన ఆల్ హమాలీ ఫెడరేషన్ సీఐటీయూ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో ఐఎస్ సదన్‌లో నిర్వహించిన 4వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమది అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వమని చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరణలో కార్మికుల పక్షాన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. హమాలీ కార్మికులతో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి తొమ్మిదేండ్లు గడచినా అమలు కాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆహార పదార్థాల సరఫరా లోడింగ్, అన్ లోడింగ్ చేస్తున్న ఐదు లక్షల మంది హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, తీర్మానాలు చేశారు. త్వరలో కార్మికశాఖ మంత్రి, లేబర్ కమిషనర్‌ను కలవాలని ప్రతినిధులు నిర్ణయించారు. పాతబస్తీ గోషామహల్‌లోని మహారాజ్ గంజ్, మహబూబ్ గంజ్, మక్తర్‌గంజ్, కిషన్ గంజ్, మలక్ పేట్, గుడిమల్కాపూర్ మార్కెట్లో పనిచేసే హమాలీ కార్మికుల ప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా ఈ సభలో సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు.

నూతన కమిటీ..

ఈ సభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హమాలీ ఫెడరేషన్ సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్షులుగా పి.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.రాములు, కోశాధికారిగా మలక్‌పేట జి.నరసింహ, ఆర్గనైజ్ సెక్రెటరీగా పి.కురుమయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్.సాయిలు, జి.చిన్న బాలప్ప, సహాయ కార్యదర్శులుగా జి.నరసింహ, ఎం.శంకర్, గౌరవ అధ్యక్షులు ఎం.శ్రవణ్ కుమార్, 17 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు..

సిటీ కాలేజ్ తాటి మైసమ్మ బోనాల జాతర



నవతెలంగాణ-సిటీబ్యూరో

సిటీ కాలేజ్ శ్రీ లక్ష్మి జగన్నాథ్ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో చారుమహల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న బోనాల జాతరకి ముఖ్యతిథిగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాటి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీనివాస్‌ను రజక సంఘం నాయకులు శాలువాతో సత్కరించి రజక సంఘం మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చారుమహల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న బోనాల జాతరకి ముఖ్యతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు రోగాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని నిజాం కాలం నుండి ఆషాఢమాసంలో బోనాల జాతర జరుపుకుంటున్న సంస్కృతిని మనం కొనసాగిస్తున్నాం అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి బోనాల జాతరను సంతోషంగా జరుపుకోవడం తెలంగాణలో అనాదిగా వస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత బోనాల పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది బోనాలకు రూ.15 కోట్ల నిధులు కేటాయించిన కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమ సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ పేరు ప్రస్తావించకుండా ఏ సభ జరగలేదు. సీఎం కేసీఆర్ రజకుల కోసం ప్రతి సంస్థలో వృత్తిపరంగా ప్రయివేట్ వ్యక్తులకు కాకుండా రజకులకే అవకాశం ఇవ్వాలనే కొత్త జీవో నిన్ననే తీసుకొచ్చారన్నారు. తెలంగాణ రజకులకు అన్ని రంగాల్లో సమానంగా అవకాశాలు లభిస్తున్నాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసి అన్ని విధాలుగా అండగా ఉంటున్న బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. మనందరం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి బంగారు తెలంగాణ సాధించాలన్నారు.

మాజీ ముఖ్యమంత్రికి సన్మానం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

అంతర్జాతీయ దక్షథంతో మోడీ జాతీయ వాదం కలిగి ఉన్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.భాస్కర్ రావు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో సేవా పోస్టర్‌ను పాతబస్తీ దారుల షిఫా రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రముఖ పౌరులతో సంపర్క్ సే సమర్థన్‌ను కొనసాగిస్తుదన్నారు. మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సయ్యద్ అన్వరుల్ హుదా, అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రిటైర్డ్ డాక్టర్ మహమ్మద్ ఇలియాస్ రిజ్వీ, రాజకీయవేత్త, సినీ నటి మాధవి లత లకు పార్టీతో సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పౌరులతో సంపర్క్ సే సమర్థన్‌ను కొనసాగిస్తూ మాజీ ఎంపీని కలవడం సంతోషంగా ఉందని రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ అన్నారు. వాస్తవానికి భారతదేశం కోసం మాట్లాడే" ప్రామాణికమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జె.మధుసూధన్, రెహాన్ హైదర్, సుజిత్ ఠాకూర్, ఇతర సీనియర్ నాయకులు మహాజన్ సంపర్క్ అభియాన్‌లో చేరారు.

ప్రత్యేక జీవో తీసుకురావడం హర్షనీయం

నవతెలంగాణ-అడిక్‌మెట్



గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీల్లో చేరిన వేలాది మంది విద్యార్థుల విద్యాసంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు చొరవ చూపించి ప్రత్యేక జీవో తీసుకొచ్చి ఇతర యూనివర్సిటీలు, ఇతర కాలేజీల్లో చేర్పించి విద్యాసంవత్సరం కొనసాగేలా చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముందుకు రావడం హర్షణీయమని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఆదివారం మంత్రి కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఎంసెట్ కౌన్సింగ్ పూర్తికాముందే వేలమంది విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారం రోజుల్లో బదిలీ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.

బ్రోచర్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న నేషనల్ సెమినార్ బ్రోచర్స్‌ను ఓయూ పరిపాలన భవనంలో ఓయూ వీసీ ప్రొ. రవీందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు అఫ్ స్టడీస్, నేషనల్ సెమినార్ కన్వీనర్ ప్రొ.అరుణజ్యోతి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగధిపతి, సెమినార్ కో-కన్వీనర్ ప్రొ.బాలబ్రహ్మ చారి, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

పఠనా సామర్థ్యం పెంచేలా..

- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవం అమలు
- పాల్గొంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు
- 31వరకు కొనసాగనున్న కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

బడి పిల్లల చదువులపై కరోనా తీవ్ర ప్రభావం చూపింది. కరోనా కాలంలో విద్యార్థులు చాలా రోజులు పాఠశాలలకు దూరం కావడం, ఆన్‌లైన్ క్లాసుల వల్ల వారిలో పఠనా సామర్థ్యం దెబ్బతిన్నది. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అక్షరాలు కూడా చదవలేని పరిస్థితి నెలకొందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండేండ్లుగా విద్యాశాఖ విద్యార్థులతో పుస్తకాలు చదివించి, పఠనంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తోంది. గత విద్యాసంవత్సంలో వంద రోజుల పాటు అమలు చేసిన 'రీడ్' కార్యక్రమం మాదిరిగానే ఈసారి పఠనోత్సవం (విద్యార్థులు ధారాళంగా చదవడం, చదవడం అలవాటుగా చేసుకోవడం, చదువుతో ఆనందం పొందడం, స్వతంత్ర పాఠకులుగా ఎదగడమే ప్రధాన లక్ష్యం..) కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. వారం రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల వ్యాప్తంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈనెల 31వరకు ఈ పఠనోత్సవం కొనసాగనుంది. ప్రాథమిక స్థాయి నుంచి పదవ తరగతి విద్యార్థులందరికీ ఈ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుంది. హైదరాబాద్ జిల్లాలో 691 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా.. 1,14,607 విద్యనభ్యసిస్తున్నారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 505 ప్రభుత్వ పాఠశాలలుండగా.. సుమారు 98వేలకుపైగా విద్యార్థులు చదువుతున్నారు.



పఠనోత్సవం నిర్వహణ ఇలా..

ప్రతి తరగతికీ రోజూ పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్‌ను కేటాయించాలి. పిల్లలు పఠన కార్యక్రమంలో పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులతో పాటు గ్రంథాలయ పుస్తకాలను చదివించాలి. రోజూ విధిగా తాము బోధించే పాఠాన్ని పది నిమిషాలు పాటు చదివించాలి. పాఠ్యాంశాన్ని మొదట మాడల్ రీడింగ్ చేయించాలి. తర్వాత పిల్లలతో వ్యక్తిగతంగా బహ్యపఠనం చేయించాలి. చార్టులపై లేదా నల్లబలపై పదాలను రాసి ప్రదర్శించాలి. గ్రంథాలయ పీరియడ్‌లో ప్రతిరోజూ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించాలి. మూడు రోజులు మాతృభాషలో మిగతా మూడు రోజులు ఆంగ్లభాషలోని కథల పుస్తకాలు చదివించాలి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు.. పిల్లల అభిరుచి ప్రకారంగా వారి స్థాయికి అనుగుణమైన పుస్తకాలను ఎంపిక చేసుకుని చదివేలా ప్రోత్సహించాలి. తరగతుల వారీగా చేపట్టే ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో విద్యాశాఖ ఆదేశాల మేరకు రీడింగ్ క్యాంపెయిన్ విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. అంతేగాక ఈ కార్యక్రమాన్ని ఏడాదంతా కొనసాగించాలని పలువురు హెచ్‌ఎంలు సూచిస్తున్నారు.

పఠనా సామర్థ్యం పెంచేందుకే..

విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెంచేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో రీడింగ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వారం రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి.

ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

గ్రంథాలయ కమిటీల ఏర్పాటు..

ప్రాథమిక పాఠశాలల్లో అయిదుగురు విద్యార్థులతో గ్రంథాలయ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఒక్కో తరగతికి గ్రంథాలయ కమిటీని నియమించాలి. పిల్లల్లో పోటీతత్వం అలవడేలా ప్రతి శనివారం పఠన పోటీలు నిర్వహించాలి. అన్ని పాఠశాలల్లో జులై 10 నుంచి 15వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించాలి. విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించాలి. 15న తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.

ఉచిత వైద్య సేవలందిస్తున్న డాక్టర్లకు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఎనిమిదేండ్లుగా ప్రతినెలా మొదటి ఆదివారం బీపీ, షుగర్ పేషెంట్లకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. 81వ మెడికల్ క్యాంపులో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.మురళి మనోహర్ రాజు, డాక్టర్ గగులోతు నాగు, డాక్టర్ ఆర్. రవిశంకర్ లను సన్మానించారు. సమాజ సేవకులు రాజీవ్, ఐద్వా నగర కార్యదర్శి నాగలక్ష్మి, శ్రామిక మహిళా కన్వీనర్ పద్మశ్రీ డాక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు రాజీవ్ మాట్లాడుతూ సమాజంలో వైద్యుల ప్రాధాన్యత ఎంతో ఉన్నదన్నారు. కరోనా కాలంలో ప్రజల్ని కాపాడిన దేవుళ్ళు డాక్టర్లు అని కొనియాడారు. 81 నెలలుగా బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు ద్వారా హైదరాబాద్ జిందాబాద్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఉచిత సేవలు అందిస్తున్న డాక్టర్లను సన్మానించుకోవడం మనందరి బాధ్యతని డాక్టర్లను అభినందించారు. ప్రముఖ మిమిక్రీ కళాకారులు రమేష్ మాట్లాడుతూ డాక్టర్ల సేవలను సమాజం గుర్తించి, వారికి సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఈ సభకు హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అధ్యక్షత వహించారు. సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు డాక్టర్లు, అతిథులను వేదికపై ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ కార్యకర్తలు శ్రీనివాస్, నాగేష్, రాజమౌళి, మోహన్, సుకుమార్, హస్మిత, సంగీత, సైదులు, లలిత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా హాస్పిటల్ వద్ద రోగులకు ఆహారం పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ బీటీ నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలో ఫౌండేషన్ చైర్మెన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ దగ్గర పేదలకు ఉచితంగా ఆహార ఫుడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకర్ రెడ్డి, వీఐ ఫ్యాషలిటీ సరేవేర్ మాట్లాడుతూ రెటీ టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారా తనను ఇన్విట్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రోజుల్లో పేదవారికి అన్నం పెట్టాలి అనే మంచి ఆలోచన రావడం ద్వారా శంకర్ ఆధ్వర్యంలో చాలా మందికి కడుపు నిపండం అభినందనీయం అన్నారు. శ్రీధర్ రెడ్డి, సోషల్ యాక్టివిటీ అండ్ మెంబెర్ మాట్లాడుతూ రెటీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలో పాలు పంచుకోవడం చాలా సంతోషం అన్నారు, సామ్రాట్ వకోడే, యాక్టర్ ఐకాన్ గోల్డెమాడెల్ మాట్లాడుతూ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడికెడు కూడు లేని వారికి గంజినీళ్ళు పరమాన్నం.. ఒక ముద్ద అన్నం దొరికితే పరమానందం అన్నారు. ఉంది కదా అని ఆహారాన్ని వృథా చేయొద్దనీ, మీరు పారేసే మెతుకులు కూడా దొరకని వాళ్ళు చాలామంది ఉన్నారని తెలిపారు. ఆహారం వృథా చేయకుండా దానం చేయాలని సూచించారు. చైతన్య మాట్లాడుతూ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఆదివారం పేద రోగులకు, ఫుడ్ పంపిణీ చేస్తునందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉస్మానియా హాస్పిటల్ వద్ద రోగులు, వారి సహాయకులకు సుమారు 500 మందికి అన్నదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడీ టూ సర్వ్ ఫౌండర్ పెద్ది శంకర్, బీటీ నాయుడు, చైతన్య రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ పీఆర్వో లక్ష్మణ్, రాజు, ప్రవీణ్, శివనేత, నితిన్ పాల్గొన్నారు.

రోటరీ సంవత్సరం ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ 2023-24 రోటరీ సంవత్సరం మొదటి రోజును సర్వీస్ ప్రాజెక్ట్‌తో ప్రారంభించింది. బోరబండలోని నవోదయనగర్ అంగన్‌వాడీలో సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్ దియా పీడియాట్రిక్ ఐ కేర్, డాక్టర్ అక్షర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల బృందం, పిల్లలు, పెద్దలకు ఉచిత నేత్ర శిబిరం నిర్వహించాయి. ఈ సందర్భ:గా 150 మంది పిల్లలు, 35 మంది పెద్దవారితో కలిపి మొత్తం 185 మందికి ఈ సర్వీస్‌ను అందినట్టు నేత్ర శిబిరం ద్వారా ప్రయోజనం పొందారు. "రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్" (ఆర్‌సీజేహెచ్)కు ఇది ఎంతో గర్వకారణం, రోటరీ సంవత్సరం 2023-24కు ఒక విజయవంతమైన ప్రారంభంగా చెప్పవచ్చు. ఇలాంటి శిబిరాలే రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలకు నాంది పలుకుతుంది. ఉచిత నేత్ర శిబిరాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన దియా పీడియాట్రిక్ ఐ కేర్‌కు చెందిన రోటేరియన్ డాక్టర్ సుష్మ, డాక్టర్ అక్షర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు చెందిన రోటేరియన్ డాక్టర్ అల్తాఫ్‌లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, ప్రెసిడెంట్, డాక్టర్ జ్యోతి రెడ్డి అన్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో పాటు, ఆర్‌సీజేహెచ్ సభ్యులు, భావి సభ్యులు, డాక్టర్ జ్యోతి రెడ్డి, ప్రెసిడెంట్, వజ్రాల రాజ గోపాల్, కార్యదర్శి, లక్ష్మీ విసిరెడ్డి డైరెక్టర్, సర్వీస్ ప్రాజెక్టులు, ఆర్‌సీజేహెచ్ నుంచి మొత్తం 16 మంది సభ్యులు ఈ కార్యక్రమానికి కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు.



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 లోని మాజీ ఎంపీ, ఎమ్మెల్యే సోలిపేట రామచంద్రరెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవం 49వ ఏడాది





నవతెలంగాణ-సిటీబ్యూరో

శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవం 49వ సంవత్సరం, గంగపుత్ర సంఘం సబ్జిమండి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. న్యూగంగానగర్ లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ ఆలయం నుంచి భారీ తొట్టెలను సబ్జిమండి మహంకాళి ఆలయానికి చేరుకుని అక్కడ నుంచి పోతరాజుల విన్యాసాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుతో గోల్కొండ శ్రీశ్రీశ్రీ జగదాంబిక ఎల్లమ్మ ఆలయానకి చేరుకుని అమ్మవారి తొట్టెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అనందేశి విజయ్ కిశోర్, ప్రధాన కార్యదర్శి అంబటి విజయ్ ఆనంద్, గోల్కొండ పూజా కమిటీ అధ్యక్షుడు అల్లె వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుడుమని చంద్ర కాంత్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, చిలుకూరి బాలాజీ టెంపుల్ అర్చకులు శ్రీ రంగరాజన్, సామాజిక కార్యకర్త చికోటి ప్రవీణ్, శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు, గంగపుత్ర సంఘం పదాధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



డాక్టర్స్ డే సందర్భంగా కోఠి ఇసామియా బజార్ ప్రభుత్వ అయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించిన కేరళ మండల అనిల్ జీ.గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం నాయకులు ఓం ప్రకాష్ రాకేష్ తదితరులు.



'యువత రాజకీయాల్లో రాణించాలి'

నవతెలంగాణ-సిటీబ్యూరో

నియోజకవర్గానికి చెందిన బోరబండ, రహెమాత్‌నగర్, శ్రీనగర్ కాలనీ, యూసుఫ్‌గూడ, షేకేపేట్ డివిజన్‌ల నుంచి వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన దాదాపు 250 మంది యువత, నియోజకవర్గ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యకర్తలందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలను తిప్పి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీజేపీతోనే తెలంగాణలో మార్పు సాధ్యమన్నారు. యువత మరింత ఉత్సాహంగా రాజకీయాల్లో నాయకులై ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

NOTICE TO SALE (ORDER XXI RULE 64 OF CPC)
IN THE COURT OF III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD
E.P.NO. 20 OF 2020 IN O.S.NO. 366 OF 2018

Between:
Smt Mahendraker Prabhu Kumar ...Decree Holder
AND
Gujjar Sailesh Kumar ...Judgement Debtor

To
Gujjar Sailesh Kum r. S/o Late G.Nagender Rao (Judgement Debtor) Aged: 57 Years, Occ: Business, R/o H.No.4-1-42, Old Bhoiguda, Secunderabad- 500 003

Whereas in the above-named Suit, Sri Mahendraker Prabhu Kumar the Decree Holder has applied for the sale of under mentioned immoveable property

SCHEDULE 'A 'PROPERTY
All that the part and parcel of H.No 4-1-46 consisting of Ground and First Floor having plinth area of 652 Square feet along with land admeasuring 36.21 Square Yards situated at Old Bhoiguda, Secunderabad, surrounded by following boundaries North :H.No.2313 (New No.4-1-45). South: H.No.4-1-46,East: H.No.4-1-41,West H.No.2313 (New No 4-1-45)

SCHEDULE 'B PROPERTY
All that the part and parcel of H.No.4-1-42, 43, & 45 (old Nos.2313 to 2315) consisting of Ground plus Four floors, along with land admeasuring 151 Square Yards, situated at Old Bhoiguda, Secunderabad.North H.No 4-1-41,South: H.No.4-1-44, East:Road,West :H.No.4-1-46

You are hereby informed that on the 20th day of July 2023 has been fixed for settling the terms of the proclamation and sale Given under Order of the Court dated the 21" day of June 2023

By Order of the Court
SRIDHAR LENDALAY
P.LAKSHMAN, T.V.ARVIND
P.MANJULA
ADVOCATES
6-3-74, Balanagar, HYD - 42

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM II ADDL. METROPLITAN MAGISTRATE (JUVENILE COURT), RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR :
O.S.No. 928 of 2022

Between :
Sri. Anantagiri Gudeet ... Plaintiff.
And
Sri. G. Yadava Rao ... Defendant.
To, Defendant :
Sri. G. Yadava Rao, S/o Srisailam,Aged about 65 years, Occ : Business,R/o H.No.17-3-787, Madannapet, Hyderabad.

Whereas the plaintiff filed the above case for declaration of Registered sale deed document No. 9871/1984, dated 26-09-1984 as invalid, null and void, unenforceable and not binding upon the plaintiff, and for perpetual injunction, in respect of the Suit Schedule Property. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on 18 th day of July, 2023 (18-07-2023) at 10:30 'O' Clock in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of service of summons a written statement of your defense and to produce all the documents in your opinions or power upon you bear your defense, failing which the suit will be heard and determined in your absence in accordance with law.

(By order of the Hon'ble Court)
K.HARISH KUMAR,
Advocate.
Flat No.403, 4 th Floor, H.No.17-1-383/89, Ravi Kiran Apartments Vinay Nagar Colony, Saidabad, Hyderabad – 500 059. Cell : 9346494936.

DRAFT FOR APPROVAL
IN THE COURT OF THE SMALL CAUSES JUDGE AND MACT., AT BANGLORE
S.C.C.H.NO.7
M.V.C.NO.2088/2022

PETITIONER:
Smt.J. Narasamma
And Another
RESPONDENTS:
Tumma Balaswamy Reddy and another

NAME AND ADDRESS OF THE 1st RESPONDENT
1. Tumma Balaswamy Reddy, S/o.T. Silva Reddy, No.2-56, Church Gagillapur, Airforce Academy, Quthbullapur, Rangareddy, Andhra Pradesh State.

NOTICE TO THE RESPONDENT NO.1 U/o.5 RULE 20 OF CPC
Whereas the above named Petitioner has filed the above Petition against you and another claiming compensation of Rs.35,00,000/- for the untimely death of her husband in the motor vehicle accident on 24-02-2022, at about 7.00 p.m., near Gangasanivaripalli Cross on NH-42 Road Kadari to Manchanapalli, Tanakal Mandalam Caused by Car bearing Reg.No.AP-28 BL-3165. The above case is posted to 21/07/2023 for your appearance. Hence; you are hereby directed to appear before this Court on the said at 11AM, either in person or through Counsel duly instructed.

Failing Which the above said case will be heard and determined in your absence, placing you as exparte.

Given under my hand and the seal of the Court on this the 16th day of June 2023.

//BY ORDER OF THE COURT//
Assistant Registrar
Small Cause court,Bangalore
(A.N.Prabhakar Reddy)
Advocate for Petitioner

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT : MALKAJGIRI.
E.P.NO. 286 OF 2022

BETWEEN
1. SMT M.UDAYA SRI (PARTY IN PERSON)AND OTHERS ....DECREE-HOLDERS
AND
1. SRI T.RANA PRATAP SINGH AND OTHERS JUDGMENT - DEBTORS,

To,
J. Drs - 8. sri. P.Sambasiva Rao s/o late Venkataiah, r/o 3/27, Darga, Golkonda, Hyderabad , aged 85 years, occ: Advocate
J. Drs - 9. Sree Ramana Co-operative Housing Society Ltd. Rep. by its President, K.Malla Reddy, Plot. No D-106, Satyanarayanapuram, Parvatapur G.P ; Uppal Post, Ghatkesar (M), Hyd – 500 039
J. Drs -10. Sri K.Malla Reddy s/o not known, Aged about 70 years occ : Business/President, Sree Ramana Co-operative Housing Society Ltd,R/o 3-7-93, Indra Nagar, Ramanthpur, Hyderabad.
J. Drs - 11. smt.M.S.Kamala w/o M.Satyanarayana, aged : major, occ : Secretary,Sree Ramana Co-operative Housing Society Ltd.R/o H.No. 3-11-76, Gokhalenagar, Ramanthapur, Hyd-13,
J. Drs - 12. Sri M. Satyanarayana S/o late M. Krishna Murthy, Aged about 67 yrs occ : Ex-Secretary & Executor, Sree Ramana Co-operative, Housing Society Ltd. H.No. 3-11-76, Gokhalenagar, Ramanthapur, Hyd-13,
J. Drs -13. Sri V.V.K.S. Sharma S/O late Sayanna Sarma, Aged about 67 years, occ : Ex-President & Excecutor, Sree Ramana Co-operative Housing Society Ltd. R/o H.No 17-157, R.K.Nagar, Malkajgiri, Hyd-500 047.
J. Drs - 14 The Divisional Co-operative Officer, R.R.District, Samrat Complex, Saifabad, Hyderbad .

NOTICE
The petitioners/Decree Holders had filed the above Execution Petition for recovery of possession, damages, mesne profits costs and other reliefs against respondents/Judgment Debtors herein respect of suit schedule Property. Wherein the hon'ble court pleased to order for publication of this notice for your appearance in the above E.P. and the matter is posted to 03-08-2023 at 10.30 A.M. and therefore you may appear before this hon'ble court either in person or through your advocate on the said date, as otherwise the matter will be adjudicated in due process of Law. Hence this notice.

//BY ORDER OF THE HON'BLE COURT//
SD/-
DR. UDDAYA SHRIE
ADVOCATE
1-3-1/21,KAVADIGUDA, HYD –80
9848745797.

IN THE COURT OF THE XIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT:HYDERABAD
I.A. NO. 178 OF 2019 IN ARB.O.P. NO. 1315 OF 2003

Between:
Union of India & others ...Petitioners
And
M/s Phoenix Telecommunications Ltd., & another

To,
M/s Phoenix Telecommunications Ltd., Since amalgamated with M/s MIC Electronics Ltd., As per the order dated 14.09.2000 of the Hon'ble High Court of A.P., Hyderabad with its Registered Office at A-4, Electronics Complex, Kushaiguda, ECIL Post, Hyderabad - 500 062,Rep. by its M.D. ....Respondents

Kindly take notice that the Petitioners filed above I.A. No. 178 of 2019 in Arb. O.P. No. 1315 of 2003 to condone the delay of 325 days in filing the restoration Petition U/O 9 Rule 9 of CPC and the same is posted to 20-07-2023 for appearance. Therefore, you are hereby directed to appear before the above court at 10.30 A.M on 20.07.2023 in person or through Advocate, failing which the proceedings will be conducted in your absence.

//BY ORDER OF THE COURT//
S. Prabhakar Reddy,
Advocate
F-3, R.K. Residency,H.No. 16-12-212, Old Malakpet, Hyd.

IN THE COURT OF THE HON'BLE ADDL JUDGE CUM VI SENIOR CIVIL JUDGE, CITY SMALL CAUSES COURT COMPLEX, AT: HYDERABAD
I.P. NO. 17 OF 2021

BETWEEN:
SRI E. RAJ KUMAR, ...PETITIONER
AND
KAGU YADAMMA & OTHERS .... RESPONDENTS

To,
1) Kagu. Yadamma, w/o Mahender, R/o 17-1-391/S/482, Singareni Colony, Saidabad, Hyderabad - R1
2) Shettipally. Deepika, w/o Kumar, R/o 3-142, Balapur Village and Mandal, Ranga Reddy District – 500005 – R14
3) Dara. Ramakrishna, s/o Jangaiah, R/o 3-53, Dabilguda Village, Maheshwaram Mandal, Ranga Reddy District – 509327 –R18.
4) Budigala. Mallesh, s/o Bikshapathi, R/o 3-53, Dharmanneguda Village, Yacharam Mandal,Ranga Reddy District – 501509 –R19. ... Respondents

Please take notice that the Petitioner has filed the above Insolvency Petition against you the respondents' no.1, 14, 18&19 and 19 others. The I.P is posted to 28-07-2023 for your appearances. You are required to appear before the Hon'ble Addl. Judge Cum VI Senior Civil Judge, CSCC at Hyderabad on 28-07-2023 at 10-30AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

// BY ORDER OF THE COURT //
SRI. GURRAM VENKAT RAMANA
J. SUGUNA, K.CHOWDESHWARI
ADVOCATES
OFFICE: PLOT NO. 245, NAGARJUNA COLONY,HASTHINAPURAM, HYDERABAD.
PHONE NO. 9912563725

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT IBRAHIMPATNAM
O.S.NO.229 OF 2022

Between:
V. Aruna Rekha and another ...... Plaintiffs
AND
Mr. Sai Magadha Land Developers and another .....Defendants

To,
1. Mr. Sai Magadha Land Developers, A Partnership Firm O/o.1158, Plot No.364, Road No.12, Banjarahills, Hyderabad. Rep by its Partner T. Sudhkar, S/o. Late T. Nageshwar rao, aged about 39 years, Occ: Business, R/o. Flat No.101, Flat No.16&1, Excel Locus Apartments, P.P. Press & Photo Graphers Colony, Near Lotuspond, Road No.12, Banjarahills, Hyd.
2. G. Ramesh Kumar Reddy, S/o. Rama Krishna Reddy, Aged about 45 years, Occ: Business, R/o. Flat No.103, White House Apartments, Road No.13, Banjarahills, Hyderabad. ....Respondents/ Defendants

Please take notice that the above Plaintiff here in filed the above suit against the defendants for Declaration of title and perpetual Injunction of suit schedule property. The above case is posted to 24-07-2023 for your appearance.

Therefore your hereby informed to appear before the Hon'ble Senior Civil Judge, Rangareddy District, Ibrahim patnam, on 24-07-2023 at 10.30 A.M., either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

//BY ORDER OF THE COURT//
G. SUDHAKAR REDDY
Advocate
Plot No.131, Sai Ram Nagar Colony, Opp: APSEB Sub-Station, Champapet, Hyderabad-79
Ph: 9848470673

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R.COURTS, AT : HAYATHNAGAR
O.S.NO. 509 OF 2023

BETWEEN:
1.V.Varalakshmi, W/o.Late V.Yellesh, Aged about 51 years, Occ: Housewife,
2.V.Ajay Kumar, S/o.Late V.Yellesh, Aged about 25 years, Occ: Student,
3.V.Divya, D/o.Late V.Yellesh, Aged about 24 years, Occ: Student,
4.V.Ramya, D/o.Late V.Yellesh, Aged about 22 years, Occ: Student,
5.V.Pavan Kumar, S/o.Late V.Yellesh, Aged about 20 years, Occ: Student
All are R/o.H.no.7-1-211/20/1, Harijana basti,Near Dharam Karam Road, Ameerpet, Hyderabad. ....Plaintiffs
A N D
1.B.Bhaskar S/o.B.Salaiah, Aged about 42 years, Occ: Business, R/o.H.No.5-125, Nadergul Village, Balapur mandal, R.R.District.
2.All concerned ... Defendants
To
All concerned

That the plaintiffs filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heir of Late V.Yellash who died on 23-01-2007 and to declare the plaintiffs are the owners and possessors of the open plot no.64, admeasuring 185 Sq.yds or equivalent to 154.67 Sq.mtres, in sy.no.267, 268 & 280 part, situated at Pedda Amberpet village, Abdullapurmet mandal, Under Pedda Amberpet Grampanchayat, Rangareddy Dist NORTH: 25' wide road, SOUTH: Neighbours land, EAST :Plot no.63 and WEST : Plot no.65, successors of deceased late V.Yellash who died on 23-01-2007 against the defendants and the above case is posted on 14-07-2023 at 10:30 A.M. That if any person or persons having any objection or claim, they may appear either in person or through an advocate on 14-07-2023 at 10:30 A.M failing which the matter will be decided basing on the documents available on records.

(By order of the court)
K.Sada Siva Reddy
Advocate,
Off : 17-1-386/SN/9, S.N.Reddy Nagar, Saidabad. Hyderabad.
Cell : 9848996050.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT IBRAHIMPATNAM
I.A.NO. 267 OF 2020 IN O.S.NO.229 OF 2022

Between:
V. Aruna Rekha and another ...... Petitioner/Plaintiffs
AND
Mr. Sai Magadha Land Developers and another .....Respondents/ Defendants

To,
1. Mr. Sai Magadha Land Developers, A Partnership Firm O/o.1158, Plot No.364, Road No.12, Banjarahills, Hyderabad. Rep by its Partner T. Sudhkar, S/o. Late T. Nageshwar rao, aged about 39 years, Occ: Business, R/o. Flat No.101, Flat No.16&1, Excel Locus Apartments, P.P. Press & Photo Graphers Colony, Near Lotuspond, Road No.12, Banjarahills, Hyd.
2. G. Ramesh Kumar Reddy, S/o. Rama Krishna Reddy, Aged about 45 years, Occ: Business, R/o. Flat No.103, White House Apartments, Road No.13, Banjarahills, Hyderabad. ....Respondents/ Defendants

Please take notice that the above Plaintiff here in filed the above suit against the defendants for Declaration of title and perpetual Injunction of suit schedule property. The above case is posted to 24-07-2023 for your appearance.

Therefore your hereby informed to appear before the Hon'ble Senior Civil Judge, Rangareddy District, Ibrahim patnam, on 24-07-2023 at 10.30 A.M., either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

//BY ORDER OF THE COURT//
G. SUDHAKAR REDDY
Advocate
Plot No.131, Sai Ram Nagar Colony, Opp: APSEB Sub-Station, Champapet, Hyderabad-79
Ph: 9848470673

'తానా' సభకు బెల్లం మాధవికి ఆహ్వానం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి 9 వరకు అమెరికా పెన్సివానియాలో నిర్వహించే 23వ సభకు అతిథిగా రావాలని కోరుతూ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ కమిటీ ఉమెన్ వింగ్ చైర్మన్ బెల్లం మాధవికి ఆహ్వానాన్ని తానా పంపింది. ఈ సందర్భంగా తానా సభల నుంచి ఆహ్వానం అందుకున్న నేపథ్యంలో ఆదివారం తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ బెల్లం మాధవిని ఘనంగా సన్మానించారు. దళితుల అభివృద్ధికి కృషి చేస్తున్న వివిధ సంఘాల నేతలకు చైర్మెన్ బండా శ్రీనివాస్ దళితరత్న అవార్డులను ప్రధానం చేశారు.



90వ రోజుకు దీక్ష

నవతెలంగాణ-ఓయూ



మాణికేశ్వరి నగర్ భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామని రిలే నిరాహార దీక్ష ఆదివారం కేజ్ 90వ రోజుకు చేరుకుంది. నిరాహార దీక్షలో మాణికేశ్వరి నగర్ సంఘం నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండికోట కుమార్, పల్లపు శ్రీనివాస్, మాణికేశ్వరి నగర్ కాంగ్రెస్ సీనియర్ నేత ఏసీ నరసింహ, అలకుంట లింగయ్య, మాణికేశ్వరి నగర్ బీజేపీ సీనియర్ నేత వరికుప్పల ఎల్లయ్య దీక్షలో పాల్గొన్నారు. మానికేశ్వరి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేముల శ్రీనివాస్, మాణికేశ్వర్ నగర్ సీనియర్ కాంట్రాక్టర్ తమ్మిశెట్టి రాము వచ్చి దీక్షలో పాల్గొన్న వాళ్లకు సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మానికేశ్వరి నగర్ బస్తీవాసులందరూ కలిసి సంఘీభావం తెలిపారు.

సమాజంలో సైన్స్ అండ్ టెక్నాలజీది కీలక పాత్ర

నవతెలంగాణ-ఓయూ

మారుతున్న నేటి ప్రపంచంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తున్నాయి అని, రహదారి నుంచి భవనాలు, దుకాణం నుంచి విద్యా సూచనల వరకు ప్రతీది ఆధునిక శాస్త్ర, సాంకేతికత ఫలితమే అని డీఎస్టీ ఇండియా సెక్రెటరీ డా.ఎస్.చంద్ర శేఖర్ అన్నారు. ఓయూ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఆర్గనో కేటలసిస్ : ప్రాస్ (ప్రేక్ట్) అండ్ ఆపర్చునిటీస్ అనే అంశంపై జరిగిన ఒక్క రోజు సెమినార్‌లో అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక వీసీ ప్రొ.భట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నీరు, నీటి కాలుష్య నివారణలో రసాయనిక శాస్త్రం ప్రాముఖ్యత, ప్రాధాన్యత గురించి వివరించారు. ఓయూ వీసీ ప్రొ.రవీందర్ మాట్లాడుతూ ఓయూలో కెమిస్ట్రీ అతి పెద్ద విభాగం అనీ, ఇలా నిత్యం సెమినార్స్, సదస్సులు నిర్వహించటం హర్షణీయం అన్నారు. సెమినార్ ఉద్దేశాన్ని విభాగం హెడ్, కన్వీనర్ ప్రొ.యు.ఉమేష్ కుమార్ వివరించారు. విభాగం పురోగతిని వివరించి, ఆలూమిని అందిస్తున్న కృషి తోడ్పాటుకు ప్రశంసలు కురిపించారు. సెమినార్ కో-కన్వీనర్స్ ప్రొ.జె.రాం చందర్, ప్రొ.జి.విజయచరణ్ సెమినార్ ప్రధాన ఉద్దేశాన్ని ఆబ్జెక్ట్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొ.కరుణసాగర్, బీఓఎస్ ప్రొ.లీలావతి, ఔట అధ్యక్షుడు ప్రొ.మనోహర్, ప్రొ.విజయ్ కుమార్, ప్రొ.గంగాధర్, ప్రొ.సక్రమ్, ప్రొ.హరి పద్మశ్రీ, ప్రొ.అనంతలక్ష్మి, ప్రొ.సరితారెడ్డి, ప్రొ.పి.మురళీధర్‌రెడ్డి, ప్రొ.లక్ష్మారెడ్డి, ప్రొ.కవిత, ప్రొ.పద్మావతి, ప్రొ.సోమేశ్వర్, ప్రొ.గిరి, ప్రొ.శిరీష, ప్రొ.రాజు రెడ్డి పాల్గొన్నారు.



ముగింపు సందర్భంగా..

సాయంత్రం జరిగిన సెమినార్ ముగింపు కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొ.లక్ష్మి నారాయణ, ప్రిన్సిపాల్ ప్రొ.బి.వీరయ్య సెమినార్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఎస్సీ విద్యార్థులకు సెమినార్ అంశంపైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సెమినార్‌లో ముఖ్య వక్తలుగా ప్రొ.డి.బసవయ్య, ప్రొ.రామచారి, విజు రాంబాబు వివిధ అంశాలపై ప్రసంగించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ



నవతెలంగాణ-అడిక్‌మెట్

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులందరూ ఐక్య పోరాటాలు చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, వి.ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కార్యవర్గ సమావేశం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి.ప్రవీణ్ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలు లేవనీ, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలనీ, ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తున్న నాన్ టీచింగ్, హాస్టల్స్ సిబ్బందికి బేసిక్ వేతనాన్ని నిర్ణయించి, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలనీ, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలను పెంచాలన్నారు. సహజ మరణానికి గురైన కార్మికుడికి రూ.లక్షలు ఇవ్వాలనీ, ప్రమాద మరణానికి గురైన భవన నిర్మాణ కార్మికుడికి రూ.10 లక్షలు ఇవ్వాలనీ, పెండ్లి కానుక, ప్రసూతి కానుక రూ.లక్ష చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్యవర్గం చలో హైదరాబాద్ పిలుపునిచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.హన్మేష్, వి.కిరణ్, సహాయ కార్యదర్శి నల్లన్న, రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు డి.లక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారు



నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశంలో బీజేపీ విచ్ఛిన్నకరమైన అనాలోచిత నిర్ణయాలతో దేశ ప్రజలు నేడు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర నాయకుల పదాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వినీత్ కుమార్ పూనే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం దేశ నిర్మాణంలో భాగంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎన్నో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలను ఏర్పాటు చేయడంతో బ్యాంక్లను జాతీయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకుల అనాలోచిత నిర్ణయాలతో మత విద్వేషాలు, ఇతరాత్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. అదే తరహాలో తెలంగాణలో కూడా బీఆర్ఎస్ వ్యవహరిస్తుందనీ, ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకే కోవాకు చెందినవి అన్నారు. ఇరు పార్టీలు ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం వాసమేననీ, ఈ విషయం కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నడుం బిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి

నవతెలంగాణ-అంబర్‌పేట

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేర్ వెంకటేష్ అన్నారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు అందిస్తుందనీ, ఇది దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా క్రీడలకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదనీ, ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇటీవల ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో అంబర్‌పేట నియోజకవర్గం బర్కత్‌పురకు చెందిన గంధం క్విని విక్టోరియా రెండు రజత పతకాలు సాధించిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివారం క్విని విక్టోరియాను శాలువా, పూలబొకేతో సత్కరించి మాట్లాడారు. దక్షిణ భారతదేశం తరుపున విక్టోరియా రెండు మెడల్స్ సాధించటం అభినందనీయం అన్నారు. వచ్చే అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి తెలుగు ప్రజల కీర్తి పతాకాన్ని నలు దిశలా చాటి చెప్పాలని ఆకాంక్షించారు. క్విని విక్టోరియాకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ జాతీయ చైర్మెన్ బి.దీపక్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెలవయ్య, దీపక్ కుమార్, చంద్రమోహన్, రమేష్ నాయక్, బాల్‌రాజు పాల్గొన్నారు.

మాలలకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



మాలలకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలనీ, లేకపోతే రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెరుకు రాంచందర్ హెచ్చరించారు. ఆదివారం జేఏసీ కార్యాలయంలో 33 జిల్లాల నేతలతో ఏర్పాటు చేసిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు రెండో విడతలో మాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హౌసింగ్ గృహలక్ష్మి పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సాయంలో మాలలకు ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లు లేని మాలలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న 'ఛలో నల్గొండ' పేరుతో దేవరకొం డలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. 33 జిల్లాలు పర్యటించి మాలలను చైతన్యం చేస్తామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మాలల భవనం కోసం నగరంలో బంజారాహిల్స్, జుబ్లీహిల్స్ లేదా గచ్చిబౌలిలో ఐదెకరాల భూమిని కేటాయించి రూ.10 కోట్లతో నిర్మాణం చేపట్టాలన్నారు. భాగ్యారెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలన్నారు. లోయర్ ట్యాంక్ అంబేద్కర్ భవన పునర్నిర్మాణం వెంటనే చేపట్టా లని డిమాండ్ చేశారు. మాలల సమస్యలను పరిష్కరించ కపోతే 2024 ఎన్నికల్లో జేఏసీ తరపున 119 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దించుతామన్నారు. ఎమ్మెల్యే సాయన్న, కళాకారుడు సాయిచంద్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించకపోవడం అత్యంత దారుణమన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నేతలు రావుల అంజయ్య, మంత్రి నర్సింహయ్య, జి.వినోద్‌కుమార్, బి.బాలకిషన్, ఎం.భాస్కర్, జి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి అమృత వర్షిణి పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

సాయిబాబా భక్తుడు, జేవీ బిల్డర్స్ మార్కెటింగ్ ఉపాధ్యక్షుడు వజ్జల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడికి చెందిన సాయిబాబా భక్తుడు శ్రీ నీలకంఠ మహదేవ్ స్వామీజీ రచించిన శ్రీ సాయి అమత వర్షిని పుస్తకాన్ని తార్నాక గణపతి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శిరిడి సాయిబాబా గురించి భక్తులకు మరిన్ని విషయాలు తెలిసేలా ఈ పుస్తకాన్ని తీసుకురావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ పుస్తక రచయితతోపాటు ఆవిష్కరణకు కృషి చేసిన ప్రతాప్ కుమార్‌ను ఆమె అభినందించారు. త్వరలో తాను షిరిడీలోని ఆ సాయిబాబా దర్శనానికి వెళ్ళనున్నట్టు డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సతీమణి పద్మలత, ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యుడు రఘుపతి గౌడ్, ఆలయ సూపర్‌వైజర్ అరుణ, పూజారులు సుమనాచార్యులు, శ్రీనివాసాచార్యులు, గట్టు రాజగోపాలాచార్యులు, వరప్రసాద్‌శర్మ, గోపికృష్ణ పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌తోనే ముషీరాబాద్ అభివృద్ధి

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీఎస్‌తోనే ముషీరాబాద్ అభివృద్ధి సాధ్యం అవుతుంది అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ ఈ సేవా వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదనీ, ఎక్కడికి అక్కడ సమస్యలు అక్కడే ఉండేవన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నూతన రోడ్లులు, డ్రయినేజీ పైప్లైన్లకు అత్యధిక నిధులు కేటాయించి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేత శీను, సీతారామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రవి యాదవ్, ఖదీర్, నాగులు, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్, కోకా రవి, బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు సాయి వర్ధన్, తేజ, వాసు, రామ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మేర కులస్తులను కించపరిచే వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్ మేర కులస్తులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ మేర సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) చైర్మెన్ మునిగాల రాము డిమాండ్ చేశారు. ఆదివారం మేర సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో హనుమాన్ టేకిడిలోని బీసీ సాధికారత భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రి కేటీఆర్ మేరకులంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మునిగాల రాము మాట్లాడుతూ ఇటీవల వరంగల్‌లో జరిగిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మేరకులం సూది పోతే చక్కర పంచాయతీ అని దేవుని మొక్కి దేవుని మోసం చేసినట్టు కాంగ్రెస్ మోసం చేస్తుందని చెప్పడం మేర కులస్తులను అవమానించేలా ఉందన్నారు. వెంటనే మంత్రి కేటీఆర్ క్షమాపన చెప్పకుంటే రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న 10 లక్షల మంది మేరె కులస్తులందరం కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ పై న్యాయపరంగా పరువు నష్టం దావా వేస్తామని చెప్పారు. తమకు న్యాయం జరిగే వరకు వివిధ రూపాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలందరికీ ఈ విషయాన్ని చెప్పి ఒక్క తాటిపైకి తీసుకువచ్చి పోరాటం చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మేర కులస్తుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు సంఘ వెంకట్రాజం, సి.విష్ణు, వెన్ను లింబాద్రి, ఫోల్కమ్ శ్రీనివాస్, గంగాపురం మహేష్, డికొండ సుబ్రహ్మణ్యం, టి.లక్ష్మీనారాయణ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ గ్రాడ్యుయేట్‌లకు పట్టాలు ప్రదానం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఐఐఎం సంబల్‌పూర్ 6వ, 7వ బ్యాచ్ నుంచి 322 మంది ఎంబీఏ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పట్టభద్రులయ్యారని ఐఐఎం సంబల్ పూర్ చైర్మన్ అరుంధతి భట్టాచార్య డైరెక్టర్ మహదేవ్ జైస్వాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ గణేశీ లాల్ హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందజేసినట్టు వారు తెలిపారు. దేశంలోని ప్రీమియర్ మేనేజ్మెంట్ సంస్థల్లో ఒకటైన ఐఐఎం సంబల్‌పూర్ సాంకేతికతతో మరింతగా రూపుదిద్దుకుంటున్న ప్రపంచంలో నిలబడి ఉన్నందున తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఆధునిక తరం ఐఐఎం మూడు ప్రధాన రంగాల్లో రాణిస్తుందన్నారు. టీచింగ్, రీసెర్చ్, ఇంక్యుబేషన్ లో ఈ ఏడాది ఐఐఎం సంబల్‌పూర్ అద్భుతమైన 100 శాతం ప్లేస్‌మెంట్‌లను సాధించిందనీ, అత్యధిక ప్యాకేజీ ఐఎన్ఆర్ రూ.64.61 లక్షలు ఏడాదికి (దేశీయంగా), రూ.64.15 లక్షలు ఏడాదికి (అంతర్జాతీయంగా) ఉందని తెలిపారు.

ఐక్యతతో ఏదైనా సాధ్యమే : ముదిరాజ్ చైతన్య వేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఐక్యంగా ఉంటే అన్నింటినీ సాధించగలమనీ, విశ్వాసం, నమ్మకం ఏర్పడుతుందనీ, ఒక సంఘం ఒక కులం బలంగా ఉండాలంటే ఐక్యత ముఖ్యమని ముదిరాజ్ చైతన్య వేదిక సంఘ నాయకులు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన వలేకర్ల సమావేశంలో పండంగ సాయన్న సేవా పురస్కారాలను ముదిరాజు చైతన్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణలోని వివిధ రంగాల్లో సేవలందించి ప్రతిభ కనబరిచిన ముదిరాజులను సన్మానించి మెమొంటోలను చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కురుమూర్తి, రమేష్ ముదిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించాలన్నారు. పార్టీలు ఏవైనా కుల సంఘం అభివృద్ధికి కృషి చేసిన వారే చరిత్రలో నిలిచిపోతారన్నారు. పండుగ సాయన్న సేవా పురస్కారాలు ప్రతి ఏటా ముదిరాజులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 94 ఏండ్ల కొనేదేటి పెద్దమ్మకు ఈ సేవా పురస్కారం ఇవ్వడానికి గర్వపడుతున్నామని తెలిపారు. స్వతంత్ర సమరయోధురాలైన ఆమె చేసిన సేవా జాతి ఐక్యతకు ఎంతో దోహదపడిందని తెలియజేస్తూ 140 మందికి ఈ పురస్కారాలు, సన్మానాలు పొందారు. ఈ కార్యక్రమంలో గంజి వెంకన్న, అందె బాబయ్య, అంకెల బాలరాజు, కాల రాములు, కోట్ల పుష్పలత, ప్రసన్న కుమారి, కార్తీక్, నర్సింహ, రాజు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

భార్యతో గొడవపడి ఇద్దరు పిల్లలు సహా భర్త అదృశ్యం

నవతెలంగాణ-అడిక్‌మెట్

భార్యతో గొడవపడి తన ఇద్దరు పిల్లలు సహా భర్త అదృశ్యమైన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ పోలీసుల వివరాల ప్రకారం ఎన్టీఆర్ స్టేడియం బీమా మైదానం దోమలగూడ ప్రాంతానికి చెందిన శివకుమార్ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. భార్యాభర్తలు చిన్న చిన్న విషయాలకి తరచూ గొడవ పడేవారు. ఇదే విషయంపై పలు మార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఇద్దరినీ పిలిపించి పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో ఇద్దరూ రాజీపడి కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇటీవలే శివకుమార్ భార్యతో మళ్లీ గొడవ పడి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, చుట్టుపక్కల వాళ్ళను ఆరా తీసినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులు చూసి బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీ ఎత్తున చేరికలు జరుగుతున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం బాగ్ అంబర్ పేట డిజన్ పరిధిలోని బీజేపీ నాయకులు శేఖర్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధి, అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ ఎడ్యుకేషన్ సెల్ ఇన్‌చార్జి చంద్రశేఖర్ రావు, శశికాంత్, విజయ్ కుమార్, కృష్ణ, రాజేష్, తదితరులు బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి సీఎం కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న తీరును చూసి ఆకర్షితులయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు గెలువయ్య, మోర శ్రీరాములు ముదిరాజ్, శ్రీహరి, బాలరాజు, నరసింహారెడ్డి, మిరియాల రవీందర్, రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్, సండే మార్కెట్‌లోని సాయి సంతోష్ అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు ఆదివారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. వారు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని అపార్ట్మెంట్ వాసులు కోరారు. డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందించి అపార్ట్మెంట్ వాసుల సమస్య మీద సంబంధిత జలమండలి అధికారికి ఆదేశాలిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి సంతోష్ అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరులను సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ అమరులు, ఉద్యమ కారుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.రూబీ స్టీవెన్‌సన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అంబర్‌పేటలో అమరులైన సాయి చంద్, కొత్తింటి ప్రవీణ్ కుమార్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరులు, ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఉద్యమ గాయకుడు సాయి చంద్ మృతి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. అతి చిన్న వయసులోనే అమరులైన సాయి చంద్, ప్రవీణ్ కుమార్ ఆశయాల సాధనకు తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న మాట్లాడుతూ ఉద్యమకారులు అమరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి పని చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ టీజేఏసీ మాజీ సమన్వయ కర్త రామగిరి ప్రకాష్, తెలంగాణ విశ్వ బ్రాహ్మణల సంఘం నాయకులు సంజీవచారి, జర్నలిస్టు సంఘం నేషనల్ మెంబర్ ఉప్పు సత్యనారాయణ, ఉప్పు సుధాకర్, న్యాయవాది ఉద్యమ నేతలు తిరుమలరావు, శశిధర్ శిల్పి, రాజమహేందర్ రెడ్డి, బండి రమేష్, జూబ్లీహిల్స్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-అడిక్‌మెట్



నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో విశ్వధర్మ చేతన మంచ్, శ్రీ సిద్దేశ్వర తీర్థ బ్రహ్మాస్ ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో గురు పూర్ణిమ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సిద్దేశ్వర బ్రహ్మర్షి గురుదేవ్ తిరుపతి గురు పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు గిరిరాజ్ సింగ్, కౌశల్ కుమార్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు దైవంతో సమానం అనీ, వారు చూపిన మార్గంలో ప్రయాణిస్తూ ఉన్నతమైన లక్షణాలను అవలంభించుకోవాలన్నారు.

డాక్టర్ ప్రియాంకకు సన్మానం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రియా స్మైల్ దంత వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ప్రియాంక దంత వైద్య రంగంలో చేసిన సేవలను గుర్తించి హైదరాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ ప్రియాంకను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



జోగినీ వ్యవస్థపై హాజమ్మ అలుపెరుగని పోరాటం



ఆముదంతో...

పాత రోజుల్లో ఎక్కువ మంది తలకు ఆముదం వాడేవారు. ఒంటికి కూడా అదే పట్టించేవారు. అందుకే వెంట్రుకలు త్వరగా తెల్లబడేవి కాదు. ప్రస్తుత ఆహార అలవాట్లతో త్వరగా జుట్టు తెల్లబడుతోంది. ముఖం కాంతి కోల్పోతుంది. చిన్న వయసులోనే ముసలివారిలా కనిపిస్తున్నారు. దీనిని కవర్ చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే వేలకు వేలు ఖర్చు పెడుతుంటారు. వీటన్నింటికి బదులు ఓపిగ్గా ఆముదం ఉపయోగిస్తే చాలు. ముఖం మీద ముడతలు తొలగి యవ్వనంగా కనిపిస్తారు. మరి ఎలా ఉపయోగించాలో చూద్దామా...

✧ ఒక స్పూన్ ఆముదం, ఒక స్పూన్ కొబ్బరినూనె కలిపి ముఖం మీద అప్లై చేసి మెల్లగా మసాజ్ చేయండి. 20 నిమిషాల తర్వాత కడిగేయండి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే మంచి ఫలితం వుంటుంది.

✧ ఒక స్పూన్ ఆముదానికి స్పూన్ నిమ్మరసం కలిపి ముఖానికి రాయండి. ఆరిన తర్వాత కడిగేయండి.

✧ స్పూన్ రోజ్ వాటర్, స్పూన్ ఆముదం రెండింటినీ కలిపి ముఖం మీద రాయండి. ఆ తర్వాత చల్లటి నీటితో కడగండి. ముఖం మీద ముడతలు పోయి చర్మం యవ్వనంగా మారుతుంది.

✧ ఒక టేబుల్ స్పూన్ ఆముదంలో స్పూన్ పసుపు కలిపి ముఖానికి రాయండి. 15 నిమిషాల తర్వాత కడగండి. దాంతో ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ప్రత్యేక పథకాలు అవసరం

వయసుతో నిమిత్తం లేకుండా జోగినీలకు ప్రత్యేక కోటా ద్వారా పింఛన్లు ఇవ్వాలని, వారి కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పిల్లలకు ఉచిత విద్య కల్పించాలని, ప్రత్యేక పథకాలు అమలు చేయడంతో పాటు గతంలో నియమించిన జస్టిస్ పురుషోత్తమ రావు కమిటీ నివేదికను అమలు చేయాలని, వీరి కోసం ప్రత్యేకంగా ఓ కంపెనీ ఏర్పాటు చేసి అందులో ఉపాధి అందించాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జోగినీ అనే మాట వినిపించనంత వరకు తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని చెబుతున్నారు.

అందరిలా సాధారణ జీవితం గడపాల్సిన అమ్మాయి... తెలిసీ తెలియని వయసులో జోగినీగా మారింది. అలా ఏండ్లు గడిచాయి. ఆ ఊబిలో చిక్కి నరకం అనుభవించింది. ఆ వేదన భరించలేక బలవంతపు సంకెళ్లను తెంచుకుంది. ఇప్పుడు తనలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తున్నది. మరొకరు తనలా అవమానాలు పడకూడదని వారి హక్కుల కోసం పోరాడుతున్నది. ఆమే జోగినీ హాజమ్మ. పాలమూరు జిల్లాలో జోగినీ వ్యవస్థను రూపుమాపేందుకు నడుం బిగించింది. జోగినీ నిర్మూలన పోరాట కమిటీ అధ్యక్షురాలిగా, పాలమూరు పల్లెల నుంచి అంతర్జాతీయ వేదికల వరకు ఈ దురాచారంపై గళమెత్తుతున్న ఆమె స్ఫూర్తిదాయక పరిచయం నేటి మానవిలో...



తెలంగాణకు చిట్టచివర ఉన్న మారు మూల ప్రాంతం ఊట్కూర్. ఆ గ్రామంలో పుట్టిన హాజమ్మ జోగినీ వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఉద్యమిస్తున్నది. ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన హక్కుల కోసం పోరాడుతున్నది. అయితే జోగిని వ్యవస్థ నిర్మూలనకు ఆమే చేస్తున్న పోరాటాన్ని మొదట ప్రభుత్వం పట్టించుకోలేదు. అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఐద్వా వంటి మహిళా సంఘాలు ఆమేకు అండగా నిలిచాయి. దాంతో ప్రభుత్వం దిగివచ్చి ఆమె పోరాటానికి స్పందించింది. జోగినీ వ్యవస్థ రూపుమాపడానికి ముందుకు వచ్చింది.

అడుగడుగునా అవమానాలు..

జిల్లాలో ఇప్పటికీ జోగినీలు చాలామంది ఉన్నారు. అధికార లెక్కల ప్రకారం 2500 మంది జోగినీలున్నారని సమాచారం. వారి పిల్లలకు తండ్రి ఎవరో తెలియదు. జోగినీలు తమ పిల్లలను స్కూల్లో చేర్పించడానికి వెళితే 'నీకు నాన్న లేడా? అయితే ఎలా పుట్టావు?' అంటూ ప్రశ్నించిన టీచర్లు ఉన్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నది హాజమ్మ. ఓ మహిళ జీవితంలో ఇంతకంటే దారుణమైన పరిస్థితి ఇంకోటి వుంటుందా? జోగినీలకే కాదు వారి పిల్లలకు కూడా అడుగడుగునా అవమానాలే.

కాస్త ఊరట...

హాజమ్మ ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం జీఓ నంబర్ 139 జారీ చేసింది. దాని ప్రకారం సర్టిఫికేట్లలో తండ్రి పేరుకు బదులు తల్లి పేరు నమోదు చేసుకోవచ్చు. ఇది కాస్త ఊరట కలిగించింది. అయితే ఉద్యమం ఎంతగా చేస్తున్నా ఇప్పటికీ ఎక్కడో ఓచోట అమ్మాయిలను జోగినీలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని అడ్డు కునేందుకు వెళితే 'గ్రామ కట్టుబాట్లు అడ్డుకుంటావా' అంటూ కొందరు ఆమెపై దాడులకు తెగబడుతున్నారు. 'జోగినీ వ్యవస్థ వేల ఏండ్లుగా వస్తున్న దురాచారం. ఎంత వద్దనుకున్నా.. ఎంత దూరం వెళ్లినా.. ఈ సంకెళ్లు మమ్మల్ని వెంటాడుతూనే ఉన్నాయి. ఎన్నో దురాచారాలను రూపుమాపిన నాటి సంఘసంస్కర్తలు జోగినీ వ్యవస్థపై ఆనాడే పోరాటం చేసివుంటే.. నేడు మాకీ దుస్థితి వుండేది కాదు' అంటూ ఓ జోగినీ ఆవేదన వ్యక్తం చేసింది.



ఆరో తరగతిలోనే జోగినీగా...

'చాలా చిన్న వయసులోనే నన్ను జోగినీగా మార్చేశారు. జోగినీ అంటే నగ్నంగా మార్చి, వేపాకులు కట్టి, దేవుడికిచ్చి పెండ్లి చేస్తారని మాత్రమే నాకు తెలుసు. జీవితాంతం కష్టాలు, కడగండ్లు ఉంటాయని అప్పట్లో తెలీదు. 'హాజమ్మ నువ్వు ఇక్కడే వుంటే.. నిన్ను కూడా జోగినీగా మార్చేస్తారు. ఎక్కడికైనా పారిపో' అంటూ నన్ను ఓ మహిళా హెచ్చరించింది. ఐదో తరగతి చదువుతున్న నాకు ఆ మాటలు అర్థం కాలేదు. అవి అర్థం చేసుకునేలోపే ఆరో తరగతిలో జోగినీగా మార్చేశారు. ఎక్కడికైనా పారిపోవాలనిపించింది' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది హాజమ్మ.

రుగ్మతలను రూపుమాపేందుకు

జోగినీ నిర్మూలన పోరాట కమిటి తరపున గ్రామగ్రామాలు తిరిగింది ఆమె. అభం శుభం తెలియని అమ్మాయిల్ని జోగినీలుగా మార్చకుండా ఎన్నోసార్లు అడ్డుకుంది. దేవరకద్రలో 2010లో ఒక అమ్మాయికి ఆ ఊరి సర్పంచే తాళి కట్టి జోగినీగా మార్చేందుకు ప్రయత్నించాడు. విషయం తెలిసి అక్కడికి హాజమ్మ వెళ్లింది. కౌన్సెలింగ్ ఇచ్చినా అతడు ఎవరి మాట వినలేదు. రాత్రిపూట మనుంకొండకు వెళ్లి ఆలయంలో అమ్మాయికి తాళి కట్టాడు. దాంతో హాజమ్మ అయిదు రోజులు అక్కడే ఉండి పోరాటం చేసి ఆ చిన్నారిని విడిపించింది. ఇప్పుడు ఆమె వేరే పెండ్లి చేసుకుని హాయిగా జీవిస్తోంది. 'కర్ణాటకలో జోగినీ వ్యవస్థ నిర్మూలనకు, వారి సంక్షేమానికి అక్కడి ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నం జరగాలి. ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి' అంటుంది హాజమ్మ.

పోరాటానికి గుర్తుగా...

హాజమ్మ 23 ఏండ్లుగా చేస్తున్న పోరాటానికి గుర్తుగా ఎంతో మంది కలెక్టర్ల చేతుల మీదుగా సత్కారాలు, సన్మానాలు అందుకుంది. 2004లో బెస్ట్ వాలంటరీ, 2007లో నవీన, 2010లో సామాజిక సేవ, మదర్ థెరిస్సా రాష్ట్ర అవార్డులు తీసుకుంది. మాసన్న మెమోరియల్ సామాజికసేవా అవార్డును సైతం ఆమె అందుకుంది. 2015 సామాజిక కార్యకర్తగా ప్రశంసాపత్రం, 2016లో అంబేద్కర్ మెమోరియల్, దళిత రత్న అవార్డు, ఢిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డును తీసుకుంది.

\- పరిపూర్ణం, మహబూబ్‌నగర్ ప్రతినిధి



ఊరికి అరిష్టమన్నారు

తాళితో బడికి వెళ్తే అందరూ ఎగతాళి చేసేవారు. కాస్త పెద్దయ్యాక మళ్లీ పెండ్లి చేసుకుని నన్ను జోగినీగా మార్చిన వారికి తగిన బుద్ధి చెప్పాలనుకున్నా. అప్పుడే మా నాన్న చనిపోవడంతో బతుకుదెరువు కోసం ముంబైకి వెళ్లాను. అక్కవాళ్లతో ఉంటూ కూలీ పనులు చేస్తూ కొంతకాలం గడిపాను. 1989లో ఊరికి వచ్చాను. కొంత కాలం తర్వాత మళ్లీ పెండ్లి చేసుకుంటానంటే దేవుడిని చేసుకున్న తర్వాత మళ్లీ పెండ్లేందని అందరూ ప్రశ్నించారు. అది ఊరికి అరిష్టమని నా గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. భౌతిక దాడులకు దిగారు. అప్పుడే నా లాంటి పరిస్థితి మరే అమ్మాయికి రాకూడదని 'జోగినీ నిర్మూలన పోరాట కమిటీ' ఏర్పాటు చేశాను. ఈ ప్రయాణంలో నా మనసుకు నచ్చిన వ్యక్తితో పెండ్లికి సిద్ధమయ్యాను. పెండ్లిని అడ్డుకోవడానికి ఊళ్లో పెద్దలు ఎన్నో ఆటంకాలు సృష్టించారు. నా పెండ్లికి హాజరైన వారికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని చాటింపు కూడా వేయించారు. ఇన్ని అడ్డంకుల నడుమ అప్పటి ఆర్డీవో అనితారామచంద్రన్ అండతో 1995లో ఎమ్మార్వో, పోలీసు అధికారుల సమక్షంలో నా పెండ్లి జరిగింది.

\- హాజమ్మ

మహా దగా..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో అజిత్ పవార్‌తో రాష్ట్ర గవర్నరు రమేశ్ బయాజ్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఎన్‌సీపీకి చెందిన మరో 8 మంది నేతలు ఛగన్ భుజ్బల్, దిలీప్ వాల్సే పాటిల్, హసన్ ముషరీఫ్, ధనాంజయ్ ముండే, అదితి తత్కారే, ధర్మరావ్ అత్రమ్, అనిల్ పాటిల్, సంజయ్ బంసోడే రాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేశారు.

కాగా రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ 'ప్రతిపక్ష నేత పదవికి అజిత్ రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించాను' అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్, ఎన్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫూల్ పటేల్ కూడా హాజరయ్యారు. శాసనసభలో ఎన్‌సీపీకి 53 మంది ఎమ్మెల్యేలున్నారు. వీరిలో 40 మంది ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తున్నారని బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ బవాంకులే తెలిపారు.

చీలిక కాదు..చేరికే ..: అజిత్

మహారాష్ట్రలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో చేరేందుకు ఎన్‌సీపీని తాము చీల్చలేదని, ఆ వాదనలు సరికాదని అజిత్ పవార్ పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌సీపీలో అందరి మద్దతూ తమకే ఉందని, భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌సీపీ పార్టీ గుర్తు పైనే తాము పోటీ చేస్తామని చెప్పారు. ఎన్‌సీపీ శాసనసభాపక్షం ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. పార్టీలో అందరూ ఎమ్మెల్యేలూ షిండే-ఫడ్నవీస్ ప్రభుత్వంలో భాగం కావాలని నిర్ణయించినట్టు అజిత్ తెలిపారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శివసేనతో కలిసి వెళ్లగలిగినప్పుడు ...బీజేపీతో కలిసి ఎందుకు వెళ్లకూడదని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. రాబోయే లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమితో కలిసి పోటీ చేస్తామని అజిత్ తెలిపారు. అందుకే మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరామన్నారు. 'మేమంతా ఇక్కడే ఉన్నాం. ఎమ్మెల్యేలందరూ నాతోనే ఉన్నారు. ప్రజాస్వామ్యంలో మెజార్టీకే అత్యంత ప్రాధాన్యం. 24 ఏండ్ల మా పార్టీకి యువ నాయకత్వం ముందుకు రావాలి' అని ఆయన ట్వీట్ కూడా చేశారు.

ఆరుగురే మిగిలినా...నిరాశ లేదు..

'1980లో నేను నాయకత్వం వహించిన పార్టీలో 58 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో కొందరు పార్టీపై తిరుగుబాటు చేశారు. ఆఖరికి ఆరుగురు మాత్రమే నావెంట ఉన్నారు. కానీ నేను నిరాశ చెందలేదు. పార్టీని బలపరిచా. నన్ను వెన్నుపోటు పొడిచినవారు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. నాకు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఫోన్ చేశారు. నేను ఈ రోజు జరిగిన పరిణామాల పట్ల చింతించట్లేదు.' అని శరద్ పవార్ అన్నారు.

తిరుగుబావుటా కొత్తేం కాదు..

పార్టీపై తిరుగుబాటు బావుటా ఎగరేయడం అజిత్‌కు కొత్తేమీ కాదు. ఆయన 2019లోనూ పవార్‌ను వీడి బీజేపీ పంచన చేరారు. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే ఆ ముచ్చట నాలుగు రోజులలోనే ముగిసింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొని తిరిగి ఎన్సీపీలో చేరారు. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన పార్టీల కూటమి 'మహా వికాస్ అఘాడీ' ప్రభుత్వంలో కూడా ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే గత సంవత్సరంలో ఆయన మరోసారి పవార్‌పై అలిగారు. పార్టీ జాతీయ సమావేశాల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. అప్పటి నుంచి పార్టీలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా తయారైంది. ఎన్సీపీ అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్నట్టు శరద్ పవార్ ఇటీవల ప్రకటించగానే ఆ పదవి తనకే దక్కుతుందని అజిత్ ఆశించారు. అయితే అజిత్‌ను పార్టీ వీడకుండా నిలువరించేందుకే పవార్ రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించారని వార్తలు వచ్చాయి. అయితే చివరికి పవార్ తన నిర్ణయాన్ని మార్చుకోవడంతో అజిత్ ఆశలు అడియాసలయ్యాయి. పైగా కుమార్తె సుప్రియను, రాజ్యసభ సభ్యుడు ప్రఫుల్ పటేల్‌ను ఆయన పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమించారు.

దీంతో అజిత్‌లో మరింత అసంతృప్తి చెలరేగింది. ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేస్తానని, కార్యకర్తగా కొనసాగుతానని ప్రకటించారు. ఎన్సీపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముంబయిలో జరిగిన కార్యక్రమంలో పవార్, సీనియర్ నేతల సమక్షంలో ఆయన మాట్లాడుతూ చాలా పదవులు నిర్వహించానని, పార్టీ కోసం అనేక సంవత్సరాలు పనిచేశానని, ప్రతిపక్ష నేత పదవిని తాను కోరలేదని చెప్పారు. పార్టీ ఎమ్మెల్యేల కోరికపై చేపట్టిన ఈ పదవిని వదులుకుంటున్నానని ప్రకటించారు.

పవార్ ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు అజిత్ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1999లో పవార్ కాంగ్రెస్‌ను వీడి ఎన్సీపీని స్థాపించినప్పుడు అజిత్ ఆయన వెంటే నడిచారు. విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. అశోక్ చవాన్, సుశీల్ కుమార్ షిండే, పృథ్వీరాజ్ చౌహాన్ మంత్రివర్గాలలో నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, జల వనరులు, ఆర్థిక శాఖలను నిర్వహించారు. 2004 అసెంబ్లీ ఎన్నికలలో ఎన్సీపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ముఖ్యమంత్రి పదవిని భాగస్వామ్యపక్షమైన కాంగ్రెస్‌కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయాన్ని అజిత్ వ్యతిరేకించారు. 2009లో సుప్రియా సూలే రాజకీయాలలో ప్రవేశించి పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేశారు. దీంతో ఎన్సీపీ కుటుంబంలో నాయకత్వం కోసం పోరాటం మొదలైంది. పవార్ పెద్ద మేనల్లుడు రోహిత్ పవార్ రాజకీయ ప్రవేశంతో అది మరింత ముదిరింది.

2012లో జలవనరుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నీటి పారుదల ప్రాజెక్టులలో అవినీతిపై ఆరోపణలు రావడంతో ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో పార్టీలో కలకలం రేగింది. పదవులకు రాజీనామా చేస్తామని ఎన్సీపీ మంత్రులు హెచ్చరించడంతో ప్రభుత్వం సంక్షోభంలో పడింది. అయితే సీనియర్ల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనను, పవార్‌ను ఇరికించడంపై గత అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది వారాల ముందు అజిత్ నిప్పులు చెరిగారు. ఈ కేసు తన మనసును గాయపరిచిందని అంటూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం ఇది ఐదోసారి. 2019లో దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో ఆ బాధ్యతలు చేపట్టగా ఆ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వంలోనూ, ఇప్పుడు ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలోనూ ఆ బాధ్యతలు స్వీకరించారు. 'ఇప్పటి వరకూ ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఇప్పుడు ట్రిబుల్ ఇంజిన్ ప్రభుత్వం అయింది' అని షిండే వ్యాఖ్యానించారు.

మహారాష్ట్రకు త్వరలో కొత్త ముఖ్యమంత్రి

మహారాష్ట్ర ప్రభుత్వంలో అజిత్ పవార్ చేరడం..ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి పదవి కోల్పోవడానికి నాంది అని శివసేన (ఉద్ధవ్ గ్రూపు) నాయకులు సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రకు త్వరలోనే కొత్త ముఖ్యమంత్రి వస్తారని ఆయన చెప్పారు. బీజేపీతో అజిత్ జట్టు కడతారని తమకు ముందే తెలుసునని ఆయన పేర్కొన్నారు.

వెంటాడుతున్న ఈడీ కేసులు

గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన పనులకు మద్దతు ఇచ్చేందుకే బీజేపీతో చేతులు కలిపానని అజిత్ విలేకరులకు చెప్పారు. ఆ సమయంలో సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజబల్ అక్కడే ఉన్నారు. అజిత్, భుజబల్, ప్రఫుల్‌పై ప్రస్తుతం ఈడీ కేసులు నడుస్తున్నాయి. కొంతకాలం క్రితం ముంబయిలో ప్రఫుల్‌కు చెందిన కొన్ని ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన హసన్ ముష్రిఫ్ పైన కూడా ఈడీ కేసులు ఉన్నాయి. అయితే ఆయన అరెస్ట్‌పై బాంబే హైకోర్టు స్టే ఇచ్చింది. భుజబల్‌పై ఈడీ కేసు ఉందని, ఆయనను జైలుకు పంపేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, అయితే ఇప్పుడు ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారని శివసేన (ఠాక్రే) నేత సంజయ్ రౌత్ ఎద్దేవా చేశారు.

6 నుంచి సమ్మెలోకి...

(మొదటిపేజీ తరువాయి)

ఎస్.యజ్ఞనారాయణ(టీజీకేబీయూ), కన్వీనర్లు బి.వెంకటరాజం (ఏఐటీయూసీ), పి.అరుణ్‌కుమార్(ఐఎఫ్‌టీయూ), సీహెచ్. వెంకటయ్య (సీఐటీయూ), పి.శివబాబు(ఐఎఫ్‌టీయూ), ఆర్‌కే. నాయుడు(టీజీకేబీయూ), ఎస్.దాసు(ఐఎఫ్‌టీయూ), టి.నర్సింహారెడ్డి(ఏఐటీయూసీ), ఆర్.మధుసూదన్‌రెడ్డి(ఐఎఫ్‌టీయూ), యాదయ్య(ఐఎఫ్‌టీయూ), జె.వెంకన్న (ఐఎఫ్‌టీయూ), నాయకులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పారిశుధ్యం ఉంచడంలోనూ, తాగునీటిని సరఫరా చేయడంలోనూ, ఊరికి వెలుగులు అందించడంలోనూ, రాతపనుల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్న 60 వేల మంది కార్మికులు, ఉద్యోగుల సమస్య రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. జీపీ కార్మికులు రూ.9,500 వేతనంతో ఎట్లా బతుకుతారని నిలదీశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 ఇవ్వాలని కోరారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. సమ్మెలోకి వెళ్తామని జూన్ ఐదో తేదీన పంచాయతీరాజ్ కమిషనర్‌కు నోటీసు ఇస్తే ఇప్పటివరకూ పిలిచి సమస్యలపై చర్చించకపోవడం దుర్మార్గమన్నారు. మోరీలు తీసోసేళ్లు, చెత్తఎత్తిపోసేటోళ్లని చిన్నచూపు చూపటం సరిగాదనీ, వారు మూడు రోజులు పనిచేయకపోతే ఊర్లన్నీ కంపరంగా తయారవుతాయని హెచ్చరించారు. రాష్ట్ర సర్కారు సమస్యలను పరిష్కరించేదాకా కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే సమ్మెకు రక్ష అని చెప్పారు. ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న క్రమంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే సమ్మెకు గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు ఉద్యోగ, కార్మిక వర్గాలు మద్దతు తెలపాలని కోరారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు పెంచడానికి వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండ జిల్లాలోని ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో తొలి పీఆర్‌సీ గడువు జూన్ 30న ముగిసిందని, రెండో పీఆర్‌సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు కలిగించే విధంగా కమిటీని నియమించి మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు వెంటనే హైకోర్టు స్టే తొలగింపజేసి బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలన్నారు. ఐదేండ్ల నుంచి బదిలీలు లేవని, ఎనిమిదేండ్ల నుంచి పదోన్నతులు లేకపోవడంతో.. పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా నేటికీ పాఠశాలలో పుస్తకాల పంపిణీ సరిగా జరగడం లేదని, విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, దుస్తులు సరఫరా చేయాలని అన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ నియమించాలని, పాఠశాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జులై 23న జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం ఆధ్వర్యంలో జరిగే జాతీయ స్థాయి కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కె. సోమశేఖర్ మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గురుకులాలు, పాఠశాలలు అన్నింటినీ ఒకే సమయ పాలన అమలు చేయాలని కోరారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, పెండెం రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్ రవీందర్ రాజు, ఎస్. జ్యోతి, జిల్లా కోశాధికారి డి. కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు శశిధర్ రెడ్డి, స్టాలిన్ బేగ్, డి. నవీన్ కుమార్, పి. చంద్రయ్య తిరునాహరి శ్రీనివాస్, సిహెచ్ లింగారావు, కే మోజేష్, అజ్మీరా రాజారాం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. సదానందం, సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సమరమే...

(మొదటిపేజీ తరువాయి)

కబ్జాకోరులు ఆక్రమిస్తే..వారిపై ఎలాంటి కేసులు లేవని చెప్పారు. దిక్కుమొక్కులేని జనం తలదాచుకునేందుకు గుడిసెలేసుకుంటే..తప్పుడు కేసులు పెడుతున్నారనీ, ఆడ, మగ తేడా లేకుండా జైళ్లకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడక్కడ క్రిమినల్ కేసులు కూడా పెడుతున్నారని చెప్పారు. కబ్జాదారుల మోచేతి నీళ్ల తాగటం వల్లనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై పేదలపై కక్షగట్టారని విమర్శించారు. గుడిసెవాసుల నివాస స్థలాలకు ఎలాంటి దారీ, వెలుతురు లేదనీ, మున్సిపల్ అధికారులు కావాల్సిన సౌకర్యాలు కల్పించటం లేదని చెప్పారు. పైగా వారిని పశువుల కంటే హీనంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డులకు జాగాలు కేటాయిస్తున్న సర్కార్..మనుషులు జీవించేందుకు జాగాలు ఇవ్వక పోవటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. భూములకు విలువ పెరిగిందని చెబుతున్న ప్రభుత్వం..మనుషుల విలువను ఎందుకు గుర్తించటం లేదని ప్రశ్నించారు. అణచివేత, బెదిరింపులతో పేదల ఉద్యమాలను ఆపాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే గిరిజన సామాజిక తరగతికి చెందినవాడై ఉండి కూడా పేద గిరిజనులను బెదిరిస్తున్నారనీ, కేసులు పెట్టిస్తానంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. పరిస్థితులు ఎప్పుడూ ఒకే తీరుగా ఉండబోవని గుర్తు చేశారు. రాష్ట్రంలో గూడులేని లక్షలాది మంది పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం పేరుతో ప్రజల ఆలోచనలను నేతలు తప్పుదారి పట్టిస్తున్నారని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఆర్థిక సాయంతో ఇండ్ల నిర్మాణానికి చేయూతనివ్వాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉండేందుకు ఇండ్లు కావాలని కోరుకోవటం రాజ్యాంగ కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. గుడిసెవాసులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలనీ, తప్పుడు వాదనలు ఆపాలని డిమాండ్ చేశారు. నేటి మహాధర్నాల్లో పేదలంతా పాల్గొనాలని వీరయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మెయింటెనెన్స్ ఎఫెక్ట్..

- 50కిపైగా రైళ్ల సర్వీసులు రద్దు
- జంట నగరాల్లో 22 ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు : దక్షిణ మధ్య రైల్వే

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగు రాష్ట్రాలు సహా ఇతర ప్రాంతాలకు సర్వీసులందించే పలు రైళ్ల సర్వీసులను వారం రోజుల పాటు రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లు.. విజయవాడ, గుంటూరు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల నిర్వహణ పనుల నేపథ్యంలో భారీ సంఖ్యలో రైళ్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు రద్దు చేస్తున్న రైలు సర్వీసుల జాబితాలను విడుదల చేసింది. దాదాపు 50కి పైగా రైళ్లను.. వారం రోజుల పాటు రద్దు చేయగా.. ఎనిమిది రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. మరో ఐదు రైళ్ల సమయాల్లో తాత్కాలికంగా రీషెడ్యూల్ చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్.రాకేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇవే కాకుండా జంట నగరాల్లో సర్వీసులందించే 22 ఎంఎంటీఎస్ రైళ్ల సర్వీసులనూ రద్దు చేసినట్టు తెలిపారు.

ఖరీదైన తప్పులు

- సీయూఈటీ-యూటీ ప్రొవిజనల్ ఆన్సర్ కీలలో అధిక సంఖ్యలో లోపాలు

న్యూఢిల్లీ : ఈ ఏడాది కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్-అండర్ గ్రాడ్యుయేట్ (సీయూఈటీ-యూజీ)కు సంబంధించి విడుదల చేసిన ప్రొవిజనల్ ఆన్సర్ కీలు వివాదాన్ని రేపుతున్నది. కీలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తప్పులను గుర్తించారు. ఇది వారిలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)పై వారు తమ కోపాన్ని వెళ్లగక్కారు. అభ్యర్థుల నుంచి డబ్బులు దండుకోవటానికి తప్పులతో కూడిన కీలను ఉద్దేశపూర్వకంగానే విడుదల చేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. వాస్తవానికి అభ్యర్థులు తప్పుగా భావించే ప్రతి జవాబు కీని సవాలు చేయడానికి వారు 'ప్రాసెసింగ్ ఫీజు'గా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. అయితే విడులైన కీలలో అనేక తప్పులుండటంతో.. ప్రాసెసింగ్ ఫీజు కింద ఆదాయాన్ని పెంచుకోవటానికి ఎన్‌టీఏ ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాధానాలను విడుదల చేసిందని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపారు. ఒక పదివేల మంది విద్యార్థులు ఆన్సర్ కీని సవాలు చేస్తే, కేంద్ర ప్రభుత్వ పరీక్షా సంస్థ ఎన్‌టీఏకు రూ. 20 లక్షల వరకు ఆదాయం వస్తుందని అంచనా. విద్యార్థుల భవిష్యత్తుతో పని లేకుండా, ఆదాయమే పరమావధిగా వెళ్తున్న ఎన్‌టీఏ తీరును వారు తప్పుబట్టారు. జవాబు కీ తప్పని తేలితే ఎన్‌టీఏ విద్యార్థులకు తిరిగి డబ్బులు చెల్లించాలని తల్లిదండ్రులు చెప్పారు. ఈ ఏడాది మే 21 నుంచి జూన్ 23 మధ్య సీయూఈటీయూజీ పరీక్ష జరిగింది. దీనికి 14.9 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది కూడా తప్పుడు కీల గురించి పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అయితే, సాంకేతిక లోపమంటూ ఎన్‌టీఏ చెప్పింది. ఈ సారి కూడా ఇలాగే తప్పులు దొర్లటం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.

ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పెద్దపీట!

• రాష్ట్ర సంఘాలకు జై షా హామీ



ముంబయి : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ మ్యాచులకు ఆతిథ్యం అందించే అవకాశం కోల్పోయిన రాష్ట్ర క్రికెట్ సంఘాలకు బీసీసీఐ కార్యదర్శి జై షా ఊరట అందించాడు. ఈ ఏడాది అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు భారత్ వేదికగా ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ జరుగనుంది. ప్రపంచకప్‌లో 48 మ్యాచులకు పది వేదికలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ప్రతిష్టాత్మక ప్రపంచకప్ మ్యాచుల కోసం ఇతర స్టేడియాలు సైతం పోటీపడినా.. బీసీసీఐ పది స్టేడియాలనే ఖరారు చేసింది. దీంతో ప్రపంచకప్ మ్యాచులు దక్కని స్టేడియాలకు (రాష్ట్ర క్రికెట్ సంఘాలు) రానున్న ద్వైపాక్షిక సిరీస్‌ల్లో అధిక ప్రాధాన్యత ఉంటుందని జై షా తెలిపారు. ఈ మేరకు ఐసీసీ ప్రపంచకప్ షెడ్యూల్ విడుదలకు ముందు రాష్ట్ర క్రికెట్ సంఘాలతో జై షా సమావేశమయ్యారు. ప్రపంచకప్ ఆతిథ్య వేదికలు ధర్మశాల, అహ్మదాబాద్, న్యూఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూర్, లక్నో, హైదరాబాద్, కోల్‌కత, పుణెలు ద్వైపాక్షిక సిరీస్ మ్యాచులపై ఆశలు వదులుకునేందుకు అంగీకరించినట్టు సమాచారం. వార్మప్ మ్యాచులు వేదికగా నిలువనున్న గువహటి, తిరువనంతపురం సైతం ద్వైపాక్షిక సిరీస్‌ల్లో అధిక ప్రాధానత్య దక్కించుకోనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర క్రికెట్ సంఘాలకు జై షా ఓ లేఖ రాశారు. హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మూడు మ్యాచులతో పాటు రెండు పాకిస్థాన్ వార్మప్ మ్యాచులకు సైతం వేదికగా నిలువనుంది. హైదరాబాద్‌లో అక్టోబర్ 6 నుంచి ప్రపంచకప్ మ్యాచులు జరుగుతాయి.

7న తుది నిర్ణయం : ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్ల ప్రాతినిథ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ నెల 7న తుది నిర్ణయం తీసుకోనుంది. ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అపెక్స్ కౌన్సిల్ శుక్రవారం సమావేశం కానుంది. పలు కీలక అంశాలు ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. ఆసియా క్రీడలకు ద్వితీయ శ్రేణి జట్టును పంపించేందుకు బీసీసీఐ గతంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయినా, ఆసియా క్రీడల ప్రాతినిథ్యంపై అపెక్స్ కౌన్సిల్ భేటి నిర్ణయమే ఫైనల్ కానుంది. ప్రపంచకప్ వర్కింగ్ గ్రూప్‌ను అపెక్స్ కౌన్సిల్ భేటిలో ఖరారు చేసే అవకాశం కనిపిస్తుంది.



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టోర్నీల్లో మన అథ్లెట్ల మెరుపులతో క్రీడా రంగంలో తెలంగాణ అగ్రపథాన దూసుకెళ్తుందని గొప్పలు చెబుతున్న క్రీడామంత్రిత్వ శాఖ.. ఆ క్రీడాకారులను పతక విజేతలుగా తీర్చిదిద్దుతున్న కోచ్‌ల కష్టాలు పట్టించుకోవటం లేదు. శాట్స్ కాంట్రాక్టు కోచ్‌లు గత 30 ఏండ్లుగా క్రమబద్ధీకరణ కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగిసినా.. శాట్స్ కోచ్‌ల జీవితాల్లో వెలుగు కరువైంది.

కోచ్‌ల క్రమబద్ధీకరణ ఇంకెప్పుడు?

• 30 ఏండ్లుగా శాట్స్ కాంట్రాక్టు కోచ్‌ల ఎదురుచూపు
• నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న క్రీడాశాఖ మంత్రి, అధికారులు

నవతెలంగాణ-హైదరాబాద్

శాట్స్ కాంట్రాక్టు కోచ్‌ల మూడు దశాబ్దాల వ్యథ కొనసాగుతున్నది. 30 ఏండ్లుగా క్రీడా రంగం అభివృద్ధికి కృషి చేస్తున్న కోచ్‌లకు క్రీడాశాఖ, శాట్స్‌లో సరైన గుర్తింపు లభించటం లేదు. రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు కోచ్‌లు ఎన్నో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినా.. ప్రయోజనం దక్కలేదు. పరిస్థితి సద్దుమణిగేందుకు అప్పటికప్పుడు హామీలు గుప్పిస్తున్న క్రీడాశాఖ మంత్రి.. క్రమబద్ధీకరణను నిర్లక్ష్యం చేస్తున్నారని కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, క్రీడామంత్రిత్వ శాఖకు సందీప్ కుమార్ సుల్తానియా ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పంజాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో పని చేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు పేస్కేలు వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 11ని జారీ చేసింది. వారి డిమాండ్లను నెరవేర్చడంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవ తీసుకున్నారు. కానీ, క్రీడాశాఖ మంత్రి కాంట్రాక్టు కోచ్‌ల క్రమబద్ధీకరణ అంశంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కోచ్‌లు వాపోతున్నారు.

30 ఏండ్ల గోస : 1993, 1999, 2009లో మూడు దఫాలు నోటిఫికేషన్ ద్వారా 25 మంది కోచ్‌లను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) నియమించింది. విద్యార్హతలు, ప్రత్యేక అర్హతలు సహా రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం ఈ నియామకాలు జరిగాయి. ఈ మూడు నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన కోచ్‌లను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. తెలంగాణలో మాత్రం కాంట్రాక్టు కోచ్‌లుగానే కొనసాగుతున్నారు. వీరిలో 1993, 1999 బ్యాచ్‌కు చెందిన కోచ్‌లు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ మినహా అన్ని బెనిఫిట్స్ పొందుతున్నారు. కాంట్రాక్టు కోచ్‌లను క్రమబద్ధీకరించాలని న్యాయస్థానాలు సైతం స్పష్టమైన తీర్పులిచ్చినా.. క్రీడాశాఖలో ఎటువంటి కదలిక లేదు.

రూల్స్ పేరిట కాలయాపన : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1994లో ఇచ్చిన యాక్ట్ 2ను సాకుగా చూపి కాంట్రాక్టు కోచ్‌లను రెగ్యులరైజ్ చేసేందుకు శాట్స్ ఉన్నతాధికారులు సాకులు చెబుతున్నారు. ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా నేరుగా విధుల్లోకి వచ్చిన వారికి మాత్రమే యాక్ట్ 2 వర్తిస్తుంది. ఇక రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) షెడ్యూల్ 9 సంస్థ. ఈ సంస్థలకు అసలు యాక్ట్ 2 వర్తించదు. అయినా, డిప్యూటేషన్‌పై క్రీడాశాఖలో పని చేస్తున్న ఉన్నతాధికారులు వర్తించని నిబంధనల పేరిట కాలయాపన చేస్తున్నారని కాంట్రాక్టు కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆసియా క్రీడలకు ఇషా సింగ్

• బాక్సర్ నిఖత్ జరీన్ సైతం..



హైదరాబాద్ : తెలంగాణ యువ షూటర్, జూనియర్ ప్రపంచకప్ చాంపియన్ ఇషా సింగ్ ఆసియా క్రీడలకు ఎంపికైంది. సెప్టెంబర్ 23 నుంచి చైనాలోని హాంగ్జౌలో జరుగనున్న ఆసియా క్రీడలకు భారత రైఫిల్ సంఘం (ఎన్ఆర్ఏఐ) ఆదివారం జట్టను ప్రకటించింది. పిస్టల్ షూటింగ్ విభాగంలో ఇషా సింగ్ జట్టులో చోటు సాధించింది. ఆసియా క్రీడల్లో పోటీపడనున్న షూటింగ్ బృందంలో ఇషా సింగ్ అత్యంత పిన్న వయస్కురాలు. మహిళల ఎయిర్ పిస్టల్ విభాగం, 25 మీటర్ల మహిళల స్పోర్ట్స్ పిస్టల్ విభాగం సహా ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఇషా సింగ్ చోటు దక్కించుకుంది. భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ సైతం ఆసియా క్రీడల్లో పంచ్ విసరనుంది. తెలంగాణ స్టార్ మహ్మద్ హుసాముద్దీన్ గాయంతో ఆసియా క్రీడలకు దూరం కాగా.. తెలంగాణ సూపర్‌స్టార్ నిఖత్ జరీన్ మహిళల 50 కేజీల విభాగంలో ఆసియా స్వర్ణం కోసం పోటీపడనుంది.

యూకీ బాంబ్రికి ఏటీపీ టైటిల్

• మల్లోర్కా చాంపియన్‌షిప్స్ 2023



న్యూఢిల్లీ : భారత టెన్నిస్ ఆటగాడు యూకీ బాంబ్రి కెరీర్ తొలి ఏటీపీ టైటిల్ సాధించాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు లాయిడ్ హారిస్ భాగస్వామిగా డబుల్స్ విభాగంలో నిలకడగా రాణిస్తున్న యూకీ బాంబ్రి.. తాజాగా స్పెయిన్‌లోని శాంట పోన్సాలో జరిగిన మాల్లోర్కా చాంపియన్‌షిప్స్‌లో పురుషుల డబుల్స్ టైటిల్ సాధించాడు. ఏటీపీ 250 టోర్నీ ఫైనల్లో 6-3, 6-4తో రాబిన్ హాసే, ఫిలిప్ జోడీపై బాంబ్రి, లాయిడ్ జోడీ వరుస సెట్లలో విజయం సాధించారు. ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 75వ స్థానంలో కొనసాగుతున్న యూకీ బాంబ్రి.. ఈ విజయంతో కెరీర్ ఉత్తమ 58వ ర్యాంక్ సాధించనున్నాడు.

వికలాంగుల చారిటీ మ్యాచ్‌లో
ఇండియా ఎలెవన్ గెలుపు

బహుమతులు అందజేసిన శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్ : నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్)లో భాగంగా మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటి) క్యాంపస్‌లో నిర్వహించిన వికలాంగుల మహిళల చారిటీ క్రికెట్ టీ20 మ్యాచ్‌లో భారత ఎలెవన్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజబహదూర్ వెంకట రామరెడ్డి ఉమెన్స్ కాలేజ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 95 పరుగులు చేయగా.. భారత ఎలెవన్ 11 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. చారిటీ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల దివ్యాంగుల జట్టుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, ఎంఎల్ఆర్ఐటి చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డిలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ.. 'వికలాంగుల క్రికెట్ చారిటీ నిర్వహణకు ముందుకొచ్చిన ఎంఎల్ఆర్ఐటి విద్యా సంస్థలకు అభినందనలు. శారీరక స్థితి చూసి కలత చెందకుండా.. కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని మహిళా క్రికెటర్లకు ఇవే నా అభినందనలు. అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అద్భుతాలు సృష్టించగలరు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని' అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటి సిబ్బంది, భారత దివ్యాంగ క్రికెట్ బోర్డు ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లార్డ్స్ టెస్టులో ఆసీస్ గెలుపు

371 ఛేదనలో ఇంగ్లాండ్ 327 ఆలౌట్



లండన్ : యాషెస్ సిరీస్‌పై ఆస్ట్రేలియా పట్టు బిగించింది. వరుసగా రెండో టెస్టులో విజయం సాధించి సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. లార్డ్స్ టెస్టు ఆఖరు రోజు ఆటలో హైడ్రామాకు తెరదించిన కంగారూలు ఆతిథ్య ఇంగ్లాండ్‌ను 327 పరుగులకే కుప్పకూల్చారు. 371 పరుగుల ఛేదనలో తడబడిన ఇంగ్లాండ్.. 43 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఓపెనర్ బెన్ డకెట్ (83), కెప్టెన్ బెన్ స్టోక్స్ (155) పోరాడినా ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు. అయితే, జానీ బెయిర్‌స్టో (10) వివాదాస్పద రీతిలో అవుట్ చేసిన ఆసీస్.. సరికొత్త చర్చకు తెరతీసింది. 12 బంతుల్లో రెండు ఫోర్లతో 10 పరుగులు చేసిన బెయిర్‌స్టో.. 51వ ఓవర్లో ఆఖరు బంతిని వదిలేసి.. తర్వాతి ఓవర్‌కు సిద్ధమవుతూ క్రీజు వదలి నాన్‌స్ట్రయికర్ బెన్ స్టోక్స్ వైపు కదిలాడు. ఆసీస్ వికెట్ కీపర్ కేరీ వెంటనే వికెట్లను పడగొట్టి స్టంపౌట్‌కు అప్పీల్ చేశాడు. అంపైర్ బెయిర్‌స్టోను అవుట్‌గా ప్రకటించటంతో ఛేదనలో ఇంగ్లాండ్ గెలుపు అవకాశాలు దారుణంగా దెబ్బతిన్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 416 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 279 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులే చేసి విలువైన ఆధిక్యం కోల్పోయింది. ఇంగ్లాండ్, ఆసీస్ యాషెస్ సిరీస్ మూడో టెస్టు ఈ నెల 6 నుంచి లీడ్స్‌లో జరుగనుంది.



పవన్, యుక్తి తరేజ, నాగశౌర్య, సుధాకర్ చెరుకూరి

రంగబలి బ్లాక్‌బస్టర్ ఖాయం

హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి కాంబోలో రూపొందుతున్న చిత్రం 'రంగబలి'. ఎస్ఎల్‌వి సినిమాస్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యుక్తి తరేజ కథానాయికగా నటిస్తోంది. ఈనెల 7న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరో నాగశౌర్య మాట్లాడుతూ,'చాలా నమ్మకంగా చెబుతున్నాను. ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. నాకు ఈ సినిమా నుంచి బ్లాక్‌బస్టరే కావాలి. చాలా మంచి సినిమాని ప్రేక్షకులకు, అభిమానులకు ఇవ్వబోతున్నాననే నమ్మకం ఉంది. ఇప్పటివరకూ సుధాకర్‌కి వచ్చిన లాభాలు కంటే ఈ సినిమాకి వచ్చిన లాభాలు ఎక్కువగా ఉంటాయని ఆశిస్తున్నాను' అని చెప్పారు.'ఈ సినిమాలో శౌర్య హీరోయిజం, ఎమోషన్ కొత్తగా చూస్తారు. నిర్మాత ఎక్కడ రాజీపడకుండా తీశారు. వంశీ, దివాకర్ మణి బ్రిలియంట్ వర్క్ చేశారు. యుక్తి చాలా చక్కగా నటించింది. పవన్ సిహెచ్ మంచి పాటలు ఇచ్చారు. ఈ సినిమాని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు' అని దర్శకుడు పవన్ బాసంశెట్టి తెలిపారు. యుక్తి తరేజ మాట్లాడుతూ, 'దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. శౌర్యతో కలసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈనెల 7న అందరూ సినిమాని థియేటర్‌లో చూడండి' అని అన్నారు. దర్శకుడు కిషోర్ తిరుమల మాట్లాడుతూ, 'ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే ఖచ్చితంగా మన ఊరిని గుర్తు తెచ్చి, ఆకట్టుకునే సినిమాలా అనిపిస్తుంది. సొంత ఊరు చాలా ప్రత్యేకం. నిజానికి నా పేరు కిషోర్. తిరుమల అనేది మా ఊరు పేరు. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

నవచిత్రం

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'అన్నపూర్ణ ఫోటో స్టూడియో ట్రైలర్ బాగుంది. రంగమ్మ అనే పాట రెట్రో ఫీలింగ్‌ను ఇచ్చింది. టీజర్ కూడా బాగా నచ్చింది. ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఈనెల 21న ఈ సినిమా థియేటర్లో వస్తోంది. అందరూ తప్పక చూడండి. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. బిగ్ బెన్



థ్రిల్ చేసే ట్విస్టులు

స్టూడియోస్ నా కెరీర్‌లో ఎంతో ఇంపార్టెంట్. బిగ్ బెన్ స్టూడియోస్ వల్లే 'పెళ్లి చూపులు' సినిమా రిలీజ్ అయింది' అని తెలిపారు.

'విజయ్ ఎప్పుడూ కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తూనే వస్తున్నారు. రెట్రో ఫీలింగ్‌ను తీసుకురావాలనే ఇలాంటి బ్యాక్‌డ్రాప్‌ను ఎంచుకున్నాం. మంచి సంగీతం ఈ సినిమాకు లభించింది. ప్రథమార్థం అంతా ఎంతో ఫన్నీగా ఉంటుంది. సెకండాఫ్ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది' అని నిర్మాత యశ్ రంగినేని అన్నారు. దర్శకుడు చెందు ముద్దు మాట్లాడుతూ, 'ఫస్ట్ హాఫ్ అంతా కామెడీ, ఫన్‌గా నడుస్తుంది. సెకండ్ హాఫ్‌లో ట్విస్టులుంటాయి. సంక్రాంతి హాలీడేలకు ఎంజాయ్ చేసినట్టుగా ఉంటుంది. పాటలు బాగా వచ్చాయి' అని చెప్పారు.

బాధ్యతని పెంచిన విజయం

ఈ మధ్యకాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా లేకుండా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆసక్తికరమైన కథతో తెరకెక్కించిన 'భీమదేవర పల్లి బ్రాంచ్' అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అభిరుచిగల దర్శకుడిగా రమేష్ చెప్పాల మంచి మార్కులు సొంతం చేసుకున్నారు. గతంలో ఆయన 'మీ శ్రేయోభిలాషి, బేవర్స్' వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు పూర్తి స్థాయి తెలంగాణ నేపథ్యం ఉన్న 'భీమదేవరపల్లి బ్రాంచి' సినిమాతో సినీ, రాజకీయ ప్రముఖుల ప్రశంసలు పొందారు. ఈ సినిమా చూస్తుంటే మంచి మలయాళం, తమిళ సినిమా చూసిన ఫీల్ ఉంది. 'భీమదేవరపల్లి అనే ఒక గ్రామానికి సంబంధించిన బ్యాంక్ బ్రాంచ్ నేపథ్యంగా జరిగే కథ. రాజకీయ నాయకులు చేసే హామీలు నమ్మి ఒక అమాయక పేదవాడు ఆశ పెట్టుకుంటే ఏం జరుగుతుంది అనేది కథాంశం. ఒక రిమోట్ విలేజ్‌లో ఎక్కువ మంది ఉచిత పథకాల మీద ఆధారపడి బతుకుతుంటారు. ఒక పథకం ప్రకటనలో ఉన్న గందరగోళం వల్ల మధ్యవర్తుల వల్ల అది వేరే రకంగా పోర్ట్రైట్ చేయబడితే పర్యవసనాలు ఎలా ఉంటాయనేది రచయిత- దర్శకుడు రమేశ్ చెప్పాల ఈ చిత్రంలో డిస్కస్ చేశారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం. సినిమా చూస్తున్న ప్రేక్షకులకు రెండు గంటలు వాళ్ళ సొంత ఊరికి వెళ్లి.... తమ వాళ్లను కలిసి మాట్లాడిన అనుభూతి కలుగుతుంది. ఈ సినిమాని నియోరియలిజం జోనర్‌లో తెరకెక్కించారు. వాస్తవ సంఘటన ఆధారంగా చేసుకుని సహజంగా చిత్రీకరించడం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణ. భీమదేవరపల్లి బ్రాంచి సినిమా పూర్తి రూటెడ్ తెలంగాణ స్లాంగ్‌లో ఉంది. ఈమధ్య తెలంగాణ సినిమాలు హిట్ అవుతున్నాయి.. ఈ సినిమా కూడా జాబితాలో చేరడం ఆనందంగా ఉంది. ప్రేక్షకులు నవ్వితే నాకు ఇష్టం. ప్రేక్షకులు కన్నీళ్ల పెట్టుకుంటే నాకు ఇష్టం. సినిమాలో కథ ఏదైనా చెప్పడం నాకు ఇష్టం. సినిమాకు వచ్చిన ప్రేక్షకుడ్ని వెళ్లేటప్పుడు మరింత ఆనందంగా ఉంచడం నాకు ఇష్టం. ఈ సినిమా విజయం మరింత బాధ్యత పెంచింది' అని రమేష్ చెప్పాల అన్నారు.



రమేష్ చెప్పాల



సుద్దులతో సరి?

సందర్భం ఏదైనా మైనారిటీలపై వివక్షే

• చేష్టలుడిగి చూస్తున్న లౌకిక పార్టీలు

న్యూఢిల్లీ : హిందూ శక్తుల నుంచి పొంచి ఉన్న ప్రమాదానికి దూరంగా ఉండాలని, కేంద్రం తీసుకొస్తున్న సంస్కరణలు తమ అభివృద్ధి కోసమేనని నమ్మాలని మైనారిటీలకు ఉచిత సలహా ఇస్తుంటారు. అంతేకాదు.. తమకు ఏదో అన్యాయం జరుగుతోందన్న భావన నుంచి వారు బయటికి రావాలని, ఒకసారి ఈ ప్రపంచం వైపు చూడాలని కూడా హితవు చెబుతారు. ఈ హితోక్తులు వింటుంటే పదేండ్ల కిందట దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో అవినీతికి వ్యతిరేకంగా గుమిగూడిన వేలాది మంది జనం కండ్ల ముందు కదలాడుతుంటారు. దేశంలో విప్లవం వస్తుందన్న ఆశతో వారంతా అన్నా హజారేను కలుస్తున్న దృశ్యాలు కన్పిస్తాయి. ఆ జనంలో భాగస్వాములు కానివారిపై శాపనార్థాలు కూడా పెట్టారు. అయితే ఆ ప్రదేశంలో నాడు వినిపించిన కొన్ని నినాదాలు మైనారిటీలను ఇబ్బంది పెట్టాయి.

ఈ సందర్భంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమాన్ని కూడా గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్యమంలో విన్పించిన ఓ నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. 'ఆవు మన తల్లి. అబ్దుల్ గఫూర్ దానిని తింటారు'...ఇదీ ఆ నినాదం. ఆ ఉద్యమంలో ముస్లింలు కూడా పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారు. వారిలో కొందరు ఈ నినాదం గురించి జయప్రకాశ్‌తో మాట్లాడారు కూడా. అయితే ఆయన దానిని పెద్దగా పట్టించుకోలేదు. ఇంత పెద్ద ఉద్యమం జరుగుతున్నప్పుడు ముస్లింలు ఇలాంటి చిన్న నినాదాన్ని సహించలేరా అని కూడా కొందరు ప్రశ్నించారు. ఈ ఉద్యమానికి ప్రధాన భూమిక నిర్వహించింది ఆర్ఎస్ఎస్ అనే విషయం అందరికీ తెలిసిందే. ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ ముస్లింలు ఆనాడు ఆర్ఎస్ఎస్‌తో కలిసి ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో ముందుకు కదిలారు. అన్నా హజారే, జయప్రకాశ్ నిర్వహించిన ఉద్యమాలలో మైనారిటీలు కదం తొక్కి సంఘీభావం ప్రకటించినప్పటికీ వివక్ష మాత్రం అలాగే కొనసాగింది.

రామ్ మనోహర్ లోహియా కానివ్వండి, జయప్రకాశ్ నారాయణ్ కానివ్వండి, వీపీ సింగ్ కానివ్వండి... ఈ నాయకులందరితో ముస్లింలు కలిసి నడిచారు. ఈ నేతలందరూ అప్పటి జనసంఘ్, ఇప్పటి బీజేపీ మద్దతు తీసుకుంటున్నారన్న విషయం తెలిసినప్పటికీ మైనారిటీలు పట్టించుకోలేదు. చివరికి అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా మద్దతు తెలిపారు. హిందూ శక్తులు తొలుత ఉద్యమాలకు మద్దతు ఇచ్చే పాత్రకే పరిమితమయ్యారు. కానీ ఇప్పుడో...వారిదే ఆధిపత్యం.

లౌకిక పార్టీలకు సూటి ప్రశ్నలు

ప్రధానంగా ఇక్కడ ఒక ప్రశ్న ఉదయిస్తోంది. మైనారిటీలపై వివక్ష కొనసాగుతున్నప్పటికీ లౌకిక పార్టీలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయి? హిందూ సంస్థలు, పార్టీలకు మద్దతు ఇచ్చే విషయంలో ఎందుకు వెనకడుగు వేయడం లేదు? భయాలను విడనాడి, దేశ ప్రయోజనాల దృష్ట్యా హిందూ శక్తులతో కలిసి సాగాలని ఎందుకు ఉచిత సలహాలు ఇస్తున్నారు?. ఈ ప్రశ్నలకు లౌకిక పక్షాలు సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

భయం భయంగా గడుపుతూ...

సమగ్ర దేశాభివృద్ధి కోసం నరేంద్ర మోడీని దేశ ప్రధానిగా చేయాల్సిన అవసరం ఉన్నదని 2014లో హిందూ శక్తులు వితండవాదనలు చేశాయి. ఈ విషయంలో ప్రజలను అప్రమత్తం చేసిన వారిని తిట్టిపోశాయి. పైగా అందరూ భయాన్ని వీడి, ధైర్యసాహసాలతో ప్రజాస్వామిక నిర్ణయాన్ని తీసుకోవాలని సుద్దులు చెప్పాయి. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచాయి. కానీ ఏం జరిగింది? హిందూ మతోన్మాద శక్తులు విజృంభించాయి. ముస్లింలు, క్రైస్తవులు భయానక వాతావరణంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. వందేమాతర గీతం ఆలపించాలని, జై శ్రీరామ్ అనాలని హిందువులను ఎవరూ బలవంతం చేయరు. ఒక హిందువు మాంసం తిన్నా, దానిని వండినా ఎవరూ దాడి చేసి హతమార్చరు. ముస్లిం బాలికను వివాహం చేసుకునే హిందువును ఎవరూ అరెస్ట్ చేయరు. ఒక్క హిందువు ఇంటిని కూడా బుల్‌డోజర్లతో కూల్చరు. కానీ జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ తమపై ఎక్కడ దాడులు చేస్తారోనని ముస్లింలు భయపడుతున్నారు. ముస్లింలపై హిందువులకు దురభిప్రాయం కలిగేలా మతోన్మాద శక్తులు అనునిత్యం ప్రయత్నిస్తుంటాయి. మైనారిటీల కదలికలపై ఓ కన్నేసి ఉండాలని హెచ్చరిస్తుంటాయి. హిందూ బాలికలను మభ్యపెట్టి లవ్ జిహాద్‌కు పాల్పడుతుంటారని భయపెడతాయి. హిందువులకు దక్కాల్సిన ఉద్యోగాలను కొల్లగొడతారని విష ప్రచారం చేస్తాయి. ఇలాంటి భయానక వాతావరణంలో ముస్లింలు స్వేచ్ఛగా ఎలా జీవించగలరు? భయాందోళనలను విడనాడి, అందరితో ఎలా కలసిపోగలరు?



(ఫైల్)

ఘాటెక్కుతున్న సుగంధ ద్రవ్యాలు

లక్నో : వంట ఇంటిలో ఉపయోగించే సుగంధ ద్రవ్యాల ధరలు అకస్మాత్తుగా పెరగడంతో మధ్యతరగతి ప్రజల బడ్జెట్‌పై ప్రభావం పడుతోంది. జీలకర్ర, లవంగాల ధరలు పేదలు, మధ్యతరగతి వారికి అందుబాటులో లేకుండా పోయాయి. మరోవైపు కూరగాయలు...ముఖ్యంగా టమాటాల ధరలు ఆకాశాన్ని తాకాయి. కిలో జీలకర్ర ధర ఏప్రిల్‌లో రూ.400 ఉంటే ఇప్పుడు రూ.750కి చేరింది. పుచ్చ గింజలు కూడా కిలో రూ. 750 పలుకుతున్నాయి. మూడు నెలల క్రితం వీటి ధర కేవలం రూ.300 మాత్రమే. లవంగాల ధర కూడా పెరిగింది. ఏప్రిల్‌లో కిలో లవంగాల ధర వెయ్యి రూపాయలు ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు చేరింది. దిగుబడి తగ్గడం వల్లనే వీటి ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. బైపర్‌జాయ్ తుపాను కారణంగా రవాణాకు ఆటంకం కలగడం, రుతుపవన వర్షాలు కూడా ఈ పరిస్థితికి కారణమయ్యాయని వారు తెలిపారు. దీంతో డిమాండ్, సరఫరాల మధ్య బాగా తేడా వచ్చింది. ధరల పెరుగుదలపై తామేమీ చేయలేమని వ్యాపారులు నిస్సహాయత వ్యక్తం చేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



పాదయాత్రలో నడుస్తున్న వి.శ్రీనివాసరావు



కళాకారుల ఆటాపాటా



పాదయాత్రలో యువత

భవిత కోసమే 'పోరుకేక'

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిర్వాసిత యువత ఆగ్రహం

రాజమహేంద్రవరం : తమకు, తమ కుటుంబాలకు ఇప్పటి వరకూ జరిగిన అన్యాయంపై 'పోలవరం పోరుకేక మహా పాదయాత్ర' ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వాసిత యువత ప్రశ్నిస్తోంది. దండుకట్టి పోరాటానికి ముందుకు ఉరుకుతోంది. పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినా ఆర్ అండ్ ఆర్‌కు నిధులు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లను త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అండగా నిలుస్తానని ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. గతేడాది వచ్చిన వరదల సమయంలో బాధితులకు కేవలం రూ.2 వేల నగదు, నాలుగు రకాల కూరగాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఈ నేపథ్యంలో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ పోలవరం పోరుకేక మహా పాదయాత్ర సాగుతోంది. గత 12 రోజులుగా సుమారు 300 కిలోమీటర్లకుపైగా దూరం నడిచి రాష్ట్ర రాజధానికి తరలివస్తున్నారు. వారిని 'ప్రజాశక్తి' పలకరించగా తమకు తమ కుటుంబాలకు జరిగిన అన్యాయాన్ని, నేడు జరుగుతున్న పోరాటాన్ని, అనుభవాలను వివరించారు. వారి మాటల్లోనే..

కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల స్ఫూర్తితో...



పోలవరం ముంపు మండలాల ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యేలు కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని 12 రోజులుగా యాత్రలో నడిచి వస్తున్నాను. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే గిరిజనులకు జరిగే నష్టాన్ని ఆనాడే ఆ మహనీయులు వివరించారు. గత వరదలకు మా ఇల్లు నేలమట్టమైంది. ఇప్పటికీ తేరుకోలేకపోయాం. నాలానే అనేక కుటుంబాలు దయనీయ పరిస్థితుల్లో ఏడాదిగా జీవనం గడుపుతున్నాయి.

-మడకం లక్ష్మణరావు, అడవి వెంకన్నగూడెం, విఆర్.పురం మండలం

వృద్ధురాలైన అమ్మను ఒంటరిగా వదిలి...



వృద్ధురాలైన అమ్మను ఒంటరిగా వదిలి పాదయాత్రలో కలిసి వస్తున్నాను. ఈ యాత్ర గోదావరి నిర్వాసితుల గొంతుక అని చెప్పడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నా కష్టాల నుంచి బయటపడేందుకే ఈ పోరాటంలో నడిచి వస్తున్నాను. డిఇడి పూర్తి చేసిన నేను వ్యవసాయ కార్మికునిగా పని చేస్తూ అమ్మను పోషించుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్‌సి తీయకపోవడంతో విలీన మండలాల్లో నాలానే అనేకమంది యువత ఉపాధి పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటూ కాలం గడుపుతోంది.

-ఎం.దారమ్మ, అడవి వెంకన్న గూడెం, విఆర్.పురం మండలం

ప్రశ్నించేందుకే వచ్చాం



మా న్యాయమైన హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు పోలవరం పోరుకేక మహా పాదయాత్ర వేదికైంది. అందుకే మా కుటుంబం నుంచి నాన్న, నేను ఇద్దరం కలిసి యాత్రలో పాల్గొంటున్నాం. పోలవరం నిర్వాసితులను గతేడాది ముంచేసింది గోదావరి వరద కాదు.. ప్రాజెక్టు వరద. నాడు మా ఇల్లు పూర్తిగా దెబ్బతింది. ప్రభుత్వం నుంచి వరద సాయం అందలేదు. సుదీర్ఘకాలం ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొంటూ జీవనం గడపడం లేము.

-గౌరె రాగూర్, మల్లెతోట, చింతూరు మండలం

మహా పాదయాత్రలో నేను సైతం



సిఎం మాట తప్పారు. నాడు ప్రతిపక్ష నేతగా మా ప్రాంతంలో పర్యటించారు. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన మాకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అవన్నీ ఉత్తిమాటలుగానే మిగిలాయి. గత వరదలు నాటి దుర్భర పరిస్థితులు మా కళ్లముందు కదులుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి కనీసం వరద సాయం కూడా అందలేదు. పోరుకేక మహా పాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు నేను సైతం అంటూ పాదయాత్రకు కదిలి వచ్చాను.

-సోడి సింగమ్మ, గూడూరు, చింతూరు మండలం

ప్రభుత్వాన్ని నిలదీస్తాం



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపు మండలాల్లో నివసిస్తున్న యువత భవిష్యత్తు అంధకారంగా మారింది. వారసత్వంగా మాకు ఐదు ఎకరాల భూమి ఉంది. మిర్చి సాగు చేసుకుంటూ మా కుటుంబం జీవనోపాధి పొందుతుంది. పునరావాసం కల్పించలేదు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించలేదు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి మమ్మల్ని గోదాట్లో ముంచేస్తున్నారు. అడవి నుంచి మమ్మల్ని దూరం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లాలి? ఏమి తిని బతకాలి? ఈ ప్రశ్నలు నాలాంటి యువతను వెంటాడుతున్నాయి.

-మడకం నాగమణి, రేపాక, కూనవరం మండలం

ఎంతవరకైనా పోరాటం



మాకు పరిహారం, పునరావాసం లభించే వరకూ పోరాటాన్ని ఆపేది లేదు. 13 రోజులుగా ఈ యాత్రలో నడిచి వస్తున్నాను. ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నా, అది గోదావరి ముంపును మించినది కాదు. కేంద్రం, రాష్ట్రం నాటకాలు ఆడుతున్నాయి. హామీలను నెరవేర్చలేదు.

-సోడే సుమన్, బొజ్జిరాయి గూడెం, కూనవరం మండలం

రాళ్లు... ముళ్లు.. దాటుకుంటూ



రాళ్లు.. ముళ్లు.. దాటుకుంటూ విజయవాడకు చేరబోతున్నాం. ఇప్పటివరకు సుమారు 300కుపైగా కిలోమీటర్లు కాలినడకన నడిచాను. మహిళను కావడంతో ప్రత్యేక సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలను సైతం తట్టుకుని ముందుకు వెళతున్నాను. నాలానే వందలాది మంది మహిళలు ఈ యాత్రలో భాగస్వాములయ్యారు.

-పదం నిర్మల, జగ్గారం గ్రామం, ఎటపాక మండలం

ప్రతి కుటుంబం నుంచీ పోరుకేక



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతున్నాం. ప్రభుత్వం ఇప్పటికీ మాకు పునరావాసం, భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లించలేదు. గ్రామాలను ఖాళీ చేయించే నాటికి 18 సంవత్సరాల నిండిన యువతకు ఆర్ అండ్ ఆర్ ఇస్తామని చెప్పారు. ఆచరణలో మాట తప్పారు.

-కాకా సాయి భగవాన్, మురుమూరు గ్రామం, ఎటపాక మండలం

గోదాట్లో ముంచేస్తే సహించేది లేదు



పరిహారం, పునరావాసం చెల్లించ కుండా గోదాట్లో ముంచేస్తానంటే సహించేది లేదు. గోదావరి వరదల కారణంగా నా రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి సాగుకు దూరమైంది. ఆర్థికంగా చితికిపోవడంతో పెట్టుబడి పెట్టే పరిస్థితులు కూడా లేవు. మా భవిష్యత్తు కాంతిరేఖ ఈ పాదయాత్ర.

-కరటం ప్రకాష్, కొత్తూరు, వేలేరుపాడు మండలం

మా భవిష్యత్తు కోసం పోరాటం



అధికారుల లెక్కల ప్రకారం మా గ్రామం 45వ కాంటూరు పరిధిలో ఉంది. గతేడాది వచ్చిన వరదలకు పూర్తిగా ముంపునకు గురైంది. నాకు ఊహ తెలిసిన తర్వాత ఈ స్థాయిలో వరద రావడం అదే మొదటిసారి. రెండు వారాలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడిపాం. ప్రతి ఏటా చస్తూ బతకడం కష్టం కదా. ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నాను. కాలేజీకి వెళ్లాలి. మా భవిష్యత్తు కోసం జరిగే పోరాటం కావడంతో మా కుటుంబం మొత్తం యాత్రలో కలిసి వస్తోంది.

-కుంజా కావ్య, వసంతవాడ, వేలేరుపాడు మండలం

మహాధర్నాలో నిలదీయనున్నాం

ఆదివాసీలను అడవికి దూరం చేస్తే ఎలా బతకగలం. ప్రాజెక్టుతో మా కుటుంబానికి వారసత్వంగా వచ్చిన 20 ఎకరాల సాగు భూమి కోల్పోతున్నాం. ప్రభుత్వం ఇప్పటి వరకూ పరిహారం చెల్లించలేదు. పాలకులను నిలదీసేందుకు జరిగే ఈ పోరాటంలో మా గ్రామం నుంచి అందరం భాగస్వాములయ్యాం.

-పి.నూకరాజు, పాతదాచారం, కుక్కునూరు మండలం

ప్రభుత్వ నిర్లక్ష్యంపై పోరాటం



తరతరాలుగా భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటూ మా కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణంతో ఇల్లు, భూములు కోల్పోతున్నాం. నాపై ఆధారపడి భార్య, పాప, బాబు ఉన్నారు. ఎలా బతకాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేందుకే ఈ పోరాటం. దీనిలో నేను భాగస్వామినవడం ఆనందంగా ఉంది.

-మేడిపల్లి బాబు, మాధవరం, కుక్కునూరు మండలం

ఉరిమే ఉత్సాహంతో...



పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రలో యువత ఉరికే ఉత్సాహంతో కలిసి వస్తోంది. 13 రోజులుగా వందలాది మంది యువత యాత్రలో భాగస్వామ్యమవడంతోపాటు సంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ముఖ్యంగా మహిళలకు నెలసరి సమస్యలు ఉన్నప్పటికీ ఈ యాత్రలో మనోధైర్యంతో కలిసి వస్తున్నారు. వారి భవిష్యత్తు కోసం జరిగే ఈ పోరాటంలో కష్టాలను దాటుకుంటూ ముందడుగు వేస్తున్నారు. 18 సంవత్సరాలలోపు వారు కూడా ఈ యాత్రలో ఉన్నారు. కొంతమంది మహిళలు చిన్నపిల్లలను ఇంటి వద్ద వదిలి ఈ యాత్రలో భాగస్వాములయ్యారు. ఈ పోరాటం ఓ మైలురాయిగా నిలవనుంది.

-మొడియం నాగమణి, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

పోరాటంలో యువతదే కీలక పాత్ర



పోలవరం నిర్వాసితుల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో యువత కీలక పాత్ర పోషిస్తోంది. ముంపు మండలాల నుంచి వేలాది మంది యువత తరలివస్తున్నారు. గ్రామాలను ఖాళీ చేయించే నాటికి 18 సంవత్సరాలు లెక్కగా తీసుకోవాల్సిన స్థానంలో నోటిఫికేషన్ ప్రక్రియను ప్రామాణికంగా ప్రభుత్వం తీసుకుంటోంది. దీనివల్ల మిగిలిన మండలాల్లో సుమారు 1500కు పైగా యువత నష్టపోతున్నారు.

-పులి సంతోష్, గిరిజన సంఘం రంపచోడవరం జిల్లా కార్యదర్శి

అంగన్‌వాడీ వర్కర్‌ను వేధించిన వైసిపి నేతలను అరెస్ట్ చేయాలి

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

అమరావతి : అంగన్‌వాడీ కార్యకర్తను వేధింపులకు గురిచేసి, ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బేబీరాణి, కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా పామర్రు ప్రాజెక్టు పరిధిలోని పారుపూడి మండలం గురివిందగుంట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ వర్కర్ అన్నపూర్ణను వేధింపులకు గురిచేసిన వైసిపి నాయకులు వేమూరి మోహన్, వేమూరి సత్యనారాయణ, దారం జోజిబాబును వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

23న అగ్నికుల క్షత్రియుల ప్రజాసింహగర్జన

అమరావతి : అగ్నికుల క్షతియులకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడలో ఈనెల 23న రామచంద్ర యాదవ్ నాయకత్వాన ప్రజా సింహగర్జన సభ నిర్వహించనున్నట్లు అగ్నికుల క్షత్రియ జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు పేర్కొన్నారు. హైదరాబాద్ ఫిలిమ్‌నగర్‌లోని ఫంక్షన్ హాలులో సాంబశివరావు, ప్రతినిధుల బృందం రామచంద్ర యాదవ్‌ను ఆదివారం కలిసి తమ సమస్యలను వివరించారు. ఆయనను కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాడి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జల్లా రామచంద్రరాజు, ఉపాధ్యక్షులు గాడి రవి, సేరు రాజు, కోశాధికారి గాడి నరసింహస్వామి, జాయింట్ సెక్రటరీ బస్వాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీపై అసత్య ఆరోపణలు

- పథకం అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా..?
- చంద్రబాబు, లోకేష్‌లకు మంత్రి రజిని సవాల్

గుంటూరు : ఆరోగ్యశ్రీ పథకంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సవాల్ విసిరారు. గుంటూరులోని ఇన్‌స్పెక్షన్ బంగ్లాలో ఆమె ఆదివారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యశ్రీపై చంద్రబాబు, లోకేష్ అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని, టిడిపి హయాంలోనే ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో కేవలం 919 ఆస్పత్రుల్లోనే ఆరోగ్యశ్రీ సేవలు అందేవని తెలిపారు. రోజుకు సగటున 1570 మందికే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిందని, 1057 ప్రొసీజర్లకు మాత్రమే చికిత్స అందించారని పేర్కొన్నారు. ఏడాదికి సగటున రూ.వెయ్యి కోట్లే ఖర్చు చేశారని విమర్శిం చారు. గత నాలుగేళ్లలో రోజుకు సగటున ఏకంగా 3400 మంది రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్నారని, ఈ ఒక్క ఏడాదే రూ.3400 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఆరోగ్యశ్రీ ప్రొసీజర్లను 3257కు పెంచామన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీ అమలు విధానం, 2019-23 వరకు అమలు చేసిన తీరుపై చంద్రబాబు, లోకేశ్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

అప్పలరాజు అక్రమాలకు అడ్డులేదు

- అచ్చెన్నాయుడు

అమరావతి : పలాస నియోజకవర్గంలో మంత్రి సీదిరి అప్పలరాజు అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన టిడిపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పలాస - కాశీబుగ్గ మున్సిపాల్టీలో టిడిపి నేత నాగరాజు ఇంటిముందు ఉన్న కల్వర్టు కూల్చివేయటం దుర్మార్గమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో నిర్బంధం, అణచివేతలు, వేధింపులు, రౌడీయిజం తారాస్థాయికి చేరాయని తెలిపారు. మంత్రి అప్పలరాజు అక్రమాలను నిరంతరం ఎండగడుతున్నందుకే నియోజకవర్గంలో టిడిపి నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇల్లు కూల్చివేసిన బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న టిడిపి నేతలను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

ఇద్దరు కూతుళ్లతో సహా చెరువులో దూకి తల్లి ఆత్మహత్య



మృతి చెందిన తల్లి, ఇద్దరు కూతుళ్లు

ముదిగబ్బ : ఓ మహిళ తన ఇద్దరు కూతుళ్లతో సహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడిన ట్లు తెలుస్తోంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కదిరి మండలం కుటాగుళ్ల గ్రామానికి చెందిన సుకన్య (25)కు నల్లమాడకు చెందిన గంగాధర్‌రెడ్డికి ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి దేవయాని (7), చెస్మిత (5) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గంగాధర్ టైలరింగ్ పనులు చేస్తుండేవారు. సుకన్య కూలి పనులకు వెళ్లేవారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య చిన్నపాటి మనస్పర్థలతో కలహాలు చోటు చేసుకున్నాయి. ఆదివారం ఉదయం కూడా భార్యాభర్తలు ఇద్దరూ ఘర్షణ పడ్డారు. దీంతో తీవ్ర మనస్తాపానికిలోనై దేవయాని తనతో పాటు ఇద్దరు కూతుళ్లనూ వెంట తీసుకుని ఇంటి నుంచి వెళ్లారు. ముదిగుబ్బ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి ముందుగా తన చిన్న కూతురు చెస్మితను చెరువులోకి విసేరేసింది.

ఇది చూసిన పెద్ద కూతురు దేవయాని భయపడి పారిపోతుండగా ఆ పాపనూ బలవంతంగా ఎత్తుకుని ఆమె చెరువులోకి దూకింది. చెరువు గట్టు సమీపంలో ఇదంతా చూస్తున్న కొందరు గొర్రెల కాపరులు అక్కడికి హుటాహుటిన వచ్చి వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ముదిగుబ్బ ఎస్ఐ హేమంత్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గొర్రెల కాపరులు, గజ ఈతగాళ్ల సాయంతో నీటిలో ఉన్న ముగ్గురినీ బయటకు తీశారు. అప్పటికే వారు మరణించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మచిలీపట్నం 36వ వార్డు కార్పొరేటర్‌ను అరెస్ట్ చేయాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

అమరావతి : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు ఎర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నానికి కారకుడైన వైసిపి 36వ వార్డు కార్పొరేటర్ ఎం.రామ్‌ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితునికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగభూషణ, కె.ఉమామహేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



ఘర్షణ పడుతున్న ఇరు గ్రూపుల నాయకులు

వైసిపి నాయకుల పరస్పర దాడులు

- ఓ వ్యక్తికి గాయాలు



గాయపడిన శివసాయికుమార్

టంగుటూరు : వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, మాజీ ఇన్‌ఛార్జి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య అనుచరులు పరసర్పం దాడులకు పాల్పడ్డారు. దీంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన టంగుటూరులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మాదాసి వెంకయ్య జిల్లా దక్షిణ బైపాస్ ఫ్లైఓవర్ సమీపంలోని జునో బేకరీ వద్ద సేద తీరుతున్నారు. అదే సమయంలో అశోక్ బాబూ అక్కడకు వచ్చారు. కొద్దిసేపటి తర్వాత వెంకయ్య వెళ్లేందుకు సిద్ధమయ్యారు. తన కారుకు అడ్డుగా అశోక్‌బాబు అనుచరుల బైకులు ఉన్నాయి. బైకులు పక్క తీయాలని వెంకయ్య సూచించారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చివరకూ ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరుగ్రూపుల మధ్య జరిగిన తోపులాట, దాడిలో వెంకయ్య అనుచరుడు శింగరాయకొండకు చెందిన కుంచాల శివసాయికుమార్‌కు గాయాలయ్యాయి. దాడి గురించి సమాచారం అందుకున్న టంగుటూరు, జరుగుమల్లి ఎస్ఐలు షేక్ ఖాదర్ బాషా, వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఇరు గ్రూపులను చెదరగొట్టారు. దాడిలో గాయపడిన శివకుమార్‌ను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఇదివరకూ వారి ఇరువురి అనుచరులు ఒకటి రెండుసార్లు గొడవలు పడ్డారు. ఈసారి మాత్రం ప్రత్యక్షంగా వెంకయ్య, అశోక్‌బాబు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.